ప్రకటనల కోసం సంప్రదించండి
98483 28698

తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక

Estd : 2002

# జనంసాక్షి

www.janamsakshi.org

గురువారం 08.05.2025 | సంపుటి : 11 సంచిక : 289 | పేజీలు : 12 వెల : రూ. 4/-

RNI NO.TELTEL / 2013 /50370

సామాన్యుని స్వరం
జనంసాక్షి tv
JANAMSAKSHI
JANAMSAKSHI TV

తెలంగాణ | Simultaneously Published from Hyderabad & Karimnagar | ఎడిటర్ : ఎం.ఎం. రహమాన్




# పీవోకే ఉగ్రస్థావరాలపై భీకరదాడులు

పహల్గాం ఉగ్రదాడితో భారత్‌కు సహనం నశించింది. ఆ మిలిటెంట్లు అమాయకుల ప్రాణాలు తీయడమే కాక.. మీ ప్రధానికి వెళ్లి చెప్పండనడంతో ఇక వారిని ఏమాత్రం ఉపేక్షించకూడదని నిర్ణయించుకొంది. పఠాన్ కోట్ నుంచి రియాసీ దాడి వంటి పెద్ద కుట్రలకు కేంద్రాలుగా నిలిచిన శిక్షణ శిబిరాలను మొత్తంగా నేలమట్టం చేసింది. సరిహద్దులకు ఆవల ఉన్న బహవల్‌పూర్‌లోని పుల్వామా దాడి సహా భారత్‌పై చాలా కుట్రలు పురుడు పోసుకున్న కేంద్రం, జైషే మహ్మద్‌కు దీనిని ఆపరేషనల్ హెడ్‌క్వార్టర్‌గా పిలవబడే మర్కజ్ సుబాన్, మురిద్కేలోని మర్కాజ్ తోయిబా, తెహ్రా కలాన్‌లోని సర్జల్ క్యాంప్, సియల్‌కోట్‌లోని మెహ్‌మూనా జోయా క్యాంప్, బర్నాలలోని మర్కాజ్ అహ్లే హదిత్ తదితర స్థావరాలపై బాంబుల వర్షం కురిపించి మిలిటెంట్లను మట్టుబెట్టింది. దీంతో పహల్గాం దాడికి ప్రతీకారం తీర్చుకున్నట్లైయ్యింది. పాక్‌పై భారత్ దాడుల పట్ల దేశవ్యాప్తంగా హర్షాతిరేకాలు మిన్నంటాయి.

## ఆపరేషన్ సిందూర్ పేరిట బాంబుల వర్షం

**పాక్‌లోని 4, పాక్ ఆక్రమిత కశ్మీర్‌లో 5 స్థావరాలు కలిపి మొత్తం 9 ఉగ్రస్థావరాలపై దాడులు**

**వందకు పైగానే మిలిటెంట్లు మృతి**

- పహల్గాం మృతులకు న్యాయం చేసేందుకే 'ఆపరేషన్ సిందూర్' నిర్వహించాం
- అత్యంత కచ్చితమైన సమాచారంతోనే ఉగ్ర స్థావరాలపై దాడులు జరిపాం
- అర్ధరాత్రి 1.05 నుంచి 1.30 గంటల వరకు ఆపరేషన్
- కరుడుగట్టిన ఉగ్రవాది కసబ్, హెడ్లీలకు శిక్షణ ఇచ్చిన స్థావరాలను ధ్వంసం చేశాం
- వివరాలను మీడియాకు వెల్లడించిన విదేశాంగ శాఖ కార్యదర్శి విక్రమ్ మిస్రీ, కర్నల్ సోఫియా ఖురేషి, వింగ్ కమాండర్ వ్యోమికా సింగ్
- ప్రతిదాడులపై దేశ వ్యాప్తంగా ప్రజల హర్షం.. న్యాయం జరిగిందంటూ సంబరాలు





న్యూఢిల్లీ(జనంసాక్షి):భారత ఉద్ద విమానాలు మరోమారు గర్జించాయి. పాక్ భూభాగంలోని ఉగ్రమూకలు లక్ష్యంగా 'ఆపరేషన్ సిందూర్' చేపట్టింది. పాకిస్థాన్‌లోని ఉగ్ర స్థావరాలపై భారత సైన్యం విరుచుకుపడింది. అర్ధరాత్రి వేళ మన విమానాలు దాయాది ఆక్ర మణలో ఉన్న ఆక్రమిత కాశ్మీర్ సహా పాక్‌లోని మొత్తం 9 ఉగ్రస్థా వరాలను వైమానికదధలం ధ్వంసం చేసింది. కేవలం అరగంటలోనే ఈ తొమ్మిది స్థావరాలు భస్మీపటలం అయ్యాయి. ఈ విశేషాలను కేంద్ర విదేశాంగ కార్యదర్శి విక్రమ్ మిస్రీ, కల్నల్ సోఫియా ఖురేషి, వింగ్ కమాండర్ వ్యోమికా సింగ్ ప్రత్యేకంగా విలేకర్ల మిగతా 2లో..

## ఆపరేషన్ సిందూర్ మనందరికీ గర్వకారణం

- పహల్గామ్‌కు భారత్ ప్రతీకార దాడి
- కేబినేట్ భేటిలో మోడీ వివరణ
- అనంతరం రాష్ట్రపతితో ప్రధాని భేటీ
- ఆపరేషన్ సిందూర్‌పై ద్రౌపది ముర్ముకు వివరణ
- నేడు అఖిలపక్ష సమావేశానికి ప్రభుత్వం పిలుపు
- దారుణ హత్యలకు స్పందనే 'ఆపరేషన్ సిందూర్': అమిత్ షా
- పాక్‌తో యుద్ధ పరిస్థితులు
- ప్రధాని విదేశీ పర్యటనలురద్దు



న్యూఢిల్లీ(జనంసాక్షి): పహల్గాం ఉగ్రదాడికి భారత్ ప్రతీకార దాడులు చేసింది. దీనికి సంబంధించి బుధవారం క్యాబినెట్ సమావేశం జరిగింది. దాడి గురించి ప్రధాని మిగతా 2లో..

## ఆర్మీ ధైర్య సాహసాలను చూసి గర్విస్తున్నాం

- ఆపరేషన్ సింధూర్ ఖర్గే, రాహుల్ గాంధీ హర్షం
- భారత చర్యల పట్ల గర్వంగా ఉన్నామని వెల్లడి
- అంతం కాదిది..ఆరంభం మాత్రమే.. అసలు సినిమా ముందుంది: ఆర్మీ మాజీ చీఫ్ మనోజ్ నరవణే
- ఆపరేషన్ సిందూర్ సరైన పేరు
- ఉగ్రమూకలపై దాడితో అమరుల ఆత్మశాంతి
- పహల్గాం మృతుడు వినయ్ నర్వాల్ సతీమణి హిమాన్షీ



వార్త 2లో


## మోదీని, భారత్‌ను అంతం చేస్తా

- ఆయన అన్ని రకాల యుద్ధం నియమాలను ఉల్లంఘించారు
- త్వరలోనే ప్రతీకారం తీర్చుకోవడానికి ప్రణాళిక వేస్తా
- దాడి అనంతరం టెర్రరిస్ట్ మసూద్ అజహార్ హెచ్చరిక
- జైషే ముఠాలో మసూద్ అజార్ కుటుంబంలో 14 మంది మృతి
- అందులో 10 మంది మసూద్ అజహార్ కుటుంబ సభ్యులే..

వార్త 2లో

## నిర్ణయం మీదే..

- ఆపరేషన్ సిందూర్‌కు ప్రతిదాడి విషయంలో పాకిస్తాన్ ఆర్మీకీ సలహా ఇచ్చిన ఆ దేశ ప్రధాని
- భారత్‌తో ఉద్రిక్తతలుతగ్గాలన్నదే మా లక్ష్యం
- రెచ్చగొడితే ధీటుగా బదులిస్తాం: పాక్ రక్షణ మంత్రి



వార్త 2లో

## ఎల్‌వోసీ వెంట పాక్ కాల్పులు

- పూంఛ్, తంగ్ధర్ సెక్టార్లలో సాధారణ నివాస ప్రాంతాలే లక్ష్యంగా దాడులు
- 15 మంది భారత పౌరులు మృతి
- సెలవుల్లో ఉన్న సిబ్బందిని వెనక్కి రప్పించండి: అమిత్ షా ఆదేశాలు



వార్త 2లో



## దేశవ్యాప్తంగా విజయవంతంగా మాక్ డ్రిల్స్

న్యూఢిల్లీ/హైదరాబాద్(జనంసాక్షి): పహల్గాం ఉగ్రదాడితో భారత్–పాకిస్థాన్ మధ్య ఉద్రిక్త తలు భగ్గుమంటున్నాయి. మరోపక్క.. ఉగ్రదాడికి 'ఆపరేషన్ సిందూర్' పేరిట భారత్ మెరుపు దాడులతో గట్టి సమాధానం ఇచ్చింది.అది జీర్ణించుకోలేని పాకిస్థాన్ తాము దాడులు చేస్తామని ప్రేలాపనలు మిగతా 2లో..

- అత్యవసర పరిస్థితులను ఎదుర్కొవడంపై పౌరులకు అవగాహన కల్పించిన ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్
- హైదరాబాద్‌లోని పలు ప్రాంతాల్లో నిర్వహణ
- దేశంలో భయానక పరిస్థితులు లేవు
- ప్రజలు అప్రమత్తంగా ఉంటే చాలు
- నగర పోలీస్ కమిషనర్ సివి ఆనంద్







## జై జవాన్

### ఆపరేషన్ సిందూర్ దాడులకు కల్నల్ సోఫియా ఖురేషీ నేతృత్వం

**సత్తా చాటిన భారత్**

ఢిల్లీ(జనంసాక్షి): పహల్గాంఉగ్రదాడి నేపథ్యంలో భారత దళాలు చేపట్టిన ఆపరేషన్ సిందూర్ విజయం వంతంగా ముగిబీసింది. పాకిస్తాన్‌తో పాటు పాక్ ఆక్రమిత కశ్మీర్‌లో మంగళవారం అర్ధ రాత్రి భారత భద్రతా దళాలు ఆర్మీ, నేవీలు సంయుక్తంగా ఆపరేషన్ సిందూ ర్‌ను చేపట్టాయి. ఆపరేషన్‌లో భాగంగా లక్షిత దాడుల్ని అరగంటలోపు నేల మట్టం చేసింది. 9స్థావరాల్లో ఉన్న 80 మందికి పైగా ఉగ్రవాదుల్ని మట్టిలో కలిపేశాయి. అనంతరం ఆపరేషన్ సిందూర్‌పై మీడియా సమావేశం జరిగింది. ఈ ఆపరేషన్‌కు సారధ్యం వహించిన కర్నల్ సోఫియా ఖురేషీ మీడియా సమావేశంలో పాల్గొన్నారు. ఇండియన్ ఆర్మీలోని త్రివిధ దళాలలైన ఆర్మీలోని సిగ్నల్ కోర్‌కి చెందిన కల్నల్ సోఫియా ఖురేషీ. అనేక సాహ సోపేతమైన విజయాలతో మిగతా 2లో..





## బంగారం మళ్లీ భగ..భగ..

రెండో రోజు కూడా భారీగా పెరిగిన పసిడి ధరలు..

రూ.3,100 పైగా పెరుగుదల

న్యూఢిల్లీ(జనంసాక్షి): మన ఇంట్లో ఏ చిన్న శుభకార్యం జరిగినా బంగారం కొనుగోలు చేస్తుంటాము. ఇక అందులోనూ పెళ్లి సీజన్ వచ్చిందంటే గోల్డ్‌కి మరింత గిరాకీ పెరిగి కొనుగోలు కూడా పెరుగుతుంది. అయితే ఈ మధ్య కాలంలో బంగారం ధరల్లో హెచ్చు తగ్గులు కనిపిస్తున్నా యి. అయితే నిన్నటి నుంచి గోల్డ్ ధరలు భారీగా పెరుగుతున్నాయి. దీంతో సామాన్య ప్రజలు

# సైన్యానికి సంఘీభావంగా నేడు ర్యాలీ



- ఆపరేషన్ సిందూర్‌తో విజయవంతంతో ప్రభుత్వం నిర్ణయం
- యువత భారీగా తరలిరావాలి: ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

- అసత్య ప్రచారాలు చేసే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి
- ఆస్పత్రులు, మందుల నిల్వలు, రక్త నిల్వలు సన్నద్ధం చేసుకోండి
- 24గంటలు ప్రజలకు అందుబాటులో ఉండేలా టోల్‌ఫ్రీ నంబర్
- ఉద్యోగులు, అధికారులు, మంత్రుల విదేశీ పర్యటనలు రద్దు
- అధికారులతో అత్యవసర సమావేశంలో ఆదేశించిన సీఎం

హైదరాబాద్(జనంసాక్షి):'ఆపరేషన్ సిందూర్' నేపథ్యంలో సైన్యంతో మనమంతా వెన్నంటి ఉన్నామనే సందేశం ఇవ్వాలని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. బుధవారం ఉదయం అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడారు. ఇలాంటి సమయంలో రాజకీయాలకు తావు లేదన్నారు. అత్యవసర సేవలు అందించే విభాగాల ఉద్యోగుల సెలవులను రద్దు చేస్తున్నట్లు చెప్పారు. ఉద్యోగులు, మంత్రులు, అధికారులందరూ అందుబాటులో ఉండాలన్నారు. మంత్రులు, అధికారులు విదేశీ పర్యటనలు రద్దు చేసుకోవాలని ఆదేశించారు. ఉద్యోగులు, మీడియా, సోషల్ మీడియాలో అనవసర ప్రకటనలు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. 24 గంటలూ ప్రజలకు అందుబాటులో ఉండేలా టోల్‌ఫ్రీ నంబర్ సిద్ధం చేయాలని రేవంత్‌రెడ్డి ఆదేశించారు. భారత సైన్యానికి సంఘీభావంగా గురువారం సాయంత్రం 6 గంటలకు ర్యాలీ నిర్వహించనున్నారు. నగరంలోని సెక్రటేరియట్ నుంచి నెక్లెస్ రోడ్ వరకు ఇది కొనసాగనుంది. సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రులు, ఇతర నేతలు పాల్గొననున్నారు. ఇండియన్ ఆర్మీ పాకిస్తాన్ ఉగ్ర స్థావరాలపై ఆపరేషన్ సిందూర్ చేపట్టింది. ఈ నేపథ్యంలో కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అత్యవసర సమావేశం నిర్వహించారు.ఈ సమావేశానికి ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి, డీజీపీ జితేందర్,హోం సెక్రటరీ రవి గుప్తా, ఆర్మీ, పోలీస్, డిజాస్టర్ మేనేజ్‌మెంట్, ఇతర సంబంధిత విభాగాల ఉన్నతాధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రజల రక్షణకు సంబంధించి అధికారులకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కీలక ఆదేశాలు జారీ చేశారు. మిగతా 2లో..

# టెలీమెట్రీ ఏర్పాటు చేయాలి

**కృష్ణా నీటి అక్రమవాడకాలకు చెక్‌పెట్టాలి • పోలవరం ముప్పు తప్పించాలి • కేంద్ర జలసంఘాన్ని కోరిన మంత్రి ఉత్తమ్**

న్యూఢిల్లీ(జనంసాక్షి):కృష్ణానది నుంచి ఎపి అక్రమంగా నీటిని తరలించకుండా నియంత్రణ అవసరమని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. ఈ మేరకు నదిపై వివిధ ప్రదేశాల్లో టెలిమెట్రీ పరికరాలను ఏర్పాటు చేయాలని కేంద్రాన్ని కోరారు. అలాగే, పోలవరం బ్యాక్ వాటర్ వల్ల ముంపు ప్రమాదం ఉందని పేర్కొంటూ రిటెన్షన్ వాల్ నిర్మాణం చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు కేంద్ర జల సంఘం ఛైర్మన్ అతుల్ జైన్ తో తెలంగాణ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఢిల్లీలో బుధవారం భేటీ అయ్యారు. వివిధ ప్రాజెక్టులతో పాటు అనేక అంశాలను చర్చించారు. మేడిగడ్డ, సమ్మక్క సారక్క, పాలమూరు–రంగా రెడ్డి ప్రాజెక్టులపై వీరిద్దరి మధ్య చర్చ జరిగింది. ఈ సమావేశంలో మిగతా 2లో..



## రక్తమోడిన కర్రెగుట్టలు

**భారీ ఎన్‌కౌంటర్‌లో 26 మంది మావోయిస్టులు మృతి**

రాయపూర్(జనంసాక్షి):తెలంగాణ– ఛత్తీస్‌గఢ్ సరిహద్దుల్లోని కర్రెగుట్టల్లో బుధవారం ఉదయం భద్రతా బలగాలు, మావోయిస్టుల మధ్య భీకర ఎదురు కాల్పులు జరిగాయి. ఈ ఘటనలో 26 మంది మావోయిస్టులు మృతి చెందారని అధికార వర్గాలు వెల్లడించాయి. ఘటనా స్థలంలో కాల్పులు కొనసాగుతున్నాయి.మృతుల సంఖ్య మరింతగా మిగతా 2లో..



## అల్లూరి జిల్లాలో ఎదురుకాల్పులు

- ఎన్‌కౌంటర్‌లో నలుగురు మావోయిస్టులు మృతి

2లో

# జై జవాన్..

సైనిక చరిత్రలో తన స్థానాన్ని సుస్థిర పరుచుకున్నారు. ఆర్మీ కల్నల్ హోదాలో ఆపరేషన్ సిం దూర్‌కు ముందుండి నాయకత్వం వహించారు. 2016 మార్చిలో అప్పటి లెఫ్టినెంట్ కర్నల్ ఖురేషీ భారత్ ఆతిథ్యం విచ్చిన ఫోర్స్ 18 అనే బహుళజాతీయ సైనిక విన్యాసంలో భారత సైన్యం తరఫున ఒక దళానికి నాయకత్వం వహించిన తొలి మహిళా అధికారిగా చరిత్ర సృష్టించారు. ఈ విన్యాసం మార్చి 2 నుండి 8 వరకు పుణేలో జరిగింది. ఇందులో ఆసియాన్ దేశాలతో పాటు జపాన్, చైనా, రష్యా, యుఎస్, దక్షిణ కొరియా, న్యూజిలాండ్, ఆస్ట్రేలియా వంటి 18 దేశాలు పాల్గొన్నాయి. ఈ విన్యాసంలో పాల్గొన్న దళాల్లో, లెఫ్టినెంట్ కర్నల్ ఖురేషీ మాత్రమే మహిళా కమాండర్‌గా ఉండడం ఆమె నాయకత్వ నైపుణ్యానికి నిదర్శనం. ఆమె నేతృత్వంలోని 40-సభ్యుల భారత దళం శాంతి భద్రతలను కాపాడేందుకు, సంఘర్షణ లేదా సంఘర్షణానంతర ప్రాంతాలను సైనిక సిబ్బందిని మోహరించి ఉద్రిక్తత పరిస్థితులను తగ్గించే విభాగమే ఈ పీస్ కీపింగ్ ఆపరేషన్స్ ఈ పీకేవో ఆపరేషన్స్‌లో కీలక పాత్ర పోషించారు. హ్యూమానిటేరియన్ మైన్ యాక్షన్ వంటి కీలక శిక్షణ కార్యక్రమాల్లో పాల్గొంది. దేశవ్యాప్తంగా అనుభవజ్ఞులైన పీస్ కీపింగ్ శిక్షణాదారులలోంచి ఆమెను ఎంపిక చేశారు.2006లో, యుఎన్ శాంతి పరిరక్షణ మిషన్ (కాంగో)లో మిలిటరీ అబ్జర్వర్‌గా పనిచేశారు. 2010 నుంచి ఆమె పీకేవోలో కొనసాగుతూ వచ్చారు. అందులో ఆమె విశేష సేవలు అందిస్తున్నారు.ఆమె తాత సైన్యంలో పనిచేయగా, ఆమె భర్త కూడా మెకనైజ్డ్ ఇన్ఫాంట్రీకి చెందిన అధికారి. ఈ విధంగా ఆమె కుటుంబం సైనిక సేవలతో ముడిపడింది పహల్గాంలో 26 మంది సాధారణ పౌరుల హత్యకు ప్రతీకారంగా భారత్ చేపట్టిన ఆపరేషన్ సిందూర్ అనంతరం నిర్వహించిన మీడియా సమావేశంలో, దేశానికి సమాచారం ఇవ్వడమే కాక, భారత సైన్యం ఇప్పుడు ఎవరివే ప్రాతినిధ్యం వహించబడుతోంది అన్న దానిలో స్పష్టమైన మార్పును వింగ్ కమాండర్ సింగ్ చూపించారు.

## అల్లూరి జిల్లాలో ఎదురుకాల్పులు..

**అల్లూరి(జనంసాక్షి):**మరోవైపు, ఏపీలోని అల్లూరి జిల్లా వై.రామవరం, జీకేవీధి మండలాల సరిహద్దుల్లో భద్రతాబలగాలు, మావోయిస్టుల మధ్య ఎదురుకాల్పులు చోటుచేసుకున్నాయి. ఈ ఘటనలో నలుగురు మావోయిస్టులు మృతి చెందారు. ఈ క్రమంలోనే రెండు ఏకే-47లను బలగాలు స్వాధీనం చేసుకున్నాయి. ఘటనాస్థలంలో ఇరుపక్షాల మధ్య కాల్పులు కొనసాగుతున్నాయి.

## దేశవ్యాప్తంగా విజయవంతంగా

# మాక్ డ్రిల్స్

పేలుతోంది. ఈ సంక్షోభ సమయంలో పౌరులు ప్రాణాలు ఎలా కాపాడుకోవాలో అన్న అంశంపై అవగాహన కల్పించాలని కేంద్రహోం శాఖ నిర్ణయించింది. దానిలో భాగంగా దేశవ్యాప్తంగా సాయంత్రం నాలుగు గంటలకు మాక్ డ్రిల్ ప్రారంభమయ్యాయి. ఈ మాక్ డ్రిల్స్‌లో పాల్గొనాలని ఆయా జిల్లా అధికార యంత్రాంగాలు, సివిల్ డిఫెన్స్ వార్డెన్స్, వాలంటీర్లు, హోంగార్డ్స్, ఎన్‌సీసీ కోర్, ఎన్ఎస్ఎస్, నెహ్రూయువ కేంద్ర సంఘటన్, కాలేజీలు, స్కూల్ విద్యార్థులకు ఇప్పటికే కేంద్రం విధివిధానిర్చిన సంగతి తెలిసిందే. దేశవ్యాప్తంగా 244 జిల్లాల్లోని 259 లొకేషన్లలో మాక్ డ్రిల్స్ నిర్వహిస్తున్నారు. దాదాపు 50 సంవత్సరాల తర్వాత దేశ వ్యాప్తంగా మాక్ డ్రిల్స్ చేపట్టడం గమనార్హం. కార్గిల్ యుద్ధ సమయంలో అవి సరిహద్దు జమ్మూకశ్మీర్, పంజాబ్, రాజస్థాన్ వంటి సరిహద్దు రాష్ట్రాలకే పరిమితం అయ్యాయి. ఈ సారి మాత్రం దేశవ్యాప్తంగా కీలక ప్రదేశాల్లో వీటిని నిర్వహిస్తున్నారు. శత్రు యుద్ధ విమానాలు, క్షిపణులు, డ్రోన్లు దూసుకొస్తున్న వేళ ప్రజల సన్నద్ధత కోసం వీటిని నిర్వహిస్తున్నారు. ఇందులో సైరన్ అత్యంత కీలకమైంది. ప్రస్తుతం దేశవ్యాప్తంగా పలు ప్రాంతాల్లో సైరన్ మోతలు వినిపించాయి.కంటోన్మెంట్, చమురుశుద్ధి కర్మాగారం లేదా అణువిద్యుత్ కర్మాగారం ఉన్న ఒక్కో ప్రాంతాన్ని సివిల్ డిఫెన్స్ జిల్లాలుగా పరిగణిస్తారు. మాక్‌డ్రిల్ నిర్వహించే ప్రాంతాలను మూడు కేటగిరీలుగా విభజించారు. మొదటిదానిలో ఢిల్లీ, ముంబయి, సూరత్, వడోదర, చెన్నై, కల్పకం, నరోరా వంటివి ఉన్నాయి. రెండో విభాగంలో హైదరాబాద్, విశాఖపట్నం సహా 201 జిల్లాలు ఉన్నాయి. మూడో విభాగంలో 45 జిల్లాలు ఉన్నాయి. గగనతల దాడులపై హెచ్చరించడం, శత్రువు ఎప్పటికప్పుడు బ్లాకౌట్ చేసే తీరును వివరించడం, ముఖ్యమైన వ్యవస్థల్ని శత్రువు కంటపడనీయకుండా చేయడం వంటివి మాక్‌డ్రిల్‌లో ఉంటాయి. తాజాగా సైరన్ మోగగానే పలు ప్రాంతాల్లో ప్రజలు రక్షణ కోసం సురక్షిత ప్రాంతాలకు వెళ్లారు. ఈ డ్రిల్స్‌ను 'ఆపరేషన్ అభ్యాస్' అని పిలుస్తున్నారు. భారత్-పాక్ మధ్య ఉద్రిక్త పరిస్థితుల నేపథ్యంలో కేంద్రహోం శాఖ ఇచ్చిన ఆదేశాల మేరకు హైదరాబాద్‌లో సివిల్ మాక్ డ్రిల్ విజయవంతంగా ముగిసింది.హైదరాబాద్‌లో ఆపరేషన్ అభ్యాస్ పేరుతో జరిగిన ఈ మాక్ డ్రిల్‌లో వివిధ విభాగాల సిబ్బంది పాల్గొన్నారు. అత్యవసర పరిస్థితుల్లో స్పందించాల్సిన విధానంపై అవగాహనకు మాక్ డ్రిల్ నిర్వహించారు. జీహెచ్ఎంసీ పరిధిలోని పలు ప్రాంతాల్లో రెండు నిమిషాల పాటు సైరన్ మోగింది. హైదరాబాద్‌లోని ప్రధాన కూడళ్లలో సైరన్లు మోగాయి. ఒకవేళ యుద్ధం అనివార్యమైతే పౌరులు పాటించాల్సిన నియమాలను ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్ సిబ్బంది వివరించారు. నగరంలోని నాలుగు ప్రాంతాలు (నానల్‌నగర్, కంచన్‌బాగ్, సికింద్రాబాద్, ఈసీఐఎల్ ఎన్ఎఫ్‌సీ) నుంచి కొనసాగిన మాక్ డ్రిల్స్‌ను కమాండ్ కంట్రోల్ సెంటర్ నుంచి ఉన్నతాధికారులు పర్యవేక్షించారు.మరోవైపు, మాక్ డ్రిల్‌లో భాగంగా ఫైరింగ్ జరిగినట్లుగా శబ్దాలు వినబటం, కొందరు సంఘ విద్రోహ శక్తులు కాల్పులు జరుపుతుండటం, ఒక భవనంలోకి వెళ్లి కాల్పులు జరిపితే.. అక్కడ ఉన్నవారిని సురక్షితంగా బయటకు తీసుకొస్తున్నట్లుగా దృశ్యాలను మాక్‌డ్రిల్‌లో ప్రదర్శించారు. డీఆర్‌డీఏ సమీపంలోని ఓ కాలనీలోని 24 అంతస్తుల భవనంలో అత్యవసర పరిస్థితులు ఏర్పడితే ఎలా సురక్షితంగా కాపాడాలనే అంశాన్ని వివరించారు. అక్కడ ఫైరింజన్లను మోహరించారు. మొత్తంగా 12శాఖల అధికారుల సమన్వయంతో ఈ మాక్‌డ్రిల్ నిర్వహించారు. కాల్పుల్లో గాయపడిన వారిని తోటివారి సహాయంతో సురక్షిత ప్రాంతాలకు ఎలా తరలించాలనే అంశంపై అవగాహన కల్పించారు. మరోవైపు, విశాఖలోని పాత పోస్టాఫీస్ కూడలిలో మాక్‌డ్రిల్ నిర్వహించారు. ప్రజలు అత్యవసర పరిస్థితుల్లో వ్యవహరించాల్సిన విధానంపై అవగాహన కల్పించారు.

**దేశంలో భయానక పరిస్థితులు లేవు**

దేశంలో ప్రస్తుతం నెలకొన్న పరిస్థితులపై ప్రజలు భయపడవద్దని హైదరాబాద్ సీపీ సీవీ ఆనంద్ సూచించారు. ప్రజలు ఫేక్ వార్తలను నమ్మి భయపడవద్దని అన్నారు. పాకిస్థాన్‌తో తీవ్ర ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్న నేపథ్యంలో ఆపరేషన్ అభ్యాస్ పేరుతో హైదరాబాద్‌లో నాలుగు ప్రాంతాల్లో మాక్ డ్రిల్ నిర్వహించారు. హైదరాబాద్‌లోని కమాండ్ కంట్రోల్ సెంటర్ నుంచి ఈ మాక్‌డ్రిల్‌ను సీవీ ఆనంద్ పర్యవేక్షించారు. మాక్ డ్రిల్ అనంతరం సీపీ సీవీ ఆనంద్ మీడియాతో మాట్లాడారు. కేంద్రం ఆదేశాల మేరకు ఆపరేషన్ అభ్యాస్ పేరుతో మాక్‌డ్రిల్ నిర్వహించామని సీవీ ఆనంద్ తెలిపారు. రెండు నిమిషాల పాటు- సైరన్ మోగించి అప్రమత్తం చేశామని పేర్కొన్నారు. నాలుగు ప్రాంతాల్లో వైమానిక దాడులు జరిగినట్లుగా మాక్‌డ్రిల్ చేశామని చెప్పారు. దాడులు జరిగితే తీసుకునే చర్యలు చేసి చూపించామని అన్నారు. క్షతగ్రాతులను తరలించే విధానంపై మాక్‌డ్రిల్ నిర్వహించామని తెలిపారు. అగ్నిమాపక, వైద్య సిబ్బంది చేపట్టే చర్యలపై మాక్‌డ్రిల్ నిర్వహించామని అన్నారు. ప్రస్తుత పరిస్థితులపై ప్రజలు భయపడవద్దని సూచించారు. అత్యవసర పరిస్థితులపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకే ఈ మాక్‌డ్రిల్ చేపట్టామని తెలిపారు. జరిగిన లోపాలను సమీక్షించుకుని మరింత మెరుగ్గా చేస్తామని స్పష్టం చేశారు. ప్రజలు ఫేక్ వార్తలను నమ్మి భయపడొద్దని సూచించారు.

## పీవోకే ఉగ్రస్థావరాలపై భారత్

# భీకర దాడులు

సమావేశంలో వెల్లడించారు. పాక్‌లోని 4, పాక్ ఆక్రమిత కశ్మీర్‌లో 5 స్థావరాలపై దాడులు చేసినట్లు- తెలిపారు. ఈసందర్భంగా కోట్లీలోని గుల్పూర్ టెర్రర్ క్యాంప్‌పై ఎలా దాడి చేశామనేది సోఫియా ఖురేషి వీడియో ప్రదర్శించారు. ఇక్కడే గతంలో 'పూంచ్' దాడులకు పాల్పడిన ఉగ్రవాదులు శిక్షణ తీసుకున్నారంటూ పేర్కొన్నారు. అర్ధరాత్రి 1.05 నుంచి 1.30 గంటల వరకు ఆపరేషన్ సిందూర్ నిర్వహించాం. దాదాపు 25 నిమిషాల పాటు సాగింది. పహల్గాం మృతులకు న్యాయం చేసేందుకే ఆపరేషన్ సిందూర్ నిర్వహించామని పేర్కొన్నారు. భావల్పూర్ టెర్రర్ క్యాంప్ అంతర్జాతీయ సరిహద్దుకు 30 కి.మీ. దూరంలోనే ఉంటుంది. లష్కరే తోయిబాకు చెందినదిగా గుర్తించాం. రాజౌరి - పూంచ్ ప్రాంతాల్లో ఇందులోని ఉగ్రవాదులు యాక్టివ్‌గా ఉన్నారు. ఇక్కడే 2023, 2024లో పూంచ్ దాడుల్లో కీలకంగా వ్యవహరించిన ఉగ్రవాదులు శిక్షణ పొందినట్లు మాకు సమాచారం ఉందని సోఫియా తెలిపారు. ఏప్రిల్ 22న పహల్గామ్‌లో జరిగిన ఉగ్రదాడిలో 28 మంది మరణించిన సంగతి తెలిసిందే. ఈ ఉగ్రదాడి వెనుక పాకిస్థాన్ కేంద్రంగా పనిచేస్తున్న లష్కరే తోయిబా ఉగ్రవాద సంస్థ హస్తం ఉన్నట్లు- పెద్ద ఎత్తున ఆరోపణలు వినిపించాయి. ఈ నేపథ్యంలోనే లష్కరే తోయిబా, జైషే మహ్మద్ వంటి ఉగ్రవాద సంస్థలపై భారత్ సైన్యం విరుచుకుపడింది. భారత్ జరిపిన దాడుల్లో దాదాపు 100 మందికి పైగా ఉగ్రవాదులు చనిపోయినట్లు- తెలుస్తోంది. "పహల్గాం ఘటనలో 26 మందిని ఉగ్రవాదులు పొట్టనపెట్టుకున్నారు. కుటుంబసభ్యుల కళ్లముందే అతి కిరాతకంగా పర్యాటకులను చంపేశారు. జమ్మూకశ్మీర్‌లో కొంతకాలంగా పర్యాటక రంగం అభివృద్ధి చెందుతోంది. దాన్ని అడ్డుకోవాలన్న లక్ష్యంతోనే ఉగ్రదాడికి పాల్పడ్డారు. మత ఘర్షణలను రెచ్చగొట్టే విధంగా మారణహోమానికి పాల్పడ్డారు. ఈ ఘటనతో యావత్ దేశం రగిలిపోయింది. పహల్గాం దాడిపై దర్యాప్తు చేపట్టగా.. దీని వెనుక పాక్ హస్తం ఉన్నట్లు బయటపడింది. ఉగ్రమూకలకు పాక్ అండగా నిలుస్తోంది. పహల్గాం దాడికి తామే కారణమంటూ టీఆర్ఎఫ్ ప్రకటించుకుంది. టీఆర్ఎఫ్‌కు పాక్ అండదండలున్నాయి. లష్కరే తోయిబా, జైషే మహ్మద్‌పై ఇప్పటికే నిషేధం ఉంది. ఉగ్ర సంస్థలపై నిషేధం ఉండటంతో టీఆర్ఎఫ్ పేరుతో ఆయా ముఠాలు కార్యకలాపాలు సాగిస్తున్నాయి. పహల్గాం దాడి తర్వాత ఉగ్రవాదుల కార్యకలాపాలను నిఘా సంస్థలు ట్రాక్ చేశాయి. భారత్‌పై మరిన్ని దాడులు జరిగే అవకాశం ఉందని సంకేతాలిచ్చాయి. వాటిని అడ్డుకోవడం, ఉగ్రవాద సమస్యను పరిష్కరించడం అత్యవసరమని భావించాం. కచ్చితమైన నిఘా సమాచారంతో ఉగ్ర స్థావరాలను గుర్తించి ధ్వంసం చేశాం. ఇది ఆరంభం మాత్రమే. పాక్ ఆర్మీ మద్దతు ఉన్న ఉగ్ర శిబిరాలను భారత సైన్యం సమూలంగా ధ్వంసం చేస్తుందని విశ్వాసంగా ఉన్నాం. అప్పుడే ఉగ్రవాదాన్ని అడ్డుకోగలం" అని మిస్రీ వెల్లడించారు.మీడియా సమావేశంలో 'ఆపరేషన్ సిందూర్'కు సంబంధించిన దృశ్యాలను చూపించారు. సమావేశానికి ముందు గతంలో భారత్ జరిపిన మెరుపు దాడుల వీడియోలను ప్రదర్శించారు. ఈ ఆపరేషన్ వివరాలను కర్నల్ సోఫియా ఖురేషి, వింగ్ కమాండర్ వ్యోమికా సింగ్‌లు వెల్లడించారు. చరిత్రలో తొలిసారి మిలిటరీ ఆపరేషన్ సంగతులను మహిళా అధికారులు వెల్లడించడం విశేషం. ఈ ఆపరేషన్‌కు కూడా 'సిందూర్' అని పేరు పెట్టి బలమైన సందేశం ఇచ్చిన సంగతి తెలిసిందే. ఈ ఉగ్ర దాడిలో భర్తలను కోల్పోయిన మహిళల ప్రతీకారానికి చిహ్నంగా దీనిని చూడొచ్చు.అయితే, భారత్ ప్రతీకారంపై దేశ వ్యాప్తంగా ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. న్యాయం జరిగిందంటూ పెద్ద ఎత్తున సంబరాలు చేసుకుంటున్నారు.

## మోదీని, భారత్‌ను అంతం చేస్తా

**ఇస్లామాబాద్(జనంసాక్షి):**పహల్గాం ఉగ్రదాడికి ప్రతీకారంగా పాకిస్థాన్ లోని ఉగ్రవాదుల స్థావరాలపై భారత్ దాడి చేసింది. 'ఆపరేషన్ సిందూర్' పేరిట పాకిస్థాన్ లోని ఉగ్ర స్థావరాలు, మౌలిక సదుపాయాలపై భీకర దాడులు నిర్వహించింది. ఈ దాడుల్లో దాదాపు 80 మంది ఉగ్రవాదులను హతమార్చినట్లు భారత రక్షణశాఖ పేర్కొంది. అయితే భారత్ జరిపిన ఈ దాడుల్లో ఇండియాస్ మోస్ట్ వాంటెడ్ టెర్రరిస్ట్ మసూద్ అజహర్ కుటుంబం హతం అయింది. మసూద్ కు చెందిన బహావల్ పూర్ స్థావరం పూర్తిగా నేలమట్టమైంది. మసూద్ ఫ్యామిలీలో మొత్తం 14 మంది హతం అయినట్లు ఆయనే వెల్లడించాడు. మరో నలుగురు ఆయన అనుచరులు కూడా మృతి చెందారు.అయితే 'ఆపరేషన్ సిందూర్' దాడిని మోస్ట్ వాంటెడ్ టెర్రరిస్ట్ మసూద్ అజహర్ ఖండించాడు. భారత్ పై విషం కక్కాడు. ప్రధాని మోదీ అన్ని రకాల యుద్ధం నియమాలను ఉల్లంఘించారని పేర్కొన్నాడు. ఈ ఘటనపై తనకు ఎలాంటి పశ్చాత్తాపం, నిరాశ లేదన్నాడు. భయం, విచారం కూడా లేదని తెలిపాడు.ఈ మేరకు ప్రధాని మోదీని, భారత్ ను నాశనం చేస్తానని మసూద్ అజహర్ హెచ్చరించాడు. భారత్ పై త్వరలోనే ప్రతీకారం తీర్చుకోవడానికి ప్రణాళిక వేస్తానని తెలిపాడు మసూద్. ఈ మేరకు ఓ లేఖను రిలీజ్ చేశాడు.

## నిర్ణయం మీదే..

**ఇస్లామాబాద్(జనంసాక్షి):**పాక్ ఆక్రమిత కశ్మీర్ లోని ఉగ్రవాద శిబిరాలపై భారత్ చేపట్టిన ఆపరేషన్ సిందూర్ కు ఎలా స్పందించాలో తెలియక పాకిస్తాన్ సతమతమవుతోంది. ఉగ్రవాద క్యాంపులపైన దాడులు జరగడంతో పెద్ద ఎత్తున ఉగ్రవాదులు, వారి కుటుంబసభ్యు లు చనిపోయారు. దీంతో భారత్ పై ఎలాంటి దాడులు చేయాలన్నదానిపై పాకిస్తాన్ ప్రధాని తేల్చుకోలేకపోతున్నారు. ఓ వైపు యుద్ధం వస్తే పాకిస్తాన్ సర్వనాశనం అవుతుంది. అందుకే ఆలోచిస్తున్నారు. అయితే తాజాగా ఆయన పై ఒత్తిడి పెరిగిపోవడంతో చివరికి భారత దాడులకు ప్రతిస్పందించే అధికారం పాకిస్తాన్ ఆర్మీకి ఇచ్చినట్లుగా తెలుస్తోంది.

**భారత్‌తో ఉద్రిక్తతలుతగ్గాలన్నదే మా లక్ష్యం**

భారత్‌తో నెలకొన్న ఉద్రిక్తలను తగ్గించేందుకు పాకిస్థాన్ సిద్ధంగా ఉన్నట్లు ఆ దేశ రక్షణ మంత్రి ఖవాజా ఆసిఫ్ తెలిపారు. ప్రస్తుత ఉద్రిక్త పరిస్థితి నుంచి బయటపడాలని భారత్ ఆశిస్తే, ఆ దిశగా చర్యలు చేపడుతామని ఆయన పేర్కొన్నారు. పాకిస్థాన్‌తో పాటు పీవోకే లోని ఉగ్ర స్థావరాలను భారత్ నేలమట్టం చేసిన తర్వాత ఖవాజా స్పందించారు. బ్లూమ్‌బర్గ్ టీవీకి ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆయన పలు అభిప్రాయాలను వ్యక్తం చేశారు. పాకిస్థాన్ విద్వేషాన్ని ఉసిగొల్పదని, కానీ ఒకవేళ రెచ్చగొడితే మాత్రం బదులిస్తామని ఆయన అన్నారు.

## ఎల్‌వోసీ వెంట పాక్ కాల్పులు

**న్యూఢిల్లీ(జనంసాక్షి):**గత కొద్ది రోజులుగా సరిహద్దు నియంత్రణ రేఖ (ఎల్‌వోసీ) వెంట పాకిస్థాన్ కాల్పుల విరమణ ఒప్పందాన్ని ఉల్లంఘిస్తూనే ఉంది. పహల్గాం ఉగ్రదాడికి బదులుగా పాక్ ఉగ్రస్థావరాలే లక్ష్యంగా భారత సైన్యం మంగళవారం అర్ధరాత్రి దాటాక 'ఆపరేషన్ సిందూర్' పేరుతో మెరుపు దాడులు చేపట్టింది.దీంతో ఇవాళ కూడా పాక్ రేంజర్లు విచక్షణారహితంగా కాల్పులు జరిపారు. ఈ ఘటనలో 15 మంది భారత పౌరులు మృతి చెందగా.. 43 మంది గాయపడినట్లు భారత ఆర్మీ వెల్లడించింది. పూంఛ్, తంగ్ధర్ సెక్టార్లలో గత రాత్రి నుంచి పాక్ బలగాల కాల్పులు కొనసాగుతున్నాయని పేర్కొంది. సాధారణ నివాస ప్రాంతాలే లక్ష్యంగా పాక్ బలగాల కాల్పులకు పాల్పడుతోంది.మరోవైపు ఉగ్రస్థావరాలపై భారత్ జరిపిన దాడుల్లో దాదాపు 70 మందికిపైగా ఉగ్రవాదులు మరణించినట్లు తెలుస్తోంది. మొత్తం 9 ఉగ్రస్థావరాలపై భారత సైన్యం దాడులు చేసింది. గత నెలలో విహార యాత్రకు వెళ్లిన పర్యాటకులపై పహల్గాంలో ఉగ్రవాదాలు దాడి చేసి 26 మంది ప్రాణాలు తీశారు. అప్పట్నుంచే పాకిస్థాన్‌పై అన్ని వైపులా భారత్ ఒత్తిడి తీసుకురావడం ప్రారంభించింది. ఇప్పుడు ఉగ్రస్థావరాలపై భారత సైన్యం దాడి చేసింది. ఉగ్రవాదులకు సరైన గుణపాఠం చెప్పారంటూ భారత ప్రభుత్వంపై ప్రశంసలు వెల్లువెత్తాయి.

# సైన్యానికి సంఘీభావంగా నేడు ర్యాలీ



భారత సైన్యానికి సంఘీభావంగా గురువారం సాయంత్రం 6 గంటలకు ర్యాలీ నిర్వహించాలని నిర్ణయం తీసుకున్నారు. సెక్రటేరియట్ నుంచి నెక్లెస్ రోడ్ వరకు ర్యాలీ చేపట్టనున్నారు. ఈ ర్యాలీలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రులు,ఇతర నేతలు పాల్గొననున్నారు. విదేశీ పర్యటనలు రద్దు చేసుకోవాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సూచించారు. పాకిస్థాన్, బంగ్లాదేశ్ వంటి దేశాల నుంచి అనధికారికంగా నివసిస్తున్న వారిని తక్షణమే అదుపులోకి తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో సమాచార వ్యవస్థను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. శాంతి భద్రతలకు భంగం కలిగించే వారిపైన కఠినంగా వ్యవహరించాలని అన్నారు. బ్లడ్ బ్యాంకుల్లో రక్తనిల్వలు సిద్ధం చేసుకోవాలని చెప్పారు. అత్యవసర మెడిసిన్ సిద్ధం చేసుకోవాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సూచించారు. ప్రైవేటు- ఆస్పత్రుల్లో బెడ్‌ల అందుబాటుపైన ఎప్పటికప్పుడు సమాచారం తీసుకోవాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చెప్పారు. రెడ్ క్రాస్ సమన్వయం చేసుకోవాలని అన్నారు. ఆహార నిల్వలు తగినంత ఉండేలా చూడాలని తెలిపారు. సైబర్ సెక్యూరిటీ మీద అప్రమత్తంగా ఉండాలని అధికారులను ఆదేశించారు. ఫేక్ న్యూస్ ప్రచారం చేసే వారిపైన ఉక్కు పాదం మోపాలని హెచ్చరించారు. ఫేక్ న్యూస్ వల్ల ప్రజల్లో మరింత ఆందోళన పెరిగే అవకాశం ఉందని అన్నారు. ఫేక్ న్యూస్‌ను అరికట్టడానికి ప్రత్యేక సెల్ ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశించారు. రాజధానిలోని మూడు కమిషనరేట్ల పరిధిలో సీసీ కెమెరాలను కమాండ్ కంట్రోల్ రూంకి అనుసంధానం చేయాలని సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశాలు జారీ చేశారు. అన్ని జిల్లా కేంద్రాలతో పాటు- సున్నిత ప్రాంతాల్లో అప్రమత్తంగా ఉండటంతో పాటు- భద్రతను పెంచాలని సూచించారు. హైదరాబాద్‌లోని అన్ని విదేశీ రాయబార కార్యాలయాల దగ్గర భద్రతను పెంచాలని ఆదేశించారు. ఐటీ- సంస్థల దగ్గర భద్రతను పెంచాలని అన్నారు. హైదరాబాద్ నగరంలో పోలీసులు అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. అవసరమైతే పీస్ కమిటీలతో మాట్లాడాలని సూచించారు. రౌడీషీటర్లపైన, పాత నేరస్తుల పట్ల పోలీస్ శాఖ అప్రమత్తంగా ఉండాలని సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశించారు.

## ఆపరేషన్ సిందూర్ సరైన పేరు:హిమాన్షీ

**న్యూఢిల్లీ(జనంసాక్షి):** పాక్ ఉగ్రమూకపై భారత ప్రభుత్వం చేపట్టిన మిలిటరీ యాక్షన్‌కు 'ఆపరేషన్ సిందూర్' సరైన పేరని.. పహల్గాం ఉగ్రదాడిలో చనిపోయిన నేవీ అధికారి వినయ్ నర్వాల్ సతీమణి హిమాన్షీ అభిప్రాయపడ్డారు. ఆమె ఓ ఆంగ్ల మీడియా సంస్థతో మాట్లాడుతూ ప్రభుత్వం సరైన చర్యలు తీసుకొందని.. భవిష్యత్తులోనూ కొనసాగించి ఉగ్రవాదాన్ని అంతం చేయాలని కోరారు. ఉగ్రవాదాన్ని అంతం చేసి దేశానికి శాంతి తీసుకురావాలన్న లక్ష్యంతోనే నా భర్త రక్షణ దళాల్లో చేరారు. ఇప్పుడు ఆయన లేకపోయినా.. ఆ స్ఫూర్తి మాత్రం ఉంది. అమాయకుల ప్రాణాలు తీసి.. వారి కుటుంబాలను ఛిన్నాభిన్నం చేసిన వారికి పడినశిక్ష చూసి ఆయన ఆత్మ శాంతించి ఉంటుంది.

## ఆపరేషన్ సిందూర్

# మనందరికీ గర్వకారణం

మోడీ సభ్యులకు వివరించారు. ఇది మనందరికీ గర్వకారణమైన క్షణమని ఆయన హర్షం వ్యక్తం చేసినట్లు- తెలుస్తోంది. భద్రతాబలగాలు చేసిన కచ్చితమై దాడిగా 'ఆపరేషన్ సిందూర్'ను అభివర్ణించారని సమాచారం. పీఓకేలో ఐదు, పాక్‌లో నాలుగు ఉగ్రశిబిరాలను ఎలా లక్ష్యంగా చేసుకున్నారో ప్రధాని వారికి చెప్పారు. ఏప్రిల్ 22న జరిగిన పహల్గాం ఉగ్రదాడి తర్వాత దేశ ప్రజల్లో ఆగ్రహావేశాలు వ్యక్తమయ్యాయి. ఆ క్లిష్ట సమయంలో ప్రధాని మోదీ దేశాన్ని నడిపిన తీరును సభ్యులు కొనియాడారని తెలుస్తోంది. ఈ క్యాబినెట్ మీట్ తర్వాత రాష్ట్రపతి ద్రౌపదీ ముర్మును మోదీ కలిశారు. ఆపరేషన్ సిందూర్ తర్వాత తొలిసారి వీరు సమావేశం అయ్యారు. దీంతో ఈ భేటీకి ప్రాధాన్యం ఏర్పడింది. ఇదిలా ఉంటే.. 'ఆపరేషన్ సిందూర్'ను ప్రధానమంత్రి నరేంద్రమోదీ ప్రత్యక్షంగా పర్యవేక్షించిన సంగతి తెలిసిందే. ఇక, ఉగ్రవాద శిబిరాలపై దాడులను భారత ఉన్నతాధి కారులు ప్రపంచ దేశాలకు వివరించారు. పాకిస్థాన్‌లోని ఉగ్రవాద స్థావరాలపై దాడులు చేసినట్టు- అమెరికా, రష్యా, యూకే, సౌదీ అరేబియా, యూఏఈకి సమాచారం అందించారు. మెరుపు దాడులపై వాషింగ్టన్ డీసీలోని భారత ఎంబసీ ప్రకటన విడుదల చేసింది. పాక్ పౌరులు, ఆర్థిక, సైనిక స్థావరాలపై దాడి చేయలేదని స్పష్టం చేసింది. ఈమేరకు అమెరికా విదేశాంగ కార్యదర్శితో .. జాతీయ భద్రతా సలహాదారు అజిత్ దభోల్ మాట్లాడారు.ఏప్రిల్ 22న పహల్గాంలోని బైసరన్ లోయలో సేదదీరుతున్న పర్యాటకులను ఉగ్రవాదులు లక్షియంగా చేసుకున్నారు. ముఖ్యంగా జంటల్లో పురుషులను వేరు చేసి.. వారిని మతం అడిగి మరీ కాల్చి చంపారు. ఉగ్రమూక టార్గెట్ చేసిన జంటల్లో అప్పటికి ఆరు రోజుల క్రితమే పె÷-లళైన నవవధూవరులు వినయ్ నర్వాల్, హిమాన్షి ఉన్నారు. -టె-ర్రరిస్టులు వినయ్‌ను హత్య చేయగా.. అతడి మృతదేహం వద్ద గుండెలవిసేలా రోదిస్తున్న హిమాన్షి చిత్రం దేశం మొత్తాన్ని కుదిపేసింది. వినయ్ నేవీ అధికారి కూడా. ఈ ఉగ్ర దాడిలో భర్తలను కోల్పోయిన మహిళల ప్రతీకారానికి చిహ్నంగా దీనిని చూడొచ్చు. యోధులకు పెట్టే వీరతిలకం అనే అర్థం కూడా దీనిలో ఉంది.

**ప్రధాని మోడీ విదేశీ పర్యటనలురద్దు**

పాకిస్థాన్‌తో ఉద్రిక్తతలు కొనసాగుతున్న నేపథ్యంలో భారత ప్రధాని మోడీ చేపట్టాల్సిన పలు విదేశీ పర్యటనలు రద్దయ్యాయి. రద్దుకు గల కారణాలను కేంద్రం వెల్లడించినప్పటికీ దేశీయ అంశాలకు ఉన్న ప్రాధాన్యం దృష్ట్యా విదేశీ పర్యటనలు రద్దైనట్టు- తెలుస్తోంది. ఈ నెలలో క్రోయేషియా, నార్వే, నెదర్లాండ్స్ పర్యటించాల్సి ఉండగా ఇది రద్దైంది. మరో రెండు రోజుల్లో చేపట్టాల్సిన రష్యా పర్యటనను కూడా ప్రధాని మోదీ రద్దు చేసుకున్నారు. నాజీలపై సోవియట్ యూనియన్ విజయాన్ని పుస్కరించుకుని మే 9 విక్టరీ డే వేడుకలు నిర్వహించనున్నారు. ఈ వేడుకల్లో ప్రధాని మోదీ పాల్గొనాల్సి ఉండగా పర్యటన చివరి నిమిషంలో రద్దు చేసుకోవాల్సి వచ్చింది. ఈ విషయాన్ని రష్యా ప్రతినిధి కూడా ధ్రువీకరించారు. భారత్ తరపున మరో అధికారి హాజరు కావొచ్చని అన్నారు. పహల్గాం దాడికి కారణమైన పాక్ ఉగ్రమూకలను అంతమొందించేందుకు భారత్ దయాది దేశంలోని ఉగ్రస్థావరాలపై సైనిక దాడులు బుధవారం అర్ధరాత్రి1.44 గంటలకు నిర్వహించిన విషయం తెలిసిందే. మొత్తం తొమ్మిది స్థావరాలపై బాంబుల వర్షం కురిపించింది. ఈ దాడిలో 70కి పైగా ఉగ్రవాదులు అంతమయ్యారు. జైషే మహ్మద్ చీఫ్ మసూద్ అజర్ కుటు-ంబసభ్యులు 10 మంది కూడా అంతమయ్యారు.ఇదిలా ఉంటే, ఆపరేషన్ సిందూర్ విజయవంతమైన నేపథ్యంలో భారత ప్రధాని మోదీ రాష్ట్రపతి ముర్ముతో సమావేశమయ్యారు. ఇందుకు సంబంధించిన వివరాలను వెల్లడించారు. అంతకుమునుపు, కేబినెట్ సమావేశంలో పాల్గొన్న ప్రధాని పరిస్థితిని సమీక్షించారు. ఇక పహాల్గాం బాధితుల తరుపున ప్రతీకారం తీర్చుకున్న త్రివిధ దళాలను దేశప్రజలు ప్రశంసల్లో ముంచెత్తుతున్నారు. ప్రముఖులు మొదలు సామాన్యులకు సోషల్ మీడియావేదికగా సెల్యూట్ చేస్తున్నారు. ప్రధాని మోదీ కూడా త్రివిధ దళాలను, కేబినెట్‌ను ఈ సందర్భంగా ప్రశంసించారు.

**రాష్ట్రపతి ద్రౌపది ముర్ముతో మోడీ భేటీ**

పహల్గాం ఉగ్రదాడికి భారత్ ప్రతీకార చర్యలు చేపట్టింది. 'ఆపరేషన్ సిందూర్' పేరుతో పాకిస్థాన్ ఉగ్రస్థావరాలపై విరుచుకుపడింది. ఈ నేపథ్యంలో రాష్ట్రపతి ముర్ముతో ప్రధాని నరేంద్ర మోదీ భేటీ అయ్యారు. పాకిస్థాన్, పాక్ ఆక్రమిత కశ్మీర్‌లోని ఉగ్రస్థావరాలపై భారత సైన్యం చేపట్టిన దాడుల గురించి రాష్ట్రపతికి ప్రధాని వివరించారు.

**దారుణ హత్యలకు భారత్ స్పందనే 'ఆపరేషన్ సిందూర్' : అమిత్ షా**

పహల్గాంలో పర్యాటకులపై జరిగిన ఉగ్ర దాడికి భారత్ సైన్యం ప్రతీకారం తీర్చుకుంది. ఆపరేషన్ సిందూర్‌తో దీటుగా బదులిచ్చింది. దీనిపై కేంద్ర హెూంమంత్రి అమిత్ షా ఎక్స్ వేదికగా స్పందించారు.

## ఆర్మీని చూసి గర్విస్తున్నాం

**న్యూఢిల్లీ(జనంసాక్షి):** ఆపరేషన్ సిందూర్ ను చేపట్టిన భారత ఆర్మీని చూసి గర్విస్తున్నట్లు కాంగ్రెస్ తెలిపింది. పాక్, పాక్ ఆక్రమిత కాశ్మీర్ లోని ఉగ్రస్థావరాలపై భారత బలగాల దాడుల నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, సీనియర్ నేతలు రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ, కేసీ వేణుగోపాల్, జైరాం రమేశ్, సచిన్ పైలట్ తదితరులు సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆపరేషన్ సిందూర్ తర్వాత ప్రస్తుత పరిస్థితులపై సమీక్ష నిర్వహించారు. అనంతరం ఉగ్ర స్థావరాలపై ఉక్కుపాదం మోపిన భారత సాయుధ దళాలను చూసి గర్విస్తున్నట్లు ప్రకటన విడుదల చేశారు. ఇక, ఆపరేషన్ సిందూర్ పై ఖర్గే మాట్లాడుతూ.. దేశ రక్షణ విషయంలో సైనికులు తీసుకొనే ప్రతి నిర్ణయానికీ కాంగ్రెస్ మద్దతు ఉంటుందని తెలిపారు.దేశ రక్షణ కోసం మనమంతా ఐక్యంగా ఉండాలని ఖర్గే అన్నారు. కాగా, భారత సాయుధ దళాలు.. పహల్గామ్ ఉగ్రదాడికి ప్రతీకారంగా పాకిస్తాన్, పాకిస్తాన్ ఆక్రమిత కాశ్మీర్‌లోని బహవల్‌పూర్‌లోని జైష్-ఎ-మొహమ్మద్ ప్రధాన స్థావరంతోపాటు- మురిద్కేలోని లష్కరే-ఎ-తోయిబా వంటి తొమ్మిది ఉగ్రవాద స్థావరాలను లక్షియంగా చేసుకుని మిస్సైల్స్ తో విరుచుకుపడ్డాయి. భారత సైనికుల దాడుల్లో భారీగా ఉగ్రవాదులు మరణించినట్లు- సమాచారం. పహల్గాంలో పర్యాటకులపై ఉగ్ర దాడికి ప్రతీకారంగా భారత్ బలగాలు 'ఆపరేషన్ సిందూర్ పేరిట పాకిస్థాన్ భూభాగంలోని తొమ్మిది ఉగ్ర స్థావరాలపై విరుచుకుపడ్డాయి.ఉగ్రవాదుల ఏరివేతకు భారత్ తీసుకున్న చర్యలపై దేశవ్యాప్తంగా ప్రశంసలు వెల్లువెత్తుతున్నాయి. కేంద్ర విదేశాంగ మంత్రి జైశంకర్ ఆపరేషన్ సిందూర్‌పై స్పందిస్తూ.. ప్రపంచం ఉగ్రవాదాన్ని ఏమాత్రం సహించకూడదని సోషల్ మీడియా వేదికగా పోస్ట్ చేశారు. ప్రతిపక్షాలు సైతం భారత సైన్యం చర్యలను కొనియాడుతున్నాయి. ఉగ్రవాదానికి వ్యతిరేకంగా కేంద్రం ఎటువంటి చర్యలు చేపట్టినా తమ మద్దతు ఉంటుందని పేర్కొన్నాయి. ఉగ్రవాదానికి వ్యతిరేకంగా చేస్తున్న పోరాటంలో తమిళనాడు భారత సైన్యం వెంట నిలుస్తుంది. ఈ విషయంలో రాష్ట్రం దృఢ సంకల్పంతో ఉంది. జైహింద్" - ఎంకే స్టాలిన్ "ఉగ్రవాదం మళ్లీ పుట్టకుండా భారత సైన్యం దానిని పూర్తిగా నిర్మూలించాన్నారు

## బంగారం మళ్లీ భగ..భగ..

నిరాశకు గురైతున్నారు. ఈ క్రమంలో ఈ రోజు కూడా బంగారం ధరలు భారీగా పెరిగాయి. ఇక ప్రధాన నగరాలైన హైదరాబాద్, విజయవాడలో నిన్న రూ.90,250 ఉన్న 22 క్యారెట్ల బంగారం ధరలపై రూ.500 పెరిగి రూ.90,750 ఉంది. అలాగే నిన్న రూ.98,460 ఉన్న 24 క్యారెట్ల బంగారం ధరల పై ఈ రోజు రూ.540 పెరిగి రూ.99,000 గా ఉంది. ఇక ఇటు వెండి ధరలు రూ.3,100 పెరిగి కిలో రూ. 1,11,000గా ఉంది. 22 క్యారెట్ల బంగారం ధర - రూ.90,750, 24 క్యారెట్ల బంగారం ధర - రూ.99, 000,నేటి బంగారం ధర విజయవాడలో ఎంతంటే,22 క్యారెట్ల బంగారం ధర - రూ.90,750,24 క్యారెట్ల బంగారం ధర - రూ.99,000

## రక్తమోడిన కర్రెగుట్టలు

పెరిగే అవకాశమున్నట్లు తెలుస్తోంది. ఈ ఆపరేషన్‌ను డీఆర్జీ, కోబ్రా, సీఆర్పీఎఫ్, ఎస్టీఎఫ్, బస్తర్ ఫైటర్స్, సీఏఎఫ్ బలగాలు సంయుక్తంగా నిర్వహిస్తున్నాయి. దీన్ని ఏడీజీ వివేకానంద సిన్హా పర్యవేక్షిస్తున్నారు. సీఆర్పీఎఫ్ ఐజీ రాకేశ్ అగర్వాల్, బస్తర్ రేంజ్ ఐజీ పి.సుందరరాజ్ ఎప్పటికప్పుడు ఆపరేషన్‌పై ఆరా తీస్తున్నారు. మరోవైపు, ఏపీలోని అల్లూరి జిల్లా వై.రామవరం, జీకేవీధి మండలాల సరిహద్దుల్లో భద్రతాబలగాలు, మావోయిస్టుల మధ్య ఎదురుకాల్పులు చోటుచేసుకున్నాయి. ఈ ఘటనలో నలుగురు మావోయిస్టులు మృతి చెందారు. ఈ క్రమంలోనే రెండు ఏకే-47లను బలగాలు స్వాధీనం చేసుకున్నాయి. ఘటనాస్థలంలో ఇరుపక్షాల మధ్య కాల్పులు కొనసాగుతున్నాయి.

## టెలీమెట్రీ ఏర్పాటు చేయాలి

రాష్ట్ర నీటిపారుదల శాఖ ఉన్నతాధికారులు కూడా పాల్గొన్నారు. మేడిగడ్డ డ్యామ్ కూలిపోవడం పై జాతీయ డామ్ సంరక్షణ సంస్థ నివేదిక ఇచ్చిన నేపథ్యంలో తదుపరి కార్యాచరణ పై ఈ సమావేశంలో ప్రధానంగా చర్చ జరిగింది. అనంతరం సమావేశ వివరాలను ఉత్తమ్ వెల్లడించారు. తెలంగాణ రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఢిల్లీలో కేంద్ర జల సంఘం ఛైర్మన్ అతుల్ జైతో కీలక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మేడిగడ్డ, సమ్మక్క సారక్క, పాలమూరు-రంగారెడ్డి వంటి ప్రధాన ప్రాజెక్టులపై చర్చ జరిగింది. రాష్ట్ర నీటిపారుదల శాఖకు చెందిన ఉన్నతాధికారులు కూడా ఈ సమావేశానికి హాజరయ్యారు. ఇక మేడిగడ్డ డ్యామ్ కూలిపోవడంపై జాతీయ డ్యామ్ సంరక్షణ సంస్థ ఇప్పటికే నివేదికను సమర్పించింది. ఈ నివేదికలో మేడిగడ్డ డిజైన్, ఆపరేషన్‌లో లోపాలున్నాయని స్పష్టం చేశారు. దీనిపై స్పందించిన మంత్రి ఉత్తమ్ కుమార్.. ప్రజాధనాన్ని దుర్వినియోగం కాకుండా, ప్రాజెక్ట్ పునరుద్ధరణకు సరైన మార్గాలను అన్వేషిస్తున్నాం అని పేర్కొన్నారు. డీపీఆర్‌లో చూపిన స్థలం ఒకటి కాగా, అసలు నిర్మాణం వేరే ప్రాంతంలో జరిగిందని ఆయన విమర్శించారు. మేడిగడ్డ, సుందిళ్ల బ్యారేజీల విషయంలో కేంద్ర జల సంఘంతో సంప్రదింపులు కొనసాగించాల్సిన అవసరం ఉందని ఎన్డీఎస్ఏ సూచించిందని చెప్పారు.అలాగే నూతన నిర్మాణాలు, కేటాయింపులపై ఆయన చర్చించారు. ఇందులో భాగంగా మేడిగడ్డ, సుందిళ్ల బ్యారేజీలను పునరుద్ధరించాలా లేదా అనే అంశంపై తుది నిర్ణయం తీసుకోలేదని మంత్రి తెలిపారు.

# కందికల్‌లో ఆక్రమణలను తొలగించిన హైడ్రా

- 2500 గజాల ప్రభుత్వ భూమి స్వాధీనం



హైదరాబాద్, మే 07 (జనంసాక్షి) : బండ్లగూడ మండలం కందికల్ విలేజీలోని ప్రభుత్వ స్థలంలో ఆక్రమణలను హైడ్రా తొలగించింది. 303, 306 సర్వే నంబర్లలో ఉన్న 2500 గజాల ప్రభుత్వ స్థలాన్నిహైడ్రా స్వాధీనం చేసుకుంది. వాస్తవానికి ఈ స్థలం యూఎల్‌సీ ల్యాండ్ కాగా.. సయ్యద్ బషీరుద్దీన్, సయ్యద్ అమీదుల్లా హుస్సేన్ కబ్జా చేశారు. అర్బన్ ల్యాండ్ సీలింగ్ కింద ఉన్న భూమిని తన పేరుమీద రెగ్యులరైజ్ చేసుకునేందుకు చేసిన ప్రయత్నాలు ఫలించకపోయినా.. అందులో అనుమతులు లేకుండా.. షెడ్డులు, రూంలు నిర్మించారు. ఈ మేరకు ప్రభుత్వ భూమి కబ్జా జరుగుతోందని.. కాపాడాలని స్థానికుల నుంచి ప్రజావాణికి ఫిర్యాదు అందడంతో హైడ్రా అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించారు. సంబధిత అధికారుల నివేదిక ఆధారంగా ప్రభుత్వ భూమి అని నిర్ధారించుకున్నారు. హైకోర్టు కూడా ఈ అక్రమ కట్టడాలను తొలగించాలని 2 నెలల క్రితం స్పష్టమైన ఉత్తర్వులు జారీ చేసింది. ఈ మేరకు అక్కడ నిర్మించిన ఆర్‌సీసీ రూములు 4, రేకుల షెడ్డులు, షాపులు 4 వరకూ కూల్చివేసి.. ప్రభుత్వ భూమిగా పేర్కొంటూ హైడ్రా బోర్డులు ఏర్పాటు చేశారు. ఈ క్రమంలో స్థానిక రాజకీయ నాయకులు, కబ్జా చేసిన వారికి చెందిన వారు కూల్చివేతలను అడ్డుకునేందుకు ప్రయత్నించగా స్థానిక పోలీసుల సహకారంతో వారిని లిఫ్ట్ చేసి కూల్చివేతలను హైడ్రా కొనసాగించింది. ప్రభుత్వ భూమిని కాపాడగలిగామంటూ స్థానికులు సంతోషం వ్యక్తం చేశారు. హైడ్రాకు ఫిర్యాదు చేయగానే క్షేత్ర స్థాయిలో పరిశీలించి ఆక్రమణల తొలగింపును చేపట్టిన హైడ్రాకు కృతజ్ఞతలు తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికు, హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్‌కు, రెవెన్యూ, పోలీసు అధికారులకు ధన్యవాదాలు తెలిపారు.

# ఆర్టీసీ బస్సులో మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రయాణం



హైదరాబాద్, మే 7 (జనంసాక్షి) : దుద్దేడ టోల్ గేట్ నుండి సిద్దిపేట కలెక్టరేట్ వరకు కరీంనగర్ డిపో ఆర్టీసీ బస్సులో మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రయాణం చేశారు. మంత్రి ఆర్టీసీ బస్సులో ప్రయాణం చేసి తమ సమస్యలు అడిగి తెలుసుకోవడం పై ప్రయాణికుల హర్షం వ్యక్తం చేశారు. బస్సులో ప్రయాణిస్తున్న మహిళల తో ముచ్చటించారు. వారి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. మహా లక్ష్మి పథకం ద్వారా మహిళలకు ఆర్టీసీలో అందుతున్న ఉచిత ప్రయాణంపై ఆరా తీశారు. ఉచిత ప్రయాణంపై మంత్రి పొన్నం ప్రభాకర్ మహిళా ప్రయాణికులు సంతోషాన్ని వ్యక్తం చేశారు. కరీంనగర్ డిపోకు చెందిన ఎక్స్‌ప్రెస్ బస్సులో చాలా వరకు మహిళా ప్రయాణికులు ఉండడంతో మహాలక్ష్మి పథకాన్ని మహిళా ప్రయాణికులు చాలా బాగా ఉపయోగించుకుంటున్నారని తెలిపారు. ఆర్టీసీకి ప్రతి నెల ప్రభుత్వం 330 కోట్లు చెల్లిస్తుందని తెలిపారు. గత ప్రభుత్వం ఆర్టీసీ నీ నిర్వీర్యం చేస్తే తాము ఆర్టీసీని నిలబెట్టామని తెలిపారు. ఆర్టీసీ కొత్త బస్సులు కొనుగోలు చేశామని దేశానికి తెలంగాణ ఆర్టీసీ రోల్ మోడల్‌గా నిలుస్తుందన్నారు. తమకు బస్సులో ఉచిత ప్రయాణం వల్ల చాలా డబ్బులు ఆదా అవుతున్నాయని రాష్ట్రంలో ఎక్కడికి వెళ్ళాలన్న ఉచితంగా ప్రయాణం చేస్తున్నామని మహిళలు ఆనందాన్ని వ్యక్తం చేశారు. విద్యార్థులతో మాట్లాడారు. బాగా చదువుకోవాలని సూచించారు.

ఆర్టీసీ డ్రైవర్, కండక్టర్‌తో మాట్లాడారు. ఆర్టీసీ సమస్యలు పరిష్కారం చేస్తామని నిన్న జేఏసీ నాయకులతో జరిగిన సమావేశంలో కూడా చెప్పామన్నారు.. సమ్మె పై వెనక్కి తగ్గి ప్రయాణికులకు ఇబ్బందులు లేకుండా చూసినందుకు ఆర్టీసీ ఉద్యోగులకు ధన్యవాదాలు తెలిపారు.

# గర్వించే విధంగా ఆపరేషన్ సిందూర్

- తెలంగాణ అడ్వకేట్ జేఏసీ అధికార ప్రతినిధి ఉపేంద్ర



హైదరాబాద్, మే 7 (జనంసాక్షి) : ఉగ్రవాదుల శిబిరాలనే టార్గెట్ చేస్తూ సామాన్య జనానికి ఇబ్బంది లేకుండా పాకు అక్రమిత కాశ్మీరు, 9 స్థావరాలకు పైగా దాడి చేసి 100 మందికి పైగా ఉగ్రవాదులను హతమార్చి భారతదేశం శక్తి సామర్థ్యాలను ప్రపంచానికి చాటిన భారత సైన్యానికి ప్రతి ఒక్కరూ చేతులెత్తి నమస్కరించాలని అదేవిధంగా కేంద్ర ప్రభుత్వానికి ప్రధానమంత్రి కి అండగా ఉండాలని ఉపేంద్ర పిలుపునిచ్చారు. ఉగ్రవాదాన్ని పెంచి పోషిస్తూ ప్రపంచానికే పెను విఘాతంగా తయారైన పాకిస్తాన్ కు సరైన సమాధానం చెప్పే అవకాశం వచ్చిందని ఉగ్రవాదంపై పోరాడు తున్న ప్రతి దేశం కూడా భారతదేశానికి అండగా ఉండాలని పిలుపునిచ్చారు. దేశ పౌరులు అందరు కూడా ఒకే మాటపై ఉండి సంఘటితంగా రాబోయే కాలంలో ఉగ్రవాదుల నుండి జరగబోయే ప్రమాదాలను ఎదుర్కోవటానికి అదే విధంగా పాకిస్తాన్ దుష్ట బుద్ధి ద్వారా జరగబోయే దాస్తీకాలను కూడా ఎదుర్కోవడానికి ప్రజలందరూ సిద్ధంగా ఉండాలని, ముఖ్యంగా సోషల్ ఇంజనీర్స్ అయిన న్యాయవాదులు దేశవ్యాప్తంగా ప్రజలకు అందుబాటులో ఉండి జాగృతి చేస్తూ ఎప్పటికప్పుడు వచ్చే ప్రమాదాల నుండి కాపాడుకునే విధంగా ప్రతి ఒక్క న్యాయవాది దేశభక్తితో దేశం కోసం పనిచేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఎప్పటికైనా ధర్మానికి అధర్మానికి జరిగిన యుద్ధంలో ధర్మమే గెలుస్తుందని దేవతలకు రాక్షసులకు జరిగిన యుద్ధంలో మంచితనమే గెలిచిందని చెడు ఎప్పటికీ ఓడిపోతుందని ఆయన పిలుపునిచ్చారు. తెలంగాణ ప్రాంతంలో 40 వేల మంది న్యాయవాదులు దేశభక్తితో యుద్ధ సమయంలో తమ మేధాశక్తిని ప్రభుత్వానికి సైన్యానికి ఉపయోగపడే విధంగా కృషి చేయాలని పిలుపునిచ్చారు ప్రజలలో ఎలాంటి అపోహలకు ఆందోళనలకు భయానికి తావు లేకుండా నిరంతరం చైతన్యంతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు ముఖ్యంగా సోషల్ మీడియాలో జరిగే అబద్ధపు ప్రచారాల పట్ల తెలివితో ఉండి తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు ఆపరేషన్ సింధూర్ పాకు అక్రమిత కాశ్మీర్ ను వెనుకకు తీసుకునే విధంగా సైన్యం ముందుకు పోవాలని అప్పటి వరకు ప్రజలందరూ సైన్యంతో ప్రభుత్వంతో అండగా ఉండాలని పిలుపునిచ్చారు.

# మే 20న సార్వత్రిక సమ్మె, గ్రామీణ బంద్

- కరపత్రం రిలీజ్ చేసిన సంయుక్త కిసాన్ మోర్చా (ఎస్‌కెఎమ్) రాష్ట్ర నాయకులు




హైదరాబాద్, మే 7 (జనంసాక్షి) : 2025 మే 20న జరిగే సార్వత్రిక సమ్మె, గ్రామీణ బంద్‌ను జయప్రదం చేయాలని సంయుక్త కిసాన్ మోర్చా (ఎస్‌కెఎమ్) రాష్ట్ర కన్వీనర్లు టి సాగర్,వి ప్రభాకర్, మామిడాల బిక్షపతి, జక్కుల వెంకటయ్య, నాగిరెడ్డి, ఉపేందర్ రెడ్డి,ప్రసాదన్న,విజయ్ లు పిలుపునిచ్చారు. ఈరోజు(మే 7న) విద్యానగర్ లోని మార్క్స్ భవన్ లో మే 20 న జరుగు సార్వత్రిక సమ్మె ,గ్రామీణ బంధు కరపత్రాన్ని విలేకరుల సమావేశంలో విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... మే 8 నుండి 15 వరకు జీపుజాతాలు, సైకిల్ మోటార్ ర్యాలీలు, రౌండ్ టేబుల్ సమావేశాలు, సదస్సులు నిర్వహించాలని ,మే 16 నుండి 19 వరకు గ్రామాల్లో ప్రదర్శనలు నిర్వహించాలని పిలుపు నిచ్చారు. కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్‌లు కార్మికులు స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుండి పోరాడి సాధించుకున్న 29 చట్టాలను వమ్ముచేస్తూ కార్పొరేట్ యాజమాన్యాలకు అనుకూలంగా రూపొందించబడినవి. ఏ హద్దూ అదుపూలేని ప్రైవేటీకరణను ప్రోత్సహిస్తోందని, గతంలో రైతాంగానికి రాత పూర్వకంగా ఇచ్చిన హామీలను తుంగలో తొక్కింశి కేంద్రప్రభుత్వం స్వామినాథన్ కమిషన్ సూచించినట్లు సమగ్ర ఉత్పత్తి ఖర్చు (సి-2)కు 50శాతం కలిపి మద్దతు ధరను నిర్ణయించాలని, ఇది రైతులకు చట్టపరంగా దొరకాలని, దీనికి అనుగుణంగా వ్యవసాయోత్పత్తుల సేకరణ కొనసాగాలని ఎస్‌కెయం డిమాండ్ చేశారు. రైతుల రుణాలన్నీ మాఫీచేసి రుణ విమోచన చట్టం చేయాలని, ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన పథకాన్ని రైతులకు ఉపయోగపడే విధంగా మార్చాలని విద్యుత్ సవరణ చట్టాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. భారత అమెరికా ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందం రైతుల ప్రయోజనాలను ఫణంగా పెడుతున్నందువల్ల ఈ ఒప్పందాన్ని వ్యతిరేకించాలని పిలుపునిచ్చారు. అదే విధంగా ఉపాధి హామీ పథకం పనిరోజులను 200 రోజులకు పెంచాలని, కూలి రోజుకు రూ.600 లకు పెంచాలని, వ్యవసాయ కార్మికులకు కనీస పెన్షన్‌ను రూ.10,000ల పెంచాలని డిమాండ్ చేశారు. స్కీమ్ వర్కర్లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని వలస కార్మికులు, కౌలు రైతుల హక్కులను ప్రభుత్వం గుర్తించాలని కోరారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో హామీ ఇచ్చిన విధంగా సమగ్ర రుణమాఫీ చేయాలని, ఆరు పంటలకు బోనస్ ఇవ్వాలని, నాలుగు గంటలకు మద్దతు ధరలు నిర్ణయించి అమలు చేయాలని, పంటల బీమా పథకాన్ని రూపొందించాలని, రైతు భరోసా కౌలు రైతులతో సహా అర్హులైన అందరికీ పంటకు ఎకరానికి రూ.7,500 ఇవ్వాలని, 2006 అటవీ హక్కుల చట్టం ప్రకారం హక్కు పత్రాలు ఇవ్వాలని, 2011 చట్టం ప్రకారం కౌలు రైతులకు రుణార్హత కార్డులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అకాల వర్షాలు వడగళ్ల వాళ్లకు నష్టపోయిన పంటలకు పరిహారం ఇవ్వాలని, వరి కొనుగోలు కేంద్రాల్లో అవకతవకలను అరికట్టాలని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్రంలోని విద్యార్థి, యువజన, మహిళ, ఆదివాసి, గిరిజన, మైనారిటీ, సామాజిక సంఘాలతో పాటు మేధావులు, విద్యావంతులు, రాజకీయ పార్టీలు ఈ సమ్మె, గ్రామీణ బందుకు సంపూర్ణ మద్దతును తెలియజేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మూడ్ శోభన్, బి రాము, డేవిడ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# భారత సైనిక పాటవానికి సెల్యూట్

- ఉగ్రవాదం ఏ రూపంలో ఉన్నా తుదముట్టించాల్సిందే: కెసిఆర్

హైదరాబాద్, మే7 (జనంసాక్షి) : భారత సైన్యం ప్రదర్శించిన తన సైనిక పాటవానికి ఒక భారతీయుడుగా తాను గర్వపడుతున్నాని బీఆర్‌ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ పేర్కొన్నారు. ఉగ్రవాదం, ఉన్మాదం ఏరూపంలో ఉన్నా.. ఏ దేశంలో వున్నా.. ప్రపంచ మానవాళికి నష్టం కలిగించేదే తప్ప లాభం చేకూర్చేదికాదు. ఉగ్రవాదం అంతం కావాల్సిందే అని కేసీఆర్ స్పష్టం చేశారు. ఈ విషయంలో పాజిటివ్‌గా ఆలోచించే ప్రపంచ శక్తులన్నీ ఏకమై, ఉగ్రవాదాన్ని అంతమొందిస్తేనే శాంతి సామరస్యాలు నెలకొంటాయి. భారత సైన్యం ఎంత విరోచితంగా దాడులు చేసిందో అంతే అప్రమత్తంగా వుండి దేశరక్షణలో మేమెవరికి తీసిపోము అన్నట్టుగా వారికి శక్తి సామర్థ్యాలుండాలని భగవంతున్ని ప్రార్థిస్తున్నాను అని కేసీఆర్ పేర్కొన్నారు.

# ఉగ్రవాద శిబిరాలను తుదముట్టించాలి

- ఆపరేషన్ సిందూర్‌ను స్వాగతించిన ఓవైసీ

హైదరాబాద్, మే7 (జనంసాక్షి) : పాకిస్తాన్, పాక్ ఆక్రమిత కశ్మీర్‌లో ఉన్న ఉగ్రస్థావరాలను లక్ష్యంగా చేసుకుని భారత సైన్యం ఆపరేషన్ సిందూర్ పేరుతో మెరుపుదాడులు చేయడాన్ని ఎంఐఎం అధినేత, ఎంపి అసదుద్దీన్ ఓవైసీ స్వాగతించారు. ఉగ్రవాద శిబిరాలను తుదముట్టించేందుకు మరిన్ని దాడులుచేయాలన్నారు. ఈ ఆపరేషన్ సిందూర్‌పై ఎంఐఎం అధినేత, హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ సానుకూలంగా స్పందించారు. పాకిస్తాన్‌లోని ఉగ్రవాద స్థావరాలపై భారత రక్షణ బలగాలు చేసిన దాడులను తాను స్వాగతిస్తున్నానని అసదుద్దీన్ ఒవైసీ తెలిపారు. పాకిస్తాన్ ఉగ్రవాదులపై ఇంకా కఠినమైన చర్యలు తీసుకోవాలన్నారు. పాకిస్తాన్ ఉగ్రవాద మౌలిక సదుపాయాలను పూర్తిగా నాశనం చేయాలని చెప్పారు. జై హింద్.. ఆపరేషన్ సిందూర్ అని అసదుద్దీన్ ఒవైసీ పూర్తి మద్దతు పలికారు.

# ఆపరేషన్ సింధూరం విజయోత్సవాలు

- సంబరాల్లో పాల్గొన్న మంత్రి పొన్నం



హుస్నాబాద్, మే 7 (జనంసాక్షి) : పాకిస్తాన్ పై భారత్ చేసిన 'ఆపరేషన్ సింధూరం' విజయం కావడంతో దేశమంతటా విజయోత్సవ సంబరాలు కొనసాగుతున్నాయి. హుస్నాబాద్ నియోజకవర్గం కొహెడలో మంత్రి పొన్నం ప్రభాకర్ సంబరాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన హర్షం వ్యక్తం చేసారు. భారత్ మాత కి జై అంటూ నినాదాలు చేస్తూ సంబరాల్లో మంత్రి పొన్నం ప్రభాకర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన వ్యాఖ్యానిస్తూ.. జమ్మూ కాశ్మీర్ లోని పహల్గామ్ టూరిస్టుల పై ఉగ్రవాదుల దాడి కి నిరసనగా ఆపరేషన్ సింధూర్ భారత ప్రభుత్వం చేపట్టిందని, భారత ప్రభుత్వం ఉగ్రవాద స్థావరాల పై చేసిన దాడి ఆపరేషన్ సింధూర్ విజయవంతం కావడం పై గట్టి చప్పట్లతో అభినందనలు తెలుపుతున్నట్లు- ఆయన అన్నారు. రాజకీయాలకు అతీతంగా.. పార్టీలకు అతీతంగా కేంద్ర ప్రభుత్వం తీసుకున్న చర్యలకు పూర్తి మద్దతు తెలుపుతున్నట్లు ఆయన అన్నారు.కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ నాయకత్వంతో పాటు- అన్ని పార్టీల నాయకులు ఈ చర్యను సమర్థిస్తున్నాయని, హుస్నాబాద్ లో ప్రజలు కూడా సంబరాలు చేస్తున్నారని ఆయన అన్నారు. ప్రజలందరూ ఉగ్రవాదుల చర్యలకు బుద్ధి చెప్పే విధంగా సైనిక చర్యలు ఉండాలని ప్రజలు కోరుకుంటు-న్నారని, దేశ సమగ్రతకు పాటుపడుతున్న సైనిక చర్యలకు మద్దతు ఇస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా సైనికులకు శుభాకాంక్షలు, అభినందనలు తెలిపారు.

# వేసవి క్రీడా శిక్షణ శిబిరాలకు క్రీడా కిట్లు పంపిణీ



మంచిర్యాల ప్రతినిధి, మే 7 (జనంసాక్షి) : వేసవి క్రీడా శిక్షణ శిబిరాలకు క్రీడ కిట్లు పంపిణీ చేయడం జరిగిందని, క్రీడాకారులు ఈ కిట్లను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. బుధవారం మంచిర్యాల జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో జిల్లా క్రీడా యువజన సేవల శాఖాధికారి కీర్తి రాజ్ వీరు తో కలిసి స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ తెలంగాణ వారు అందించిన క్రీడా కిట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... వేసవి సందర్భంగా ప్రత్యేక క్రీడా శిక్షణ శిబిరాలు ఏర్పాటు చేయడం జరిగిందని, విద్యార్థులు ఈ శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఖేలో ఇండియా సెంటర్ బాక్సింగ్ కోచ్ చిలువేరు రాజేష్, ఫుట్బాల్, వాలీబాల్, కరాటే శిక్షకులు వనిత, పున్నం చందు, రవి తదితరులు పాల్గొన్నారు.

# చిరుతల్లాంటి మహిళా ఆఫీసర్లు

- వ్యోమికా సింగ్...సోఫియా ఖురేషి



న్యూఢిల్లీ, మే7 (జనంసాక్షి) : జమ్ముకశ్మీర్‌లోని ఉగ్రదాడికి ప్రతీకారంగా పాకిస్థాన్, పాకిస్థాన్ ఆక్రమిత కశ్మీర్‌లో ఉగ్రవాద శిబిరాలపై భారత ఆర్మీ మెరుపు దాడి చేసింది. ఆపరేషన్ సిందూర్ పేరుతో దాడులు నిర్వహించగా.. దాదాపు 100 మంది వరకు ఉగ్రవాదులు హతమైనట్లు- తెలుస్తోంది. భారత్ ఆర్మీ చేపట్టిన ఆపరేషన్ సిందూర్‌పై బుధవారం ఉదయం విదేశాంగ కార్యదర్శి విక్రమ్ మిస్రీ మీడియాకు వివరాలు వెల్లడించారు. మిస్రీతో పాటు ఇద్దరు మహిళా అధికారులు కూడా ఆపరేషన్ సిందూర్ గురించి వివరించారు. భారత చరిత్రలోనే తొలిసారిగా ఇద్దరు మహిళా అధికారులు సైనిక్ ఆపరేషన్‌పై అధికారిక విలేకరుల సమావేశానికి నాయకత్వం వహించారు. ఇప్పుడు వీరిద్దరి గురించే యావత్ భారత్ చర్చించుకుంటోంది. కర్నల్ సోఫియా ఖురేషి, వింగ్ కమాండర్ వ్యోమికా సింగ్ ఈ క్లిష్టమైన ఆపరేషన్ గురించి చెప్పుకొచ్చారు. ఈ ఇద్దరు మహిళా అధికారులు ఎవరన్నది ఆసక్తి కలిగిస్తోంది. పైలెట్ కావాలన్నది వ్యోమికా సింగ్ కల. అందుకోసం ఎంతో కష్టపడ్డారు కూడా. ఇంజనీరింగ్ పూర్తి చేసిన వ్యోమికా.. తన కలను తీర్చుకునే దిశగా అడుగులు వేశారు. ఇందులో భాగంగానే 2004లో ఐఏఎఫ్‌లో చేరారు. 2017లో వింగ్ కమాండ్ హోదా పొందారు. డిసెంబర్ 18, 2019న ఫ్లయింగ్ బ్రాంచ్‌లో శాశ్వత కమిషన్ హోదా పొందారు. అత్యంత క్లిష్టమైన ప్రాంతాల్లో కూడా చేతక్, చీతా హెలికాప్టర్లను వ్యోమికా సింగ్ నడిపి రికార్డు సృష్టించారు. వైమానిక రంగంలో ఎంతో పేరు పొందారు. హై-రిస్క్ ఫ్లయింగ్ ఆపరేషన్లలో వ్యోమికా సింగ్ సేవలందించారు. సోఫియా ఖురేషీ స్వస్థలం గుజరాత్. 1990లో సోఫియా సైన్యంలో చేశారు. కార్ప్స్ ఆఫ్ సిగ్నల్స్‌కు చెందిన లెఫ్టినెంట్ కల్నల్ సోఫియా ఖురేషి.. 2016లో పుణెలో జరిగిన ఎక్సర్‌సైజ్ 18 పేరిట భారత ఆర్మీకి చెందిన బృందానికి నాయకత్వం వహించి తొలి మహిళా అధికారిగా చరిత్ర సృష్టించారు. ఇందులో 18 దేశాలు పాల్గొనగా.. కేవలం భారత్ బృందానికి మాత్రమే మహిళ నాయకత్వం వహించారు. ఆమెకు పీస్ కీపర్‌గా ఎంతో అనుభవం ఉంది. 2006 కాంగోలో పీస్ మిషన్‌కు ఆమె అందించిన సహకారం ప్రత్యేకంగా నిలిచింది. ప్రపంచ వేదికపై భారతదేశానికి ప్రాతినిధ్యం వహించడం ఎంతో గర్వకారణం. మూడు దశాబ్దాలకు పైగా భారత సైన్యానికి సేవలందించారు. ఆమె రాజీలేని వైఖరి, నిర్భయ ప్రయత్నాలతో ఎన్నో ప్రశంసలను అందుకున్నారు. అలాగే దేశ యువతను భారత సైన్యంలో చేరాలని కూడా సోఫియా ఖురేషి పిలుపునిచ్చారు.



# కొత్తపల్లి పురుషుల సంఘం ఆదర్శం

- ఘనంగా సిల్వర్ జూబ్లీ వేడుకలు

భీమదేవరపల్లి, మే 07(జనం సాక్షి) : భీమదేవరపల్లి మండలం కొత్తపల్లి గ్రామంలో పురుషుల సంఘం 1 బుధవారం సిల్వర్ జూబ్లీ వేడుకలు ఘనంగా అధ్యక్షుడు సల్పాల సురేందర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ .. 130 మందితో ప్రారంభమై నేటి వరకు 450 సభ్యులతో రూ.1.30 లక్షల లావాదేవీలలో నడుస్తున్నట్లు తెలిపారు. కుటుంబ అవసరాలకు, స్వయం ఉపాధి కోసం రుణాలు కావాలంటే ఎలాంటి షరతులు లేకుండా తక్షణమే రుణాలు మంజూరు చేస్తు కుటుంబ అవసరాలకు, వ్యవసాయ పనులకు ఎంతగానో ఉపయోగపడుతు ఆదర్శంగా నిలుస్తుందని సభ్యులు తెలిపారు. సభ్యులు చనిపోతే దహన సంస్కరణలకు రూ. 45 వేయిలు అందజేస్తారు. అనారోగ్యంతో మృతి చెందితే రూ.70వేలు, ప్రమాదంలో చనిపోతే రూ.2లక్షలు ఇస్తూ మృతుల కుటుంబాలకు అండగా నిలుస్తున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో సహా వికాస డిఓ సుమలత, సమితి అధ్యక్షులు జాన ప్రవీణ్, నరాల తిరుపతిరెడ్డి,సమితి ఘనకులు బిక్షపతి, రాజ్ కుమార్, సంఘ సభ్యులు ఉపాధ్యక్షులు నాయిని శ్రీనివాస్, పాలకవర్గ సభ్యులు మేకల బిక్షపతి, బోనాల దేవేందర్, అప్పని రవీందర్, ఓదేల్, సారయ్య, వేణు, రాజు, శ్రీను, రాకేష్, కుమార్, అశోక్ పాల్గొన్నారు.

# విద్యార్థిని, విద్యార్థులు ఉన్నత శిఖరాలకు ఎదగాలి

- పది ఫలితాల్లో 100% ఉత్తీర్ణత సాధించడం అభినందనీయం
- పాలకుర్తి ఎక్సైజ్ సీఐ సంతోష్ రెడ్డి



పాలకుర్తి, మే 07 (జనంసాక్షి) : విద్యార్థిని, విద్యార్థులు తల్లిదండ్రుల కలలను, ఉపాధ్యాయుల ప్రోత్సాహకాలను సహకారం చేసేందుకు ఉన్నత శిఖరాలకు ఎదగాలని పాలకుర్తి ఎక్సైజ్ సీఐ సంతోష్ రెడ్డి అన్నారు. మహాత్మ హెల్పింగ్ హాండ్స్ వ్యవస్థాపకులు గంట రవీందర్ ఆధ్వర్యంలో బుధవారం మండలంలోని వావిలాల ఉన్నత పాఠశాలలో 100% ఉత్తీర్ణత సాధించిన పదవ తరగతి విద్యార్థిని, విద్యార్థులను ఘనంగా సన్మానించి అభినందించారు. అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయులు పోతుగంటి నర్సయ్య అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో సంతోష్ రెడ్డి, గంట రవీందర్ లు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకొని 100% ఉత్తీర్ణతను సాధించడం అభినందనీయమన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకొని పదవ తరగతిలో ప్రతిభను కనబరిచి పాఠశాలలో మొదటి ర్యాంకు సాధించిన విద్యార్థిని, విద్యార్థులను ప్రోత్సహిస్తున్నామని తెలిపారు. పాఠశాల నుండి పదవ తరగతిలో 562 మార్కులు సాధించి పాఠశాలకు ఆదర్శంగా నిలిచిన పాము శృతి ని అభినందిస్తూ 6000 మొదటి బహుమతిని, 557 మార్కులతో షీలా వైష్ణవి రెండవ స్థానంలో ప్రతిభ కనబరచడంతో 5000, 525 మార్కులు సాధించి మూడవ ర్యాంకును సాధించిన ఒకటోజు శ్రీనిధికి నాలుగు వేలు ప్రోత్సాహకాలను అందించామని తెలిపారు. 500కు పైగా మార్కులు సాధించిన విద్యార్థిని విద్యార్థులందరికీ 500 చొప్పున నగదు ప్రోత్సాకాలను అందించి శాలువాతో సత్కరించారు. మహాత్మ హెల్పింగ్ హాండ్స్ చేస్తున్న ప్రోత్సాహకాలను ఎక్సైజ్ సంతోష్ రెడ్డి అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

జనంసాక్షి www.janamsakshi.org
గురువారం 8 మే 2025 తెలంగాణ

# ఖమ్మం జిల్లా బెబ్బులి

## సర్దార్ జమలాపురం కేశవరావు



సర్దార్ జమలాపురం కేశవరావు, తెలంగాణ స్వాతంత్ర్య సమరంలో ఓ ధీర వీరుడిగా కీర్తి గడించారు. నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా పోరాడిన యోధుడిగా చరిత్రలో నిలిచిన మహనీయుడు. ఆయన జీవితం, త్యాగం, స్వాతంత్ర్యోద్యమంలో ఆయన చూపిన ధైర్యసాహసాలు ఈ రోజుకీ ఖమ్మం జిల్లా ప్రజల గుండెల్లో సజీవంగా నిలిచి ఉన్నాయి. 1908 సెప్టెంబరు 3న ఖమ్మం జిల్లా ఎర్రుపాలెంలో జమలాపురం వెంకటరామారావు, వెంకటనరసమ్మ దంపతులకు జన్మించిన కేశవరావు, సంపన్న జమీందారీ కుటుంబంలో పుట్టినప్పటికీ, సామాజిక అన్యాయాలపట్ల సునిశితమైన దృష్టిని, ప్రజల కష్టాలపట్ల సానుభూతిని పెంచుకున్నారు. ఆయన జీవితం ఒక సామాన్య మానవుడు అసాధారణ సంకల్పంతో ఎలా చరిత్రను రూపొందిస్తాడో చాటే గాథ.

కేశవరావు బాల్యం నాటి దేశ రాజకీయ పరిస్థితులు ఆయన మనసును కలచివేశాయి. ఎర్రుపాలెంలో ప్రాథమిక విద్య పూర్తిచేసిన ఆయన, హైదరాబాదులోని నిజాం కళాశాలలో ఉన్నత విద్యాభ్యాసం చేశారు. ఈ కాలంలోనే నిజాం పాలనలో ప్రజలు, ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లోని రైతులు, కూలీలు ఎదుర్కొంటున్న వెట్టిచాకిరీ, అణచివేతలను దగ్గరగా చూశారు. ఈ అనుభవాలు ఆయనలో స్వాతంత్ర్య ఆకాంక్షను రగిల్చాయి. గాంధీజీ సిద్ధాంతాల పట్ల ఆకర్షితుడైన కేశవరావు, భారత స్వాతంత్ర్యోద్యమంలో చురుకైన పాత్ర పోషించాలని నిర్ణయించుకున్నారు. ఆంధ్ర ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ తొలి అధ్యక్షుడిగా ఎన్నికైన ఆయన, తెలంగాణలో కాంగ్రెస్ ఉద్యమాన్ని బలోపేతం చేశారు.

నిజాం పాలనలో తెలంగాణ ప్రజలు అనుభవించిన కష్టనష్టాలు కేశవరావును తీవ్రంగా కలిచాయి. వెట్టిచాకిరీ, అన్యాయమైన పన్నులు, భూస్వామ్య విధానాలు ప్రజలను దుర్భర జీవితంలోకి నెట్టివేశాయి. ఈ పరిస్థితులను మార్చడానికి ఆయన వరంగల్, కరీంనగర్, ఖమ్మం జిల్లాల్లో కాలినడకన పర్యటించి, ప్రజల్లో చైతన్యం నింపారు. ఆయన ప్రసంగాలు, నిర్మాణాత్మక కార్యక్రమాలు ప్రజలను ఉత్తేజపరిచాయి. 1942లో కాంగ్రెస్ పిలుపు మేరకు 'క్విట్ ఇండియా' ఉద్యమాన్ని తెలంగాణలో ఊరూరా ప్రచారం చేసి, ప్రజలను ఉద్యమంలో భాగస్వాములను చేశారు. 1946లో మెదక్ జిల్లా కందిలో ఆయన అధ్యక్షతన జరిగిన 13వ ఆంధ్ర మహాసభ, బ్రహ్మాండమైన ఊరేగింపుతో అందరి దృష్టిని ఆకర్షించింది. 1947లో మధిరలో స్టేట్ కాంగ్రెస్ నిర్వహించిన సత్యాగ్రహంలో కీలక పాత్ర పోషించిన కేశవరావు, దీని ఫలితంగా రెండేళ్ల కారాగార శిక్షను ఎదుర్కొన్నారు. ఈ శిక్ష కేశవరావు సంకల్పాన్ని దెబ్బతీయలేదుబీ బదులు, ఆయన పోరాట స్ఫూర్తిని మరింత పెంచింది.

కేశవరావు జీవితంలో ఆసక్తికరమైన అంశం ఆయన సెలవులపట్ల చూపిన విశిష్టమైన వైఖరి. ఆయన జీవితంలో ఒక్క రోజు కూడా సెలవు తీసుకోలేదని చెప్పబడుతుంది. ఆయనకు సెలవు అంటే ప్రజాసేవ నుండి విరామం కాదుబీ బదులు, ఆ సమయాన్ని కూడా గ్రామాల్లో పర్యటించడానికి, ప్రజల సమస్యలను అర్థం చేసుకోవడానికి, వాటిని పరిష్కరించేందుకు ఉపయోగించారు. ఈ నిస్వార్థ సేవాభావం ఆయనను 'దక్కన్ సర్దార్'గా, 'ఉక్కు మనిషి'గా ప్రజల హృదయాల్లో నిలిపింది. ఆయన సమయాన్ని, శక్తిని పూర్తిగా ప్రజల కోసం అర్పించారు, ఇది ఆయన నాయకత్వ లక్షణాలకు నిదర్శనం.

స్వాతంత్ర్యోద్యమంలో కేశవరావు పాత్రను గుర్తించినప్పుడు, ఆయన సమకాలీన నాయకులతో సంబంధాలు, వారితో సమానమైన త్యాగధనుడిగి కూడా పేరు పొందారు. టంగుటూరి ప్రకాశం పంతులుగారితో ఆయనకు ఉన్న సామ్యం గురించి చరిత్రకారులు ప్రస్తావించారు. ధైర్యంలో, త్యాగంలో, దేశసేవలో ఇద్దరూ సమానులే. అయితే, కేశవరావు జీవితంలో ఎదురైన సవాళ్లు కూడా తక్కువ కాదు. జైలు జీవితం, ఆర్థిక కష్టాలు, పార్టీలోని కొందరు నాయకుల నుండి వచ్చిన ఒత్తిళ్లు ఆయనను మానసికంగా, శారీరకంగా పరీక్షించాయి. అయినప్పటికీ, ఆయన తన లక్ష్యం నుండి వెనక్కి తగ్గలేదు.


1953 మార్చి 29న, కేవలం 45 ఏళ్ల వయసులో కేశవరావు ఈ లోకాన్ని వీడారు. ఆయన అకాల మరణం తెలంగాణ స్వాతంత్ర్యోద్యమానికి తీరని లోటు. అయినా, ఆయన విత్తిన చైతన్య బీజాలు, ప్రజల్లో నింపిన స్వాతంత్ర్య ఆకాంక్షలు నీరాజనాలై ఈ రోజుకీ సజీవంగా ఉన్నాయి. ఖమ్మం జిల్లాలో ఆయన స్మారకాలు, ఆయన పేరిట నిర్మించిన సంస్థలు ఆయన ఔన్నత్యానికి అద్దం పడతాయి. కేశవరావు జీవితం ఒక నాయకుడు తన జీవితాన్ని సమాజ సేవకు ఎలా అంకితం చేయాలో చూపే దీపస్తంభం.

సర్దార్ జమలాపురం కేశవరావు జీవితం ఒక స్ఫూర్తి గాథ. ఆయన ధైర్యం, త్యాగం, నిస్వార్థ సేవ ఈ రోజు కూడా యువతకు ఆదర్శం. ఆయన లాంటి నాయకులు లేనట్లయితే, తెలంగాణ స్వాతంత్ర్య పోరాటం ఇంతటి ఉత్తేజాన్ని, విజయాన్ని సాధించేది కాదు. ఆయన స్మృతిని సజీవంగా ఉంచడం, ఆయన ఆశయాలను కొనసాగించడం మనందరి బాధ్యత. కేశవరావు జీవితం మనకు ఒక సందేశాన్ని ఇస్తుంది. సమాజంలో మార్పు తీసుకురావాలంటే, నిజాయతీ, సంకల్పం, ప్రజల పట్ల అంకితభావం ఉండాలి.



**డాక్టర్ కోలాహలం రామ్ కిశోర్**
**9849328496.**

# అప్రమత్తతే వినియోగ దారుల హక్కులకు రక్ష



"మహాత్మా గాంధీ జాతిపిత చెప్పినట్లు కొనుగోలుదారుడే అందరికీ మూలం ' అతని హక్కులను కాపాడడం మన బాధ్యత' ప్రతి ఏడు మార్చి 15 ప్రపంచ వినియోగధారుల హక్కుల పరిరక్షణ దినోత్సవం నిర్వహించి వినియోగ దారుల్లో చైతన్యం అవగాహన కలిగిస్తారు." ఆర్థిక వ్యవస్థలో వినియోగదారుడే సార్వభౌ మాథికారి.ఏమి ఉత్పత్తి చేయాలి? ఎలా ఉత్పత్తి చేయాలి? ఎవరికొరకు ఉత్పత్తి చేయాలి? అన్న ఆర్థిక సమస్యలకు మూలం వినియోగ దారుని కోరికలే. "అర్థశాస్త్రంలో కోరికలే ఆర్థిక కార్యకలాపాలకు మూలం" వస్తు వినిమయ వ్యవస్థలో వినియోగదారుడే రాజు. వస్తు సేవలో నాణ్యత లేకపోయినా నష్టపోయిన పరిహారాన్ని పొందవచ్చు. ఏ సమాజంలో అయితే నిరంతర జాగరూకతతో 'అప్రమత్తతతో వినియోగదారులు ఉంటారో వారి హక్కులు పరిరక్షించ బడుతాయి.

భూమిపై పుట్టిన ప్రతి వ్యక్తి నియోగదారుడే. వినియోగ దారులు ప్రపంచ మంతా విస్తరించి ఉన్నారు. ఉచిత వస్తువులను' ఆర్థిక వస్తువులను' సేవలను వినియోగిస్తూ దేశాల ఆర్థిక వ్యవస్థలు నడవడానికి ఇంధనంగా తోడ్పడుతున్నారు. కోరికలే ఆర్థిక కార్య కలాపాలకు మూలం. వినియోగ దారుల కోరికలే ఉత్పత్తి దారుల ఉత్పత్తి స్థాయిని ఉత్పాదకతకు ఉపాధి 'మార్కెటింగ్ నిర్వహణ వ్యవస్థలకు దశ దిశను నిర్దేశిస్తారు. వినియోగదారుడు ఎలాంటి రుసుము లేకుండా సరైన 'ధర తూకం' నాణ్యత 'స్వచ్ఛత కలిగిన వస్తువులను సేవలను పొందే హక్కు వినియో గదారులకు వుంటుంది. నేడు పోటీ ప్రపంచంలో అడ్వటైజ్మెంట్ల కబంధ హస్తాలలో చిక్కుకు పోయిన వినియోగ దారుడు మార్కెట్లో మోసాలకు బలై పోతున్నారు. మార్కెట్లో మోసాలు కల్తీ ఎక్కువైనాయి. చివరికి మనం తాగే పాలు నీళ్లు కూడా నాణ్యత లేకుండా పోయింది. తూకాల్లో భారీగా తేడాలు ఉంటున్నాయి.వీటిపై ప్రశ్నించిన నిలదీసిన న్యాయం జరిగడం లేదు.ఈ తరహా మోసాలని అరికట్టాలంటే వినియోదారుడు మేల్కొనాలి.

ప్రపంచవ్యాప్తంగా వినియోగదారులహక్కులకై ఉద్యమిస్తున్న " కన్స్యూమర్ ఇంటర్నేషనల్ "అనే సంస్థ 1983 మార్చ్ 15 నుండి ఈ దినోత్సవం నిర్వహిస్తుంది. ప్రపంచ వినియోగదారుల దినోత్సవం 1962 న మార్చ్ 15వతేదీ నాడు ప్రారంభమైంది. వినియోగదారుల హక్కులు గుర్తించిన అమెరికా అధ్యక్షుడు జాన్ కెన్నెడీ 1962 మార్చి 15న ప్రపంచ వినియోగ దారుల హక్కులను ప్రకటించారు. దీన్ని పురస్కరించుకొని 1983 నుంచి ప్రతి యేడాది మార్చి 15 న ప్రపంచ వినియోగ దారుల దినోత్సవం నిర్వహిస్తారు. ఏప్రిల్ 9' 1985' ఐక్యరాజ్య సమితి వినియోగదారుల హక్కులపై సాధారణ నియమావళిని రూపొందించింది. వినియోగదారునికి ఎంపిక ప్రాతినిధ్యం నాణ్యత కనీస అవసరాలు తీర్చుకోవడం నష్టపరిహారం 'చైతన్యం వినియోగ విద్య ఆరోగ్యకర వాతావరణం తదితర హక్కులు ఉన్నాయని ఈ నియమావళి పేర్కొంది. 120 దేశాలలో 250 సంస్థలతో కలిసి పనిచేస్తున్న" కన్స్యూమర్ ఇంటర్నేషనల్ వినియోగ దారుల హక్కుల పరిరక్షణ కోసం కృషి చేస్తుంది.

మన దేశంలో వినియోగ దారుల హక్కుల రక్షణకు 1986 లో రూపొందించిన చట్టం. వినియోగదారుల హక్కుల పై మాగ్నాకార్టగా పేరొందింది .ఈ చట్టం కొనుగోలు దారుల ప్రయోజనాలను కాపాడడం' వివిధ రకాల దోపిడీలు' అక్రమ వ్యాపారాల నుండి వినియోగధారుల హక్కుల రక్షణకు వ్యవస్థ వుండాలని నియమావళిని రూపొందిం చింది.డిసెంబర్ 24' 1987 నుండి దేశ వ్యాప్తంగా అమల్లోకి వచ్చింది.వివిధ స్థాయిల్లో కమిషన్ ఏర్పాటు చేశారు. జిల్లా 'రాష్ట్ర 'జాతీయ స్థాయిలో కమిషన్ ఏర్పడ్డాయి. ఫోరం స్థానంలోనే జిల్లా 'వినియోగదారుల జాతీయ 'వినియోగ దారుల కమీషన్స్ పనిచేస్తున్నాయి. ఒక వస్తువు ఏ ప్రదేశంలో కొనుగోలు చేసిన తమ చేసుకోవచ్చు . జిల్లా కమిషన్ తీర్పు బట్టి వ్యాపారి విక్రయదారుల ఆస్తి జప్తు చేసే అధికారి వుంటుంది.

వినియోగదారులు వస్తు నాణ్యతను పరిశీలించి కొనాలి.కొన్న వస్తువుల రసీదులు తప్పని సరిగా తీసుకోవాలి. అప్పుడు మాత్రమే సమస్య పరిష్కారం అవుతుంది. ఇంటర్నెట్ మార్కెట్లో జరిగే మోసాలకు తెరదించడం.ఈ మోసాల నుండి వినియోగ దారులను రక్షించడం కొత్త సవాలుగా పరిమించింది. నిరక్షరాస్యులు ఎక్కువగా ఉన్న మనదేశంలో ఆర్థిక అక్షరాస్యత 'వినియోగ విద్య'గల వారి సంఖ్య జరిగితేనే మోసాలకు అడ్డుకట్ట వేయగలము. మీడియా వినియోగదారుల హక్కుల విస్తృత ప్రచారం. జాతీయ అంతర్జాతీయ' వినియోగదాల దినోత్సవం నిర్వహించడం ద్వారా అక్రమాలకు అడ్డుకట్ట వేయడం. వినియోగ పరిజ్ఞానం ప్రచారం చేయడం. పత్రికలు సాధనాలు కరపత్రాలు' పోస్టర్ల ద్వారా ప్రచారం చేయడం 'నైతిక వ్యాపారాన్ని ప్రోత్సహించడం. వినియోదారుల వ్యాపారల మధ్య సంబంధాలను పెంచడం. వస్తు' సేవల నాణ్యత పెంచడం . సామాజిక అవినీతి అరికట్టడం. ప్రభుత్వాలను వ్యాపార వర్గాలను చైతన్యం చేయడం. వస్తు సేవల నాణ్యతను పెంచడం.వినియోగదారుల హక్కుల గురించి తెలపడం. వినియోగ మోసాల గురించి కరపత్రాలు ముదిరించి ప్రచారం చేయడం. నష్టపరిహారం చెల్లించిన కేసుల గూర్చి ప్రచారం చేయడం.

వినియోగదారుల్లో వినియోగ విద్య స్పృహ పెరగనిదే వారిని మార్కెట్ మోసాల బారి నుండి ఎవరు రక్షించలేరు. మార్కెట్లో లభించే వస్తువుల్లో ఎది అసలు? ఎది నకలు? ఎది కల్తీ ? ఎదీ స్వచ్ఛమైనది? ఎది బ్రాండెడ్? మొన్నగు అంశాలను వినియోగ విద్యలో చేర్చాలి. కేంద్ర ప్రభుత్వం నూతన విద్యావిధానంలో వినియోగ విద్యను పాఠ్యాంశంగా చేర్చాలి. కేంద్ర 'రాష్ట్ర 'స్థానిక ప్రభుత్వాలు 'పౌరసమాజం వినియోగ దారుల సంఘాలు' మహిళా' యువజన సంఘాలు' వినియోగదారుల హక్కుల పరిరక్షణ మీధ గ్రామీణ ప్రాంతాల్లో వివిధ కళా రూపాల ద్వారా అవగాహన చైతన్యం కలిగించాలి. పాఠశాల కళాశాల స్థాయిలో వినియోగదారుల క్లబ్బులను ఏర్పాటు చెయ్యాలి. వినియోగ విద్యను పాఠ్యాంశంగా చేర్చాలి. పత్రికలు' ప్రసార :ప్రచార సాధనాలు' మీడియా సోషల్ మీడియా లో వినియోగదారుల హక్కుల పరిరక్షణ గురించి ప్రచారం చెయ్యాలి. వినియోగదారుల ఫోరాలను పటిష్టం చెయ్యాలి. సైబర్ క్రైమ్ కొరకు ప్రత్యేక విభాగాలను ఏర్పాటు చేయాలి. ఆన్ లైన్ మోసాలను సత్వరమే అరికట్టాలి.


గ్రామీణ ప్రాంతాలలో నిరక్షరాస్యులు జరిగే నకిలీ 'చౌక రకపు మార్కెట్ మోసాలను అరికట్టడానికి ప్రభుత్వం అన్ని స్థాయిల్లో నిఘా వ్యవస్థను పటిష్టం చెయ్యాలి. వినియోగ దారుల మోసాలను అరికట్టి వినియోగ దారుల హక్కుల రక్షణకు కృషి చేసే వ్యక్తులకు సంస్థలకు అవార్డులు ఇచ్చి సంత్కరించాలి. నాణ్యమైన వస్తు సేవలు అందించే నీతి నిజాయితీ కలిగిన వ్యాపార వేత్తలను సంస్థలను సత్కరించి నాణ్యమైన వస్తువులు సేవలు వినియోగదారులకు సరఫరా చేసే వాతావరణం సృష్టించాలి. వినియోగ దారుల అప్రమత్తతే వినియోగదారుల హక్కుల రక్షణకు శ్రీరామ రక్ష.



**నేదునూరి కనకయ్య**
రాష్ట్ర అధ్యక్షులు తెలంగాణ ఎకానమిక్ ఫోరం
కరీంనగర్ 944245771

# హరిత హైడ్రోజన్

## భారత శక్తి భవితవ్యానికి గ్రీన్ ట్రాక్ వేస్తుందా?



దేశం పునరుత్పాదక శక్తుల వైపు అడుగులు వేస్తున్న ఈ సంక్రమణ దశలో, "జాతీయ హరిత హైడ్రోజన్ మిషన్" అనేది భారత శక్తి రంగంలో ఊహించని మార్పులకు నాంది పలుకుతుంది. జలవాయు మార్పులను ఎదుర్కొనడానికి, కార్బన్ ఉద్గారాలను తగ్గించడానికి, మరియు శాశ్వత ఇంధన భద్రతకు దారితీసే ఈ చర్య ఒక ద్రష్టవ్యమైన ముందడుగు. అయితే ఈ గమ్యానికి చేరే మార్గం ఎంత సులభం? ప్రయాణం ఎంత స్థిరంగా సాగుతోంది? అనేక అంశాలు విశ్లేషణకు ఉపక్రమిస్తున్నాయి.

2023 జనవరిలో ప్రధాని నరేంద్ర మోదీ ప్రకటించిన జాతీయ హరిత హైడ్రోజన్ మిషన్ లక్ష్యం. 2030 నాటికి 5 మిలియన్ మెట్రిక్ టన్నుల హరిత హైడ్రోజన్‌ను ఉత్పత్తి చేయడం. ఇది దేశానికి స్వచ్ఛమైన ఇంధన సాధన మాత్రమే కాక, ప్రపంచ హైడ్రోజన్ మార్కెట్లో భారతదేశం స్థానం కల్పించాల్సిన మిషన్‌గా మారింది. 125 గిగావాట్ల రిన్యూవబుల్ విద్యుత్ సామర్థ్యం ఏర్పాటునూ దీని ద్వారా సాధించాలన్నది కేంద్ర లక్ష్యం. దీని కోసం కేంద్రం రూ.19,744 కోట్ల బడ్జెట్‌ను కేటాయించింది. ఇందులో అత్యధికంగా సైట్ (ఎస్ఐజిహెచ్‌టి - స్ట్రాటజిక్ ఇంటర్వెన్షన్స్ ఫర్ గ్రీన్ హైడ్రోజన్ ట్రాన్సిషన్) ప్రోగ్రాంకు రూ.17,490 కోట్లు వెచ్చించబడతాయి. పైలట్ ప్రాజెక్టులు, పరిశోధన అభివృద్ధి, నైపుణ్యాభివృద్ధి వంటి అంశాలకు మిగతా నిధులు కేటాయించబడ్డాయి.

### రాష్ట్రాల సహకారం అవసరం:

ప్రస్తుతం ఈ మిషన్ అమలు దశలో ఉన్నా, వేగం ఆశించిన స్థాయిలో లేదన్న విమర్శలు వినిపిస్తున్నాయి. దేశవ్యాప్తంగా కొన్ని ప్రయోగాత్మక ప్రాజెక్టులు ప్రారంభమయ్యాయి. ముఖ్యంగా గుజరాత్, మహారాష్ట్ర, కర్ణాటక, ఒడిశా వంటి రాష్ట్రాలు హరిత హైడ్రోజన్ హబ్‌ల ఏర్పాటుకు ముందంజలో ఉన్నాయి. విశాఖపట్నంలో హరిత హైడ్రోజన్ ఉత్పత్తి కేంద్రం ఏర్పాటుపై ఇప్పటికే పనులు ప్రారంభమయ్యాయి. ఇది ఆంధ్రప్రదేశ్‌కు గర్వకారణం. కానీ తెలంగాణ ఈ రంగంలో ఇంకా గణనీయమైన పాత్ర పోషించలేదు. ఇది సమయస్ఫూర్తి కలిగి ముందుకెళ్లాల్సిన సందర్భం. 2025-26 బడ్జెట్లో కేంద్రం ఈ మిషన్‌కు రూ.600 కోట్లు కేటాయించింది. ఇది గత సంవత్సర కేటాయింపుతో పోలిస్తే రెండు రెట్లు అధికం. కానీ ఈ మొత్తం, ఈ మిషన్‌కి అవసరమైన వాస్తవిక వ్యయంతో పోల్చుకుంటే, సరిపడినదేనా అన్నదానిపై సందేహాలున్నాయి. ఇంకా, ఖర్చు ఆధారంగా ఇప్పటి వరకు ఎంత నిధులు ఖర్చు అయ్యాయన్న వివరాలు పూర్తిగా ప్రజల ముందు లేవు. ఈ మిషన్ అమలులో రాష్ట్రాల పాత్ర అమితమైనది. భూముల కేటాయింపు, నీటి వనరుల యాక్సెస్, పవర్ కనెక్షన్లు, పరిశ్రమల అనుమతులు, లోకల్ పొల్యూషన్ కంట్రోల్ నిబంధనలు ౹ ఇవన్నీ రాష్ట్రాల చేతిలోనే ఉన్నాయి. కేంద్రం లక్ష్యాలు ఎంత ఉన్నా, రాష్ట్రాలు సమన్వయం లేకుండా ముందుకు వెళ్లడం కష్టమే. ఈ విషయంలో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వాల మధ్య స్పష్టమైన వ్యూహాత్మక వ్యత్యాసం కనిపిస్తోంది.

### సవాళ్ళుకు పరిష్కారాలు ఇదిగో !

ఈ మిషన్ ఎదుర్కొంటున్న ప్రధాన సవాళ్లలో ముందుగా చెప్పాల్సిందేమంటే హరిత హైడ్రోజన్ ఉత్పత్తి ఖర్చు ఇప్పటికీ అధికంగా ఉంది. ప్రస్తుతం ఒక కిలో హరిత హైడ్రోజన్‌ను ఉత్పత్తి చేయడానికి సగటున రూ.250%- %300 పడుతోంది. ఇది 'గ్రే హైడ్రోజన్'తో పోల్చితే రెండింతలు. అయితే 2030 నాటికి దీన్ని రూ.100 లోపు తేలికగా ఉత్పత్తి చేయాలన్నది ప్రభుత్వ లక్ష్యం. అలానే, ఎలక్ట్రోలైజర్ తయారీ సామర్థ్యం భారత్‌లో ఇంకా తక్కువ స్థాయిలో ఉంది. ఎలక్ట్రోలైజర్‌లు తయారీలో ఆధారపడే అధునాతన సాంకేతిక పరిజ్ఞానాన్ని విదేశాలనుంచి దిగుమతి చేసుకోవాల్సిన పరిస్థితి ఉంది. ఈ విభాగంలో స్వదేశీ ఆవిష్కరణలు పెరగాలి.

ప్రభుత్వ ప్రోత్సాహకాలు, గరిష్ఠంగా ప్రైవేట్ రంగం భాగస్వామ్యం, విదేశీ పెట్టుబడుల రాకకు అనుకూలమైన విధానాలు, విద్యుత్ వినియోగ ధరల్లో ఊరట, మౌలిక సదుపాయాల ఏర్పాటు వంటివి చురుకుగా జరగాలి. ముఖ్యంగా పరిశోధన సంస్థలు, విద్యా సంస్థల భాగస్వామ్యంతో దేశీయంగా ఎలక్ట్రోలైజర్ తయారీ కేంద్రాలను అభివృద్ధి చేయడం కీలకం. అంతేకాక, హైడ్రోజన్ స్టోరేజ్, రవాణా, భద్రత ప్రమాణాలపై ఇప్పటికీ స్పష్టమైన మార్గదర్శకాలు లేకపోవడం ఒక పెద్ద లోపంగా కనిపిస్తోంది. ఇది ప్రాజెక్టుల ముందుకెళ్లడాన్ని అడ్డుకుంటోంది. దీనిపై పరిశోధనా సంస్థలు వెంటనే చొరవ తీసుకోవాలి. ఈ హరిత హైడ్రోజన్ మిషన్‌పై విమర్శలు కూడా కొంత తీవ్రంగా వినిపిస్తున్నాయి. దీన్ని మరొక "పబ్లిసిటీ డ్రైవ్"గా మార్చకుండా, ప్రామాణిక చర్యలతో, బాధ్యతాయుతమైన అమలుతో ముందుకు నడిపించాలి. లేకపోతే, ఇదీ అనేక శుద్ధవాయు కల్మషంగా మిగిలే ప్రభుత్వ ప్రకటనల కోవలో చేర్చబడే ప్రమాదం ఉంది. మొత్తానికి, హరిత హైడ్రోజన్ మిషన్ భారతదేశానికి శక్తి స్వావలంబనతో పాటు వాతావరణ న్యాయం అందించే దిశగా ఒక ప్రగతిశీల అడుగు. కానీ, ఇది కేవలం వాగ్దానాల శ్రేణిగా మిగిలిపోవాలంటే కాదు దృఢ సంకల్పంతో, వ్యూహాత్మక ప్రణాళికలతో, సమన్విత చర్యలతో దీనిని కార్యరూపం దిద్దాలి. అప్పుడే దేశం కార్బన్-రహిత భవిష్యత్తు వైపు సుస్థిరంగా పయనిస్తుంది. అందుకోసం కేంద్రం, రాష్ట్రాలు, పరిశ్రమలు - అంతా ఒక్కటై ముందుకు రావాలి.



**జనక మోహన రావు దుంగ**
ఫోన్: 8247045230




# ఆపరేషన్ సిందూరం.. ఆ"మోదం"గా ఆరంభం

కుంకుమ పువ్వుకు ఆలవాలమైన కశ్మీరులో రక్తపు బొట్టు. నుదుటన కుంకుమ బొట్టుకు విఘాతం. కుంకుమ బొట్టు అంటే సింధూరం. సిందూ నదిపై నిర్ణయంతో నోరెండబెట్టి..సింధూరాన్ని పవిత్రంగా ధరించే భరతమాత బిడ్డలైన అదే ఆడజాతి నాయకత్వంలో అంత దూరాన నక్కిన ఉగ్రమూకలపై గురిపెట్టి..పిన్ పాయింటుగా నేలమట్టం చేసిన ఆపరేషన్ సిందూర్/సింధూర్.

ఆడవారిలో కోలుకోలేని దుఃఖానికి కారకులైన ఉన్మాద సమూహాలకు ఆడవారే ముందుండి ముగింపు పలికే పదునైన ప్రక్రియ. ఎంతటి భారతీయతో కదా. సుమారు అయిదున్నర దశాబ్దాలకు 1971 తర్వాత మళ్లీ ఇప్పుడు దాయాది దేశ భూభాగంలో భారత శక్తిని లోకం చూసింది.

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ స్వయంగా చేసిన ఆపరేషన్ సిందూర్ నామకరణానికి ఎంతటి జెస్టిఫికేషన్. అఖండ భారతావని పక్షాన పెట్టిన పేరుకు మరెంతటి సార్థకత. బొట్టు బొట్టున భారతీయత. యావత్ మెజారిటీ ప్రపంచం ఆ"మోదం" తెలిపిన తెగువ. పోయిన 15 రోజుల గంభీరత ఒక్క వేకువన వెల్లువ.

ఆపరేషన్ సిందూర్...ఆ నామకరణంలోని అంతరార్థం ఆకాశమంత. నిగూఢమైన భావాల కలబోత. వ్యక్తీకరణకు అందని ఎన్నో ఎన్నెన్నో భావోద్వేగాల జత. విజయ గర్వానికి ప్రతీక. అణువణువునా అప్రమత్తతకు ప్రేరణ. మొత్తంగా ఆ పేరులో సహా తీరులోనూ భారతీయత ఎంతంటే అంత. సిందూరం అంటే సింధూర తిలకం, కుంకుమ, ఎరుపు రంగు సంప్రదాయాలకు చిహ్నంగా వివాహితులు నుదుటన ధరించే బొట్టు (తిలకం). అందాల కశ్మీరం కుంకుమ పువ్వునకు ప్రసిద్ధం. అఖండ భారత జమ్మూ కశ్మీర్ ప్రకృతిని చూస్తోన్న అమాయక పర్యాటకులపై ముష్కరులకు కన్ను కుట్టింది. అలజడి, అశాంతి, అభద్రత, అస్థిరత వంటి అవాంఛనీయతల సవాలు విసిరింది. గత ఏప్రిల్ 22న ఆ ఉన్మాదుల దురాగతం ప్రతి గుండెనూ బరువెక్కించింది. భార్యకు భర్తను శాశ్వతంగా దూరం చేసిందా మతిలేని మూక.

జీవన తొలి, మలి దాంపత్య జీవితాన్ని కల్లోలం చేసింది. విచక్షణ ఎరుగని తుపాకీ తూటాలతో పారించిన ఆ ఎర్రని నెత్తురులో ఆడవారి సింధూరాన్ని కలిపేసింది. పైగా మోదీకి చెప్పుకోమందా బరితెగించిన టెర్రరిజం. మోదీ సహా యావత్ భారత దేశం తగిన గుణపాఠం చెబుతోంది. గడిచిన పక్షం రోజుల గాంభీర్యత ఒక్కొక్కటిగా కార్యరూపం దాల్చుతోంది. ఉన్మాద మస్తిష్కాలకు నెలవైన పా(కి)పిస్థాన్ వైపు సింధు జలాల నిలిపివేత వంటి పూనికలతోపాటు తీవ్రవాద అడ్డాలను కకావికలం చేస్తోంది. ఏ ఆడవారి మాంగళ్యాలకు ముప్పు తెచ్చారో అదే ఆడజాతి సారథ్యాన ముష్కర స్థావరాలను భారత సైన్యం తుక్కుతుక్కు చేసింది. చరిత్ర పరంగా గడిచిన 4 యుద్ధాల్లో మన దేశానిదే తిరుగులేని విజయం. కానీ, ఉగ్రవాదం ఉనికి సజీవం. యుద్ధమైనా, దౌత్య మార్గమైనా మరేదైనా ఈసారి కూడా మనదే విజయం. కానీ ఈసారి ఆ విజయంతోపాటూ టెర్రరిజాన్ని సమూలంగా నశింపజేయడమూ కావాలి. పిడికిలి బిగించిన మన ఐక్యత భారతదేశ సార్వభౌమత్వానికి ఇలాగే కలకాలం విజయదరహాస సంకేతమవ్వాలి.

**ఇల్లెందుల దుర్గాప్రసాద్**
సీనియర్ ఫ్రీలాన్స్ జర్నలిస్టు, హైదరాబాద్, 9440850384



## సింధూరానికి వీర వందనం

సింధూర రేఖ రక్తసాక్షిగా వెలిగింది,
ధీరుల నడకకు భూదేవి పులకించింది.
సరిహద్దు గాలి పటాకుల్లా మోగింది,
వీరుల ఊపిరే దేశ గీతంగా మారింది.

అమ్మ కడుపు కన్నీటి తడిగా మారినా..
ఆ వీరుని నడక ఒక్క అడుగు తగ్గలేదు.
తండ్రి ఆశల పూదోట ముసురు పడినా...
తల్లి తొలి ముద్దు త్యాగమై నిలిచే...జైహిందని.

నల్ల చీకటిలో దీపాలై వెలిగిన వీరులు,
వారి నీడలో ఓ వెలుగు చూసింది దేశం.
జీవితాన్ని పణంగా పెట్టి నిలిచిన ధైర్యం,
ఆ ధైర్యంలో జాతీయ గీతమై పులకించింది
దేశం.

ఒక్క జెండా కోసం శ్వాసను ధర్మంగా చేసారు,
వారిని చూసి గగనమే గర్వంతో వంగింది.
కన్నీటి వెనుక జ్వాలగా రగిలిన ఆ శక్తి,
పరాక్రమమై మన దేశానికి కవచంలా నిలిచింది.

చలికి చెమట,
మృతికి ఎదురుగా చిరునవ్వు,
అన్నీ వదిలి, దేశ జెండాను పట్టిన త్యాగధనులు,
పోరాడినది ఓ సరిహద్దు కోసం కాదు,
దేశ భవిష్యత్తు కోసం.

సింధూరమై మురిసిన భువిపై,
ఒక్కో క్షణం ధైర్యానికే సాక్ష్యం.
వీరుల రక్తంతో రాసిన చరిత్రలా..
ప్రతి గుండెలో సజీవమై ఉండే..
ఆపరేషన్ సింధూరానికి.. వీర వందనం.



**ననుబోలు రాజశేఖర్**
హెచ్.ఓ.డి - అసోసియేట్ ప్రొఫెసర్,
ఎన్.ఎస్.ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్,
శ్రీ వాసవి ఇంజనీరింగ్ కళాశాల,
తాడేపల్లిగూడెం, పశ్చిమగోదావరి జిల్లా,

## అసలైన పథం

నగరం అందాల పోటీలతో కులుకనున్నది
అకాల వర్షాలతో రాష్ట్రం కుములుతున్నది
అందకత్తెలు సౌందర్యరాశులను
కురిపించనున్నారు
కర్షకులు, తమ ధాన్యరాశులు తడిసి
విలపిస్తున్నరు

ఆర్థికంగా రాష్ట్ర ఖజానా కాళి అని ప్రవచనాలు
విదేశీ అందాల తారామణులకు కోట్ల ఖర్చులు
మార్కెట్లలో ధాన్యం కొనేవారు లేక
కర్షకుల,గుండే నెర్రెలు
రైతుల సతీమణుల కన్నీళ్ళపై లేదు కనికరం

అప్పులు తీర్చే దారి లేక ప్రజలకు ఉరి తాళ్లు

వారి ఓట్లతో గెలిచిన,
నాయకుల కేళీ విలాసాలు
జనం కుయ్యో, మొర్రో అని అరచిన
పలకరించని ప్రభులు
బెదిరింపులు, అదిరింపులతో పార్టీ
మీటింగులు

కోరికలు కోరవద్దని హెచ్చరికలు
ఎన్నికల ముందు వంగి దండాలు
ఉద్యోగులను, సేవకులుగా చులకన చూపులు
గెలిచిన తదుపరి నియంతృత్వ పోకడలు

సంక్షేమ పథకాల గతి ఏంటని
హూంకరింపులు
ప్రజల వద్దకు వెళ్లి బాగోగులపైన ప్రశ్న
జవాబులు

ఆకర్షణీయమైన, పథకాలు ప్రకటించి
మీనమేషాలు
ప్రతిపక్షంపై సిగ్గులేని బూతు పదాలు

పేరుకే మనది ప్రజాస్వామ్య దేశం
నిరసనలు తెలపటానికి లేదట అవకాశం
పాలనను ప్రశ్నిస్తే అవుతుంది నేరం
అధితులకు పట్టాలట బ్రహ్మ రథం

ఉద్యోఘసంగాల అల్టిమేటం
జెడిసి తల పట్టుకున్నది రాష్ట్రం
ప్రగల్బాలతో ఊరేగిన వైనం
భవిత చూపనుంది అసలైన పథం

**నమిలకొండ నాగేశ్వర్ రావు**
8688553470 మేడ్చల్

## ఇంటికి దీపం..!!

ఆ నవ్వులే
ఇంటిల్లిపాదికి వరాల జల్లులు
ఆ చూపులే
ఆప్యాయతకు మమకారానికి
చిరు చిరు దివ్వెలు

ఆ పలుకులే
సత్యానికి చక్కని గమనానికి
మంచి ఆదర్శాలు

ఆ నడకలే
నడతకు మేటి నడవడికకు
స్ఫూర్తిదాయకాలు
ఆ సహనమే

కష్టనష్టాలకు సుఖదుఃఖాలకు
తులాభారాలు
ఆ నుదుట బొట్టు
పచ్చదనానికి కమ్మని
కాపురానికి
తరగని సౌభాగ్యానికి
ఎనలేని ఆశిస్సులు

సిరి సంపదలకు
జీవన సౌందర్యానికి
భవ బంధాల మేళవింపుకు
దీర్ఘాయుష్షుకు
ఇంటికి ఇల్లాలే కదా దీపం

**- నరెద్దుల రాజారెడ్డి**
సెల్ : 9666016636

# 8న హైడ్రా పోలీసు స్టేషన్ ప్రారంభం

- హైడ్రా కార్యాలయం బుద్ధభవన్ పక్కనే..
- హైడ్రా కార్యకలాపాలకు మరింత బలం
- ఆక్రమణదారులను సరైన ఆధారాలతో జైలుకు పంపడమే లక్ష్యం
- ఎస్‌హెచ్‌వోగా ఏసీపీ తిరుమల్




**హైదరాబాద్, మే 07:** ఆక్రమణదారులపై ఉక్కుపాదం మోపుతున్న హైడ్రాకు ఇప్పుడు పోలీసు స్టేషన్ తోడయ్యింది. హైడ్రా కార్యాలయం బుద్ధభవన్ పక్కనే హైడ్రా పోలీసు స్టేషన్ ఏర్పాటయ్యింది. ముఖ్యమంత్రి శ్రీ రేవంత్‌రెడ్డిగారు గురువారం ప్రారంభిస్తున్నారు. డిజాస్టర్, ఫైర్ విభాగాల మాదిరే సొంతంగా పోలీసు స్టేషన్ తోడవ్వడంతో హైడ్రా కార్యకలాపాలకు మరింత బలం సమకూరనుంది. ఈ పోలీసు స్టేషన్‌కు ఎస్‌హెచ్‌వోగా ఏసీపీ పి. తిరుమల్ నియమితులయ్యారు. ఆరుగురు ఇన్‌స్పెక్టర్లు, 12 మంది ఎస్ ఐలు, 30 మంది కానిస్టేబుల్స్ ప్రస్తుతానికి ఈ పోలీసు స్టేషన్‌కు సమకూరనున్నారు. జీ ప్లస్ 2గా నిర్మాణమైన ఈ పోలీసు స్టేషన్‌లో 10500ల చదరపు అడుగుల విస్తీర్ణం అందుబాటులోకి వచ్చింది.

**హైడ్రా పోలీసు స్టేషన్‌లోనే విచారణ..**
ప్రభుత్వ భూములు, ప్రజావసరాలకు ఉద్దేశించిన స్థలాలు, పార్కులు, రహదారులు, చెరువులు, నాలాలను ఆక్రమించిన వారిపై హైడ్రా పోలీసు స్టేషన్ క్రిమినల్ కేసులు నమోదు చేసి విచారణ చేపడుతుంది. ఈ పోలీసు స్టేషన్‌కు సమకూరిన అధికారాల మేరకు కేసులు నమోదు చేసి వారిని అరెస్టు కూడా చేస్తుంది. అలాగే చెరువులు, నాలాలు, ప్రభుత్వ స్థలాలలో మట్టి పోసిన వారిపై కూడా కేసులు బుక్ చేస్తుంది. మట్టిని తరలించే వాహన దారులపైనే కాకుండా.. మట్టిని తరలించేందుకు ఉద్దేశించిన కాంట్రాక్టు కుదుర్చుకున్న వ్యక్తితో పాటు.. ఆ మట్టి ఏ నిర్మాణ సంస్థకు చెందినదో తెలుసుకుని వారిపైన కూడా హైడ్రా పోలీసు స్టేషన్ కేసులు నమోదు చేస్తుంది. చెరువుల్లోకి మురుగునీరును నేరుగా వదిలిన వారిపైనా కేసులు నమోదు చేసి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటుంది.

**సూత్రదారులెవరో తేల్చనుంది..**
ప్రభుత్వ స్థలాల్లో ఆక్రమణల వెనుక ఉన్న సూత్రదారులు ఎవరో హైడ్రా పోలీసు స్టేషన్ తేల్చనుంది. పేదవాళ్ల రూపంలో గుడిసెలు వేయించి.. తర్వాత కాజేసే బడా వ్యక్తుల భరతం పడుతుంది. నకిలీ పత్రాలు సృష్టించి లే ఔట్లను మాయం చేసిన వారిని, ప్రభుత్వ భూములను కాజేయాలనుకునేవారి గుర్తించి వారిపై క్రిమినల్ కేసులు పెట్టి అరెస్టు చేస్తుంది. వాల్టా యాక్టు, ఫైర్ చట్టాల ఉలంఘనులను నేరుగా పోలీసు స్టేషన్‌కు తీసుకు వచ్చి విచారించి శిక్షలు అమలు చేస్తుంది. లే ఔట్లలో రహదారులను, ప్రజావసరాలకు ఉద్దేశించిన స్థలాలను కాజేసేవారిపై కఠిన చర్యలు తీసుకుంటుంది. అనుమతి లేని ప్రకటనల హోర్డింగుల యజమానులను నియంత్రిస్తుంది. ఇసుక అక్రమ రవాణాను అడ్డుకుంటుంది. అక్రమ కట్టడాలను గుర్తించి చర్యలు తీసుకుంటుంది.

**సామాన్యులకు అండగా ఉంటుంది..**
లే ఔట్లలో కొన్ని ప్లాట్లు కొని.. పక్కన ఉన్న వారి ప్లాట్లు కలిపేసుకుని పాత లే ఔట్లను చెరపట్టిన వారిపై హైడ్రా పోలీసు స్టేషన్ కఠినంగా వ్యవహరిస్తుంది. లే ఔట్‌లో రహదారులు, పార్కులతో పాటు.. సామాన్యుల ప్లాట్లను కాజేసిన వారిని విచారించి న్యాయం జరిగేలా చూస్తుంది. ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదుల మేరకు క్షేత్రస్థాయిలో పరిస్థితిని తెలుసుకుని.. బాధ్యులపై హైడ్రా చర్యలు తీసుకుంటుంది. హైడ్రా ఇప్పటికే వందల ఎకరాల భూములను, పలు చెరువులు, పార్కులు, నాలాలను కాపాడింది. ఆయా ఆక్రమణలకు సంబంధించి వేర్వేరు పోలీసు స్టేషన్లలో 50కి పైగా కేసులు విచారణలో ఉన్నాయి. ఇప్పుడా కేసులన్నిటిని హైడ్రా పోలీసు స్టేషన్‌కు బదిలీ అవుతాయి. సమస్య మూలాల్లోకి వెళ్లి ఆక్రమణదారులను సరైన ఆధారాలతో జైలుకు పంపడమే లక్ష్యంగా హైడ్రా పోలీసు స్టేషన్ పని చేస్తుంది.

# దేశ ప్రజల సంరక్షణ బాధ్యత ప్రతి ఒక్కరిది

## సైనికుల సాహసానికి సెల్యూట్ : రాష్ట్ర ఐటీ మంత్రి శ్రీధర్ బాబు



**రంగారెడ్డి/ షాద్ నగర్ (జనంసాక్షి) :** భారతదేశ ప్రజల సంరక్షణ, బాధ్యత ప్రతి ఒక్కరిదని దేశ సరిహద్దుల్లో సాహసం చేస్తున్న మన సైనికులకు సెల్యూట్ అని రాష్ట్ర ఐటీశాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు స్పష్టం చేశారు. బుధవారం నందిగామ మండలంలో నాట్కో సౌజన్యంతో సుమారు 5 కోట్ల రూపాయల వ్యయంతో తాటి గడ్డతండ సంఘీగూడ నందిగామ గ్రామాలలో నిర్మించిన అంగన్వాడి కేంద్రాలను మంత్రి శ్రీధర్ బాబు ఎమ్మెల్యే వీర్లపల్లిపల్లి శంకర్ తో కలిసి ప్రారంభించారు. అనంతరం మేకగూడలో కొత్తగా నిర్మించిన గ్రామపంచాయతీ భవనాన్ని ప్రారంభించారు ఈసందర్భంగా మంత్రి మాట్లాడుతూ చదువులను ప్రోత్సహిస్తూనే వైద్యానికి పెద్దపీట వేసిన నాట్కో సేవలు అభినందనీయ మన్నారు యుద్ధ సమయంలోదేశ సమగ్రతను కాపాడాల్సిన బాధ్యత అందరిపై ఉండాలని సైన్యం చేస్తున్న చర్యలకు రాష్ట్ర ప్రజలతో పాటు కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందన్నారు దేశాన్ని కాపాడే ప్రయత్నంలో సైన్యం చేస్తున్న సాహసం చరిత్రలో మిగిలిపోతుందన్నారు దేశ సంరక్షణలో కాంగ్రెస్ అధినేత రాహుల్ గాంధీతో పాటు తాము వెన్నంటే ఉంటామని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ ప్రతిమసింగ్, నాట్కో ట్రస్ట్ ప్రతినిధులు లక్ష్మీనారాయణ సత్యనారాయణ సాంబశివరావు ప్రసాద్ తహసిల్దార్ రాజేశ్వర్ ఎంపీడీవో సుమతి మాజీ ఎంపీటీసీ రాజు నాయక్, మాజీ ఎంపీపీ శివశంకర్ గౌడ్, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు జంగా నరసింహులు,కొమ్ము కృష్ణ, దేపల్లె కుమార్ గౌడ్, చంద్రపాల్ రెడ్డి, మాజీ సర్పంచులు పాండురంగ రెడ్డి, జేటావత్ రాజు నాయక్, కాంగ్రెస్ నేతలు జిల్లెల్ల రామ్ రెడ్డి, పి రఘు, పర్వతాలు, సుక్య నాయక్,బండారి రాజు తదితరులున్నారు.

## శంషాబాద్ నుంచి ఎయిర్ ఇండియా విమాన సర్వీసులు నిలిపివేత

**శంషాబాద్, మే 7 (జనంసాక్షి) :** ఇండియా పాకిస్తాన్ యుద్ధ నేపథ్యంలో ఎయిర్ ఇండియా కంపెనీ బుధవారం నుండి శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయం నుంచి జమ్మూ, శ్రీనగర్, లేహ్, జోద్పూర్, అమృత్సర్, భుజ్, జాంనగర్, చండీగఢ్, రాజ్కోట్ ప్రాంతాలకు తమ విమాన సర్వీసులను నిలిపివేస్తున్నట్లు ఎయిర్ ఇండియా ట్విట్టర్ పోస్ట్లలో తెలిపింది. అమృత్సర్ నుండి విదేశాలకు వెళ్లే రెండు అంతర్జాతీయ విమానాలను ఢిల్లీ కి అధికారులు మార్చారు. ప్రస్తుత నేపథ్యంలో యుద్ధమేఘాల పరిస్థితుల్లో ఇలాంటి నిర్ణయాలు తీసుకున్నట్టు ప్రయాణికులకు జరుగుతున్న అసౌకర్యానికి చింతిస్తున్నట్లు ఎయిర్ ఇండియా తెలిపింది.



## సామాన్యులకు అందుబాటులో ప్రైవేటు పాఠశాలలు ఫీజులను నిర్ణయించాలి

### ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి

**తుర్కయంజాల్ మే 7 (జనం సాక్షి) :** సామాన్యులకు అందుబాటులో ప్రైవేటు పాఠశాలలు ఫీజులను నిర్ణయించాలని ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి అన్నారు. బుధవారం తుర్కయాంజాల్ మున్సిపాలిటీ పరిధిలోని మన్నెగూడలో శాంతినికేతన్ ఇంటర్నేషనల్ స్కూల్ భూమి పూజ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లాభార్జన లేకుండా విద్యార్థులకు విద్యాబోధన చేయాలని సూచించారు. ఈ కార్యక్రమం లో రాష్ట్ర రోడ్డు డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మల్ రెడ్డి రాంరెడ్డి, పాఠశాల చైర్మన్ పి.పురుషోత్తమ రావు, వైస్ చైర్మన్ జి.నాగేశ్వర్ రెడ్డి, మున్సిపాలిటీ కమిషనర్ అమరేందర్ రెడ్డి, మున్సిపాల్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, గుండ్లపల్లి ధనరాజ్ గౌడ్,కోశిక ఐలయ్య, మర్రి మహేందర్ రెడ్డి, యాదగిరి, నాయకులు కుంట గోపాల్ రెడ్డి, నారని శేఖర్ గౌడ్, సామ భీంరెడ్డి, పన్నాల మధుసూదన్ రెడ్డి, గోదాసు భద్రయ్య, పాఠశాల యాజమాన్యం పాల్గొన్నారు.

## డంపింగ్ యార్డ్‌లో లిఫ్ట్ ప్రమాదం ముగ్గురు కార్మికులు మృతి



**జవహర్‌నగర్, ఏప్రిల్ 7 (జనంసాక్షి) :** జవహర్‌నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని డంపింగ్ యార్డ్‌లో ఏర్పాటు చేసిన పవర్ ప్లాంటూ ఫేస్-2 చిమ్నీలో జరిగిన ఘోర ప్రమాదం ముగ్గురు కార్మికుల ప్రాణాలను బలితీసుకుంది. ఉదయం 11 గంటల సమయంలో చిమ్నీలో పనులు కొనసాగుతున్న సమయంలో పనిచేస్తున్న లిఫ్ట్ అకస్మాత్తుగా తెగిపోవడంతో కార్మికులు కింద పడిపోయారు. ఈ ప్రమాదంలో ఉత్తరప్రదేశ్‌కు చెందిన కార్మికులు సురేష్ సర్కార్ (21), ప్రకాష్ మండల్ (24), అమిత్ రాయ్ (20) తీవ్రంగా గాయపడ్డారు. వెంటనే వారిని ఈసీఎల్ పరిధిలోని శ్రీకర్ హాస్పటల్‌కు తరలించినా చికిత్స పొందుతూ ముగ్గురు మరణించారు. ప్రమాదంపై పోలీసులు స్పందించి మృతుల బంధువుల నుండి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి. దర్యాప్తు చేస్తున్నామన్నారు.

# తిరుమల హిల్స్ ప్రభుత్వ భూమిని కాపాడాలని హైడ్రా కమిషనర్‌కు వినతి పత్రం

- హైడ్రా కమిషనర్ ఆదేశాలతో హైడ్రా సీనియర్ ఇన్స్పెక్టర్ రాజశేఖర్ పనులను నిలిపివేయించారు



**రాజేంద్రనగర్, మే 7 (జనంసాక్షి) :** మణికొండ తిరుమల హిల్స్ కాలనీకి సంబంధించిన ప్రభుత్వ స్థలంను కాపాడాలని ఆల్ కాలనీస్, ఫెడరేషన్ అధ్యక్షుడు వంశీ, తిరుమల హిల్స్ కాలనీ అధ్యక్షుడు అవినాష్ లు హైడ్రా కమిషనర్ రంగనాథ్‌ను కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మణికొండ మున్సిపాలిటీ పుప్పాలగూడ పరిధిలోని తిరుమల హిల్స్ కాలనీ సర్వే నెంబర్ 87,119 కాలనీకి సంబంధించిన 6024 చదరపు గజాల ప్రభుత్వ 1994 సం.లో పంచాయతికి గిఫ్టు డిడ్ ఇచ్చారని ఆ తర్వాత కొందరు కబ్జాదారులు మా స్థలం అంటూ ఖాళీ స్థలంలో నిర్మాణాలు చేపడుతు న్నారని దీనిని అడ్డుకోవాలని కాలనీ ఉపాధ్యక్షుడు భరత్ కుమార్ యాదవ్, ప్రధాన కార్యదర్శులు శ్రీనివాసరావు, రంగాచార్యులు కమిషనర్ రంగనాథ్కు వివరించారు. వెంటనే స్పందించిన కమిషనర్ అద్రస్ సీనియర్ ఇన్స్పెక్టర్ రాజశేఖర్కు స్థలం కాపాడాలని ఆదేశాలు జారీ చేయడంతో బుధవారం ఖాళీ స్థలంను పరిశీలించిన అతను అక్కడ నిర్మాణాలు ప్రారంభిస్తు న్న వారిని ఈ స్థలం కోర్టు వివాదంలో ఉందని ఇలాంటి నిర్మాణాలు చేపట్టవద్దని హైడ్రా ఇన్స్పెక్టర్ రాజశేఖర్ హెచ్చరించడంతో తోక ముడిచారు.

# బోడుప్పల్ కార్పొరేషన్ ప్రధాన రహదారులకు మహర్దశ

- మాజీ మేయర్ తోటకూర అజయ్యాదవ్ చొరవతో హెచ్ఎండిఏ 33 కోట్ల నిధుల విడుదల
- త్వరలో పనులను ప్రారంభించేందుకు సన్నాహాలు





**బోడుప్పల్, జనంసాక్షి :** బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ను కలిపే ప్రధాన రహదారులను విస్తరించి పూర్తి స్థాయిలో అభివృద్ధి చేసేందుకు అధికారులు ప్రణాళికలు సిద్ధం చేశారు. మాజీ మేయర్ తోటకూర అజయ్య యాదవ్ ప్రత్యేకచొరవతో బోడుప్పల్లో రోడ్ల అభివృద్ధికోసం హెచ్ఎండిఏ నుంచి సుమారు 33 కోట్ల రూపాయల నిధులను విడుదల చేశారు. అందులో భాగంగా బుధవారం ఉదయం మాజీ మేయర్ తోటకూర అజయ్యాదవ్, మున్సిపల్ కమీషనర్ ఏ. శైలజ,మున్సిపల్ డీఈఈ చిరంజీవి, హెచ్ఎండిఏ ఈఈ శ్రీనివాస్. ఏఈ విశ్వతేజలు బోడుప్పల్ను కలిపే ప్రధాన రహదారులైన బోడుప్పల్ -చిలుకా నగర్, బోడుప్పల్ చెంగిచర్ల, బోడుప్పల్ మల్లాపురం రహదారులను క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. శరవేగంతో బోడుప్పల్ కార్పొరేషన్ పరిధిలో కొత్తగా కాలనీలు, జనాభా సంఖ్య పెరుగుతుండటంతో ప్రధాన రహదారుల విస్తరణతో పాటు, అభివృద్ధిచేయాల్సిన అవసరం ఏర్పడింది. కార్పొరేషన్ పరిధిలో ప్రధాన రహదారుల అభివృద్ధిపై అప్పటి కార్పొరేషన్ మేయర్ తోటకూర అజయ్యాదవ్ పలుమార్లు బోడుప్పల్ కార్పొరేషన్ పరిధిలో రోడ్ల విస్తరణ, అభివృద్ధి చేయాల్సిన అంశంపై హెచ్ఎండిఏ అధికారులతో చర్చించి అందుకు అవసరమైన విధులను మంజూరు చేయాలని అభ్యర్థించారు. ప్రస్తుత పరిస్థితులను బట్టి బోడుప్పల్ కార్పొరేషన్ను కలిపే చిలుకానగర్, చెంగిచర్ల, మల్లాపురం ప్రధాన రహదారులన్నిటిని వంద ఫీట్ల వెడల్పు వరకు అభివృద్ధి చేయాలని అధికారులు నిర్ణయించారు.

ప్రధాన రహదారులపై రాకపోకలకు ఎలాంటి ఇబ్బందులు ఏర్పడకుండా రోడ్ల మధ్య సెంటర్ మీడియన్ను ఏర్పాటుచేసేందుకు ప్రణాళికను సిద్ధం చేశారు. బోడుప్పల్ కార్పొరేషన్ ప్రధాన రహదారులకు అవసరమైన నిధులను హెచ్ఎండిఏ సమకూర్చుతుండటంతో పనులను త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులు ప్రత్యేక శ్రద్ధవహిస్తున్నారు. బోడుప్పల్ కార్పొరేషన్ ప్రధాన రహదారుల అభివృద్ధికి విడుదలయిన 33 కోట్ల రూపాయల నిధులలో వరంగల్లు జాతీయ రహదారి నుంచి బోడుప్పల్ అంబేద్కర్ విగ్రహం వరకు ఉన్న ప్రధాన రహదారి విస్తరణ. బిటిరోడ్డు అభివృద్ధికి 4 కోట్ల 70 లక్షలు. బోడుప్పల్ మున్సిపల్ కార్యాలయం నుంచి చెంగిచర్ల చింతల చెరువు వరకు ఉన్న రహదారి విస్తరణ, బిటి రోడ్డు నిర్మాణం కోసం 14 కోట్ల 60 లక్షలు. బోడుప్పల్ అంబేద్కర్ విగ్రహం నుంచి చిలుకానగర్ వరకు రహదారి విస్తరణ, బిటి రోడ్డు నిర్మాణం కోసం 10 కోట్ల 45 లక్షలు. బోడుప్పల్ మల్లికార్జున స్వామి దేవాలయం నుంచి మల్లాపురం వరకు రహదారి విస్తరణ, బిటి రోడ్డు నిర్మాణం కోసం 4 కోట్ల 70 లక్షల రూపాయల నిధులు కేటాయించారు. బోడుప్పల్ కార్పొరేషన్ అభివృద్ధి కోసం మాజీ మేయర్ తోటకూర ఆజయ్యాదవ్ తీసుకున్న ప్రత్యేక చొరవను స్థానిక ప్రజలు అభినందిస్తున్నారు. ఈ కార్యక్ర మంలో మాజీ కార్పొరేటర్లు కొత్త చందర్ గౌడ్ ,బింగి జంగయ్య యాదవ్ , కిరణ్ కుమార్ రెడ్డి,చీరాల నరసింహ,సుమన్ నాయక్ లతో నాయకులు పులకండ్ల జంగా రెడ్డిలు పాల్గొన్నారు.

## గౌలిపుర స్లాటర్ హౌస్ త్వరలో పున:ప్రారంభిస్తాం

### - జిహెచ్ఎంసి కమిషనర్ ఆర్ వి కర్ణన్



**హైదరాబాద్ సిటీ, మే 07(జనంసాక్షి):** సంతోష్ నగర్ సర్కిల్ గౌలిపుర మేకల మండి (స్లాటర్ హౌస్) త్వరలో పున:ప్రారంభించడం జరుగుతుందని జిహెచ్ఎంసి కమిషనర్ ఆర్ వి కర్ణన్ అన్నారు. బుధవారం ఉదయం గౌలిపుర స్లాటర్ హౌస్ భవనం ఆయన పరిశీలించారు. గౌలిపుర మేకల మండి గతంలో జిహెచ్ఎంసి ఆధ్వర్యంలో బాగా నడిచిందని, కాలనీకి చెందిన ఒక వ్యక్తి కోర్టుకు వెళ్లడంతో నిలిచిపోయిందని అప్పటి నుండి స్లాటర్ హౌస్ పనిచేయకపోవడంతో ఆధారపడిన కుటుంబాలు ఇబ్బందులు పడ్డారని, కోర్టు తీర్పు ఇచ్చి చాలా రోజులు అవుతున్నందున యంత్రాలు, మరమ్మత్తులు ఇంకా కొన్ని సౌకర్యాలు ఏర్పాటు చేయాలని కమ్యూనిటీ పెద్దలు ఈ సందర్భంగా కమిషనర్ ను కోరారు. బిల్డింగ్, యంత్రాల మరమ్మత్తులు, నీరు ఇతర వసతులు ఏర్పాటు చేసి త్వరలోనే పునః ప్రారంభించడం జరుగుతుందని కమ్యూనిటీ పెద్దలకు కమిషనర్ వివరించారు. ప్రాజెక్ట్ ఇంజనీర్ కు ప్రతిపాదనలు తయారు చేయాలని కమిషనర్ ఆదేశించారు.కమిషనర్ వెంట హెల్త్ అడిషనల్ కమీషనర్ పంకజ, జోనల్ కమీషనర్ వెంకన్న, జోనల్ ఎస్ఈ మహేశ్వర్ రెడ్డి, ప్రాజెక్టు ఎస్ ఈ శ్రీలక్ష్మి, సంతోష్ నగర్ డిప్యూటీ కమీషనర్ మంగతాయారు, గౌలిపుర కార్పొరేటర్ భాగ్యలక్ష్మి, చీఫ్ వెటర్నరీ అధికారి అబ్దుల్ వకీల్ తదితరులు పాల్గొన్నారు.




## సైబరాబాద్ కమిషనరేట్ పరిధిలో విజయవంతంగా మాక్ డ్రిల్

**శేరిలింగంపల్లి, మే 7 (జనంసాక్షి) :** సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని పలు పోలీస్ స్టేషన్లకు సంబంధించిన ప్రాంతాలలో బుధవారం పోలీస్ అధికారులు మాక్ డ్రిల్ కార్యక్రమాన్ని చేపట్టారు. కేంద్ర ప్రభుత్వం పిలుపుమేరకు రాష్ట్ర పోలీసు ఉన్నతాధికారులు ఇచ్చిన ఆదేశాల మేరకు ఈ మాక్ డ్రిల్ కార్యక్రమాన్ని చేపట్టినట్లు ఆయా పోలీస్ స్టేషన్ల ఇన్స్పెక్టర్లు వివరించారు. ఇందులో భాగంగా చందానగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో నిర్వహించిన మాక్ డ్రిల్ కార్యక్రమాన్ని సాయంత్రం ముంబై జాతీయ రహదారిపై అపర్ణ నియో మాల్ సమీపంలో చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని చందానగర్ స్టేషన్ హౌస్ ఆఫీసర్ స్వీయ పర్యవేక్షణలో ఎస్సైలు, ఇతర పోలీసు అధికారులతో కలిసి నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ 1971 సంవత్సరం తర్వాత భారతదేశంలో యుద్ధ వాతావరణం ఏర్పడలేదని, దేశం కూడా ఎప్పుడు యుద్ధాన్ని చేపట్టిన దాఖలాలు లేవన్నారు. ప్రస్తుత ప్రజలకు యుద్ధ వాతావరణం తెలియజెప్పడంతోపాటు అట్టి సమయంలో తీసుకోవలసిన జాగ్రత్తలు, వ్యవహరించాల్సిన తీరుతెన్నులను మాక్ డ్రిల్ కార్యక్రమం ద్వారా వివరించి అవగాహన కల్పించడం జరిగిందన్నారు.

**లింగంపల్లి రైల్వే స్టేషన్ ఆవరణలో...**
శేరిలింగంపల్లి డివిజన్ పరిధి లింగంపల్లి రైల్వే స్టేషన్ సమీపంలో బుధవారం లింగంపల్లి రైల్వే ప్రొటెక్షన్ ఫోర్స్ అధికారులు మాక్ డ్రిల్ కార్యక్రమాన్ని నిర్వహించారు. సాయంత్రం నాలుగు గంటలకు నిర్వహించిన ఈ కార్యక్రమం ద్వారా ఎక్కడైనా యుద్ధం జరుగుతున్నప్పుడు ఏర్పడే పరిస్థితులు, ప్రధానంగా ప్రజలు ఎదుర్కొనే సమస్యలను కళ్ళకు కట్టినట్టు వివరించడంతోపాటు దాడులు జరుగుతున్న సమయంలో వ్యవహరించాల్సిన విధివిధానాలను ప్రజలకు అవగాహన కల్పించడం జరిగిందని ఆర్పిఎఫ్ అధికారులు తెలియజేశారు. 54 సంవత్సరాలుగా భారతీయ ప్రజలు ప్రశాంత వాతావరణంలో జీవిస్తున్నారని, అకస్మాత్తుగా యుద్ధమేఘాలు కమ్ముకున్నప్పుడు ఎలాంటి వాతావరణ పరిస్థితులు ఎదురవుతాయో ప్రజలు తెలుసుకోవాల్సిన అవసరం కూడా ఉందని వారు వివరించారు. ఈ కార్యక్రమంలో పోలీసు అధికారులతో పాటు స్థానిక యువత, ప్రయాణికులు తదితరులు స్వచ్ఛందంగా పాల్గొన్నారు.

# ఎస్సీల సంక్షేమం కోసం రూ.232 కోట్లు

- అంబేద్కర్ ఒక వ్యక్తి కాదు శక్తి
- అస్పృశ్యత అసమానతలపై రాజీ లేని లేని పోరాటం
- తెలంగాణ రాష్ట్ర శాసన సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్





**వికారాబాద్ జిల్లా బ్యూరో మే 7 (జనం సాక్షి) :** దేశంలోని కోట్లాది మంది దళిత, గిరిజన, బహుజనులు తలేత్తుకుని బ్రతుకుతున్నారంటే ఆ దైర్యం పేరే డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అని శాసనసభ సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ అన్నారు.బుధవారం వికారాబాద్ పట్టణ కేంద్రంలోని ఎనికేపల్లి కూడలిలో చేవెళ్ల పార్లమెంటు సభ్యులు కొండ విశ్వేశ్వర్ రెడ్డి, ప్రభుత్వ చీఫ్ విప్ మహేందర రెడ్డి, జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, జిల్లా ఎస్పీ నారాయణ రెడ్డి, శాసన సభ్యులు .రామ్మోహన్ రెడ్డి, బి.మనోహర్ రెడ్డి, కాలే యాదయ్యలతో కలిసి భారత రత్న, రాజ్యాంగ రూపకర్త డాక్టర్ బీంరావ్ అంబేద్కర్ 12 అడుగుల భారీ విగ్రహాన్ని శాసనసభ సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ ఆవిష్కరణ చేశారు.ఈ సందర్భంగా సభను ఉద్దేశించి సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ మాట్లాడుతూ... .అంబేద్కర్ ఒక చరిత్ర కాదు నేటి వాస్తవానికి ప్రతీక అన్నారు. విద్యా, ఉద్యోగాలుదళిత, గిరిజన, బడుగు బలహీన వర్గాల ఆత్మ బంధువు భారతరత్న డాక్టర్ భీంరావు అంబెద్కర్ అన్నారు. వికారాబాద్ పట్టణ ముఖద్వారం ఎన్నేపల్లి చౌరస్తాలో బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేయడం ద్వారా మన వికారాబాద్ కు ఒక గౌరవం లభించిందని ఆయన పేర్కొన్నారు.

విద్యా, ఉద్యోగాలు, రాజకీయ, సామాజిక రంగాలలో తమ వాటాను పొందుతూ, ప్రజాప్రతినిధులు అవుతున్నామంటే అంటే దానికి కారణం అంబేద్కర్ అని పేర్కొన్నారు. తాను పడిన కష్టాలు, తాను అనుభవించిన బాధలను భవిష్యత్తులో తన జాతి పడకూడదని అంబేద్కర్ రిజర్వేషన్లు అనే బ్రహ్మాస్త్రాన్ని మనకు ఇచ్చారని స్పీకర్ తెలిపారు.అంబేద్కర్ సన్మార్గాన్ని చూపించారని, అట్టి దారిలో నడిచి మనం ఉన్నత స్థానాలను అందుకోవాలని స్పీకర్ సూచించారు. దళిత, గిరిజన, బీసీ బిడ్డలకు సంబంధించిన సంక్షేమ హాస్టల్ లో గతంలో ఎప్పుడూ లేని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 200 శాతం కాస్మొటిక్, 40 శాతం మెస్ చార్జీలను పెంచిందని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు.రాష్ట్రంలోని ప్రతి నియోజకవర్గంలో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ ఏర్పాటు చేయడం జరుగుతుందని దీనితో పేద దళిత, గిరిజన, బీసీ వర్గాల పిల్లలకు న్యాయం జరుగుతుందని ఆయన చెప్పారు.రాజ్యాంగం కింద మనం ఎలా స్వేచ్ఛగా బతుకున్నామో, బాబా సాహెబ్ అంబెద్కర్ కల్పించిన రిజర్వేషన్లతో మనం ఎలా లబ్ధి పొందుతున్నామో భవిష్యత్తు తరాలకు కూడా తెలియాల్సిన అవసరం ఎంతైనా ఉందని స్పీకర్ తెలిపారు.అంబేద్కర్ పోరాట స్ఫూర్తితో నేటి యువత తమ జీవిత లక్ష్యాలను సాదించి ఉన్నత స్థానాలకు ఎదగాలని స్పీకర్ ఆకాంక్షించారుఅంబేద్కర్ ఈ దేశ దళిత, గిరిజన, బడుగు బలహీన వర్గాలకు ఒక కాగడా లాగా వెలుగును పంచుతున్నారని, ఆ వెలుగులో మనం విజయం అనే గమ్యాన్ని అందుకోవాలని అప్పుడే అంబేద్కర్ నిజమైన నివాళులర్పించిన వారమవుతామని స్పీకర్ పేర్కొన్నారు.చేవెళ్ల పార్లమెంట్ సభ్యులు కొండా విశ్వేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ... దేశానికి దిక్సూచి చూపిన మహానుభావుడు బాబా సాహెబ్ అంబేద్కర్ అన్నారు. అన్ని రంగాల్లో ప్రావిణ్యం కలిగి ఉండడం వల్లనే దేశ భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని రాజ్యాంగ రచనకు ఆయన సేవలు తీసుకోవడం జరిగిందనీ తెలిపారు.ప్రభుత్వ చీఫ్ విప్ పి.మహేందర్ రెడ్డి మాట్లాడుతూ. బాబా సాహెబ్ అంబేద్కర్ ను యువత స్ఫూర్తిగా తీసుకొని, వారి ఆశయాలకు అనుగుణంగా నడుచుకోవాలన్నారు.మహనీయుల విగ్రహాలను స్థాపించుకుంటున్నామంటే వారి యొక్క త్యాగం, సేవలను ముందు తరాలు తెలుసుకునేందుకు అని ఆయన అన్నారు. మహనీయుల కన్న కళలను నిజం చేయవలసిన అవసరం ఎంతైనా ఉందని ఆయన పేర్కొన్నారు.ఉస్మానియా యూనివర్శిటీ ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ ఖాసీంలి మాట్లాడుతూ. సమాజంలోని అసమానతలను రూపుమాపేందుకు తన జీవితకాలం పోరాడిన మహా వ్యక్తి బాబాసాహెబ్ అంబేద్కర్ అన్నారు. అంబేద్కర్ వారసులుగా తమ జీవిత శైలిని మార్చుకుంటూ హక్కుల కోసం పోరాడాలని ఆయన పిలుపునిచ్చారు. దేశ భవిష్యత్తు బాగుండాలనే వారి ఆకాంక్షను నెరవేర్చాల్సిన బాధ్యత మన అందరిపై ఉందని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు.బాబా సాహెబ్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహ ప్రతిష్టాపన అనంతరం ఏపూరి సోమన్న బృందం ఆలపించిన సామాజిక స్పృహ, ఓటు హక్కు, అక్షరమే ఆయుధంగా మలుచుకొని ఆశయ సాధనకు ముందుకు వెళ్లాలి అనే పాటలు ఆహుతులను ఎంతగానో ఆకర్షించాయి.ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే ఆనంద్, ఆర్థిక కమిటీ సభ్యులు రమేష్ మహారాజ్, డిసిసిబి డైరెక్టర్ కిషన్ నాయక్, ఆర్టిఏ మెంబర్ జాఫర్, దిశ కమిటీ సభ్యులు వడ్ల నందు, విగ్రహ ఆవిష్కరణ కమిటీ సభ్యులు, స్థానిక వివిధ రాజకీయ పార్టీల నాయకులు, దళిత సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

# ప్రభుత్వం ఖర్చు చేసే ప్రతి రూపాయి ప్రజలకు చేరాలి

## సంగారెడ్డి జిల్లా ప్రజల అభివృద్ధి లక్ష్యం : జహీరాబాద్ ఎంపీ సురేష్ కుమార్ శెట్కర్

## అధికారులు ప్రభుత్వ పథకాలను విజయవంతం చేయాలని సూచన

**సంగారెడ్డి ప్రతినిధి, మే 7 (జనంసాక్షి) :** జిల్లా ప్రజలు అన్ని రంగాలలో అభివృద్ధి చెందటమే తమ లక్ష్యమని జహీరాబాద్ ఎంపీ సురేష్ కుమార్ శెట్కర్ అన్నారు. బుధవారం ఎంపీ సురేష్ శెట్కర్ అధ్యక్షతన జిల్లాలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాల పురోగతిపై సమీక్షించేందుకు జిల్లా అభివృద్ధి సమన్వయ మరియు పర్యవేక్షణ కమిటీ సమావేశం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో నిర్వహించారు. ఈ సమావేశానికి సహ అధ్యక్షులుగా మెదక్ ఎంపీ రఘునందన్ రావు, ముఖ్య అతిథులుగా, ఎమ్మెల్సీలు అంజిరెడ్డి ,మల్క కొమురయ్య, టీజీఐఐ చైర్మన్ నిర్మలా జగ్గారెడ్డి, జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు హాజరయ్యారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న పలు సంక్షేమ పథకాలపై ఈ సమావేశంలో సమీక్షించారు. ముఖ్యంగా గ్రామీణాభివృద్ధి, పేదల సంక్షేమం, విద్యా, ఆరోగ్య రంగాల్లో జరుగుతున్న పనులపై చర్చ జరిగింది. అధికారులచే సమర్పించబడిన వివరాల ఆధారంగా, సమస్యాత్మక అంశాలు గుర్తించబడి వాటి పరిష్కారానికి తగిన సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఎంపీ రఘునందన్ రావు మాట్లాడుతూ జిల్లాలో అసంపూర్తిగా ఉన్న 165 నేషనల్ హైవే పనులు వెంటనే పూర్తి చేసేలా నేషనల్ హైవే అథారిటీస్ అధికారులు కన్సల్టెంట్లు, కాంట్రాక్టర్లు చర్యలు తీసుకోవాలని వచ్చే సమావేశానికి నేషనల్ హైవే అధికారులు హాజరు అయ్యేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. జిల్లాలోని పటాన్చెరువు జహీరాబాద్ నేషనల్ హైవేలో మల్కాపూర్ వద్ద, నాందేడ్ అకోలా రహదారిలో సుల్తాన్పూర్ వద్ద సంపూర్తిగా ఉన్న పనులు అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. జిల్లాలో విద్య, వైద్య ,గృహ,ఆరోగ్య శాఖల అధికారులను జిల్లాలో జరుగుతున్న ఆయా శాఖల పనుల వివరాలను అడిగి





తెలుసుకున్నారు. పటాన్చెరువు నియోజకవర్గ పరిధిలోని కిష్టారెడ్డిపేటలో ప్రభుత్వ పాఠశాలను నూతనంగా నిర్మించడం కోసం ఉన్న భవనాన్ని కూల్చివేశారని భవన నిర్మాణం పనులు చేపట్టకపోవడంతో విద్యార్థులు చెట్లకింద చదువుకోవాల్సిన పరిస్థితి నెలకొందన్నారు వెంటనే పాఠశాల భవనం నిర్మించేలా విద్యాశాఖ అధికారులు ,జిల్లా కలెక్టర్ చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలో చెరువులు కుంటలలో మత్స్యశాఖ ద్వారా చేపల పెంపకానికి అవసరమైన చేప పిల్లల్ని జిల్లాలోని ఉత్పత్తి అయ్యేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. జిల్లాలో గల క్రీడా మైదానాల పనితీరును క్రీడా అధికారులను అడిగి తెలుసుకున్నారు. క్రీడాపథకాల అమలులో పారదర్శకత, సమర్థత, వేగం పెంచాలని ఎంపీ సురేష్ శెట్కర్ అధికారులను ఆదేశించారు. జిల్లా.ప్రజల అభివృద్ధే లక్ష్యంగా. ప్రభుత్వం ఖర్చు చేస్తున్న ప్రతి రూపాయి ప్రజలకు అందేలా చూడాల్సిన బాధ్యత అధికారులకు ఉందన్నారు. అన్ని శాఖలు అధికారులు సమన్వయంతో పనిచేసి ప్రభుత్వ పథకాలు జిల్లాలో విజయవంతంగా అమలు చేయాలని సూచించారు. టీజీఐఐ చైర్మన్ నిర్మలా జగ్గారెడ్డి మాట్లాడుతూ జిల్లాలో అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపడుతున్నట్లు ప్రజలకు ఏ అవసరాలు ఉన్న ప్రభుత్వాలు తీరుస్తున్నట్లు ఆమె వివరించారు. సంక్షేమ పథకాలు నిజమైన లబ్ధిదారులకే చేరాలని అప్పుడే ప్రభుత్వ లక్ష్యం నెరవేరుతుందని తెలియజేశారు. జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు మాట్లాడుతూ నాయకులు అధికారుల సమన్వయంతో ప్రజా సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు చేరవేస్తున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో తీసుకున్న నిర్ణయాలు తక్షణం అమలు చేయాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ చంద్రశేఖర్, పిడిడిఆర్‌డిఏ జ్యోతి, దిశ కమిటీ సభ్యులు జిల్లా అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# కాసులిస్తేనే కామ్‌గా..!



## కార్యదర్శులే కల్పతరువుగా ఓ ఉన్నతాధికారి వసూళ్లు

- రెగ్యులర్ అయిన సెక్రటరీలకు వేధింపులు
- పైసలు తీసుకుని పనిచేయండంటూ హుకుం
- అధికారి డ్రైవర్ ఫోన్ పేలోకి డబ్బులు ట్రాన్స్‌ఫర్

సంగారెడ్డి జిల్లా మునిపల్లి ఎంపీడీవో కార్యాలయంలో వసూళ్ల పర్వానికి అడ్డూఅదుపు లేకుండా పోతోందని ఆరోపణలు వినిపిస్తున్నాయి. మునిపల్లి మండల పరిషత్ అభివృద్ధి అధికారి (ఎంపిడిఓ) హరి నందన్ రావు మండలంలోని గ్రామాల్లో ఏదో పేరుతో నిత్యం తనిఖీ చేస్తుంటారని, గ్రామల్లో తనిఖీ చేసే దాంట్లోనే అసలైన మర్మం దాగి ఉందని ఆరోపణలు ఉన్నాయి. మండలంలో ప్రతి గ్రామంలో ఏదో ఓ పని పేరుతో గ్రామాలను తనిఖీ చేసేవరకు అంతా బాగుంది. దాని అనంతరమే తిరిగి వెళ్లే ముందు అసలు విషయం వెలుగులోకి వస్తుందని, ఎంపీడీఓ గ్రామం తనిఖీ చేసి పోయేటప్పుడు సంబంధిత అధికారి పంచాయతీ కార్యదర్శులు ఎంపీడీవో డ్రైవర్ ఫోన్ పే, గూగుల్ పేలో డబ్బులు పంపించాల్సిందే. లేదంటే సంబంధిత పంచాయతీ కార్యదర్శికి ఇబ్బందులు తప్పవు..!

సంగారెడ్డి ప్రతినిధి, మే 07 (జనంసాక్షి)



**తనకు కావాల్సింది తనక**

ఎవరైనా డబ్బులు పంపించడం నిర్లక్ష్యం వహిస్తే సంబంధిత పంచాయతీ కార్యదర్శి సంగతి ఇక అంతే సంగతి. మునిపల్లి ఎంపీడీవో గ్రామాలకు తనిఖీకి వస్తున్నట్లు సంబంధిత కార్యదర్శులకు సమాచారం తెలిస్తే చాలు వారు డబ్బులు సిద్ధం చేసుకోవాల్సిందే. అందులో భాగంగానే మండలంలోని ఓ గ్రామ పంచాయతీ కార్యదర్శి మునిపల్లి ఎంపిడిఓకు అనుకూలంగా పనులు చేయడం లేదని అక్కసుతో ఆ పంచాయతీ కార్యదర్శిని మునిపల్లి మండలం నుంచి రాయి కోడ్ మండలానికి బదిలీ చేశారని సదరు పంచాయతీ కార్యదర్శి ఆవేదన వ్యక్తం చేసినట్లు తెలుస్తోంది. అలాగే ఆగస్టు నెలలో నలుగురు పంచాయతీ కార్యదర్శుల ఉద్యోగాలు పర్మినెంట్ కాగా విధుల్లో వారి నడవడిక గురించి సమాచారం ఇవ్వడానికి ఒక్కో పంచాయతీ కార్యదర్శిల నుండి పెద్ద మొత్తంలో డబ్బులు వసూలు చేసినట్లు కొంతమంది పంచాయతీ కార్యదర్శులు తమ సన్నిహితులతో బాధపడుతూ చెప్పినట్లు సమాచారం.

**వాహనానికి పెట్రోల్ సైతం ఫ్రీనేనా..?**

మునిపల్లి మండల పరిషత్ అధికారి నిత్యం తిరుగుతున్న వాహనంలో పెట్రోల్ సైతం ఎవరో ఒకరు కొట్టించాల్సిందే. లేదంటే ఆ కార్యదర్శి ఇబ్బందులు పడక తప్పదు. మునిపల్లి ఎంపీడీవో వాహనానికి మండలంలోని బుదేరా చౌరస్తాలోని ఓ పెట్రోల్ బంకులో నిత్యం పెట్రోల్ వేయించుకుంటాడు. పెట్రోల్ కు సంబంధించి బిల్లు మాత్రం మండలంలోని ఓ గ్రామానికి చెందిన పంచాయతీ కార్యదర్శి బిల్లు చెల్లిస్తారు. గత రెండు మూడు నెలల నుంచి పెట్రోల్ బంకులో బిల్లు చెల్లించకపోవడంతో సంబంధిత పెట్రోల్ బంకు వాళ్ళు ఎంపీడీవో వాహనానికి పెట్రోల్ వెయ్యడం లేదు. దీంతో ప్రతి నెల బిల్లు చెల్లించే పంచాయితీ కార్యదర్శి గత రెండు, మూడు నెలల నుంచి బిల్లులు చెల్లించకపోవడంతో ఎంపీడీవో బిల్లు చెలించని పంచాయతీ కార్యదర్శి పై కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్నట్లు వినికిడి.

**చర్యలపై ఎందుకింత నిర్లక్ష్యం..?**

అక్రమాలకు పాల్పడుతూ విధుల్లో నిర్లక్ష్యం వహిస్తున్న మునిపల్లి ఎంపిడిఓపై జిల్లా కలెక్టర్, జిల్లా అధికారులు చర్యలు తీసుకోవడంలో ఎందుకు అంత నిర్లక్ష్యం వహిస్తున్నారో అర్థం కావడం లేదని మండలంలోని ఆయా గ్రామాల ప్రజలు చర్చించుకుంటున్నారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన రాజీవ్ యువ వికాస్ పథకం ద్వారా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ సబ్సిడీ రుణాలకోసం దరఖాస్తు చేసుకున్నవారు లోన్లు మంజూరు చేయడానికి ఇప్పటి నుంచే ఎంపీడీవోను ప్రసన్నం చేసుకుంటున్నట్లు మండల ప్రజలు చెబుతున్నారు.

**ఆ ట్రాన్స్‌ఫర్స్‌తో నాకు సంబంధం లేదు :**


**హరి నందన్ రావు, ఎంపీడీవో**



పంచాయతీ కార్యదర్శుల దగ్గర నేను డబ్బులు తీసుకోలేదు. తన డ్రైవర్ ఫోన్ పే ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్‌కు తనకు ఎలాంటి సంబంధం లేదు. పంచాయతీ కార్యదర్శిని బదిలీ చేసింది నేను కాదు. పర్మినెంట్ అయినా కార్యదర్శుల వద్ద డబ్బులు తీసుకున్నానన్నది వాస్తవం కాదు. కారులో పెట్రోల్ తన డబ్బులతోనే పోయించుకున్న ప్రతినెలా పంచాయతీ కార్యదర్శులు పెట్రోల్ డబ్బులు కడుతున్నారన్నది అసత్య ప్రచారం. తనపై లేనిపోనీ ఆరోపణలు చేసి బదనాం చేయాలని చూస్తున్నారు.

# విధి నిర్వహణలో విద్యుత్ సిబ్బంది భద్రత పరికరాలు ఉపయోగించాలి

## విద్యుత్ వరంగల్ ఎస్ఈ గౌతమ్ రెడ్డి



**చెన్నారావుపేట, మే 7 (జనం సాక్షి):** విధి నిర్వహణలో విద్యుత్ సిబ్బంది విద్యుత్ భద్రత పరికరాలను తప్పకుండా వినియోగించాలని విద్యుత్ వరంగల్ ఎస్ఈ గౌతమ్ రెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని జయముకి ఇంజనీరింగ్ కళాశాలలో నర్సంపేట డివిజన్ పరిధిలో విద్యుత్ శాఖ సిబ్బందితో విద్యుత్ భద్రత వారోత్సవాలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. విద్యుత్‌ను పునరుద్ధరించే క్రమంలో పనులు నిర్వహించేటప్పుడు సిబ్బంది తగు జాగ్రత్తలు పాటించాలన్నారు. విద్యుత్ భద్రత పరికరాలతో విద్యుత్ పునరుద్ధరణ పనులను చేపట్టాలని సూచించారు. అలాగే గ్రామాలలోని విద్యుత్ వినియోగదారులందరికి విద్యుత్ భద్రతపై అవగాహన కల్పించాలని కోరారు. అనంతరం విద్యుత్ భద్రతకు సంబంధించిన అంశాలపై పలు సూచనలు సలహాలు ఇచ్చారు. అనంతరం విద్యుత్ భద్రతా వారోత్సవాలకు సంబంధించిన వాల్ పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ సేఫ్టీ ఆఫీసర్ వరంగల్ టెక్నికల్ డిఈ ఆనందం, నర్సంపేట డిఈ తిరుపతి, ఆచార్య, నర్సంపేట డివిజన్ పరిధిలోని ఏడిఈలు, ఏఈలు, సబ్ ఇంజనీర్స్ తో పాటు విద్యుత్ సిబ్బంది, పాల్గొన్నారు.

# ఇసుక సరఫరా కోసం స్థానిక వనరులను గుర్తించాలి

## అధికారులకు మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ఆదేశం

**మెదక్ జిల్లా బ్యూరో, మే 7 (జనంసాక్షి) :** ఇందిరమ్మ గృహాలకు ఉచితంగా ఇసుక సరఫరా చేసే విషయంలో స్థానిక వనరులను గుర్తించే ప్రక్రియ వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అధికారుల ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్ కార్యాలయ వీడియో సమావేశ హాల్ నందు ఇందిరమ్మ గృహ నిర్మాణ లబ్ధిదారులకు ఉచితంగా ఇసుక సరఫరా చేయడంపై జిల్లాస్థాయి ఇసుక కమిటీ సమావేశం హౌసింగ్, మైనింగ్, ఇరిగేషన్, గ్రౌండ్ వాటర్ ,రెవిన్యూ అధికారులతో కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఇందిరమ్మ గృహ నిర్మాణాలకు ఉచితంగా ఇసుక సరఫరా చేయాలని ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా ముందుకు పోవాలన్నారు. జిల్లాలో 1, లక్ష 74 వేల క్యూబిక్ మీటర్లు ఇందిరమ్మ ఇండ్లకు ఇసుక అవసరం ఉంటుందని స్థానిక వనరుల ద్వారా ఇసుక సరఫరాకు గ్రౌండ్ వాటర్, రెవెన్యూ మైన్స్ శాఖల సమన్వయం ద్వారా జాయింట్ సర్వే నిర్వహించాలన్నారు . ఇసుక రీచ్ లు మన జిల్లాలో లేనందున స్థానిక వనరుల ట్రీమ్స్ నుండి గుర్తించి లబ్ధిదారుని ఇంటి దగ్గరే ఇసుక సరఫరా చేయాల్సిన అవసరం ఉందన్నారు. మంజీరా నది ఇసుక గురించి ఇరిగేషన్ అధికారులు అడిగి తెలుసుకున్నారు. తాసిల్దార్ లందరూ జీవో ఎంఎస్ నెంబర్-03 ప్రభుత్వ నిబంధనలను చదవాలన్నారు. స్థానిక వనరుల ద్వారా ఇసుక సరఫరా చేసే విషయంలో తాసిల్దార్లు ఇందిరమ్మ గృహ నిర్మాణాలకు ఎన్ని క్యూబిక్ మీటర్లు అవసరం ఉంటుందో దాని వరకే అనుమతి మంజూరు చేయాలన్నారు. ఇసుక లోడింగ్ అన్లోడింగ్ రవాణా చార్జీలు విషయంలో ప్రణాళిక



బద్ధంగా వ్యవహరించాలన్నారు. వర్షాకాలం రాకముందే ఇందిరమ్మ ఇండ్లు వాల్స్ వరకు పూర్తి అవ్వాలని చెప్పారు. అనంతరం నూతన గ్రామపంచాయతీలు సెగ్రిగేషన్ షేడ్స్ న్యూ గ్రామపంచాయతీ బిల్డింగ్స్ భూమిని గుర్తించే విషయంలో తాసిల్దార్లు ప్రణాళిక బద్ధంగా చర్యలు చేపట్టాలన్నారు. సెగ్రిగేషన్ షేడ్స్ గుర్తించేటప్పుడు నిబంధనలు పాటిస్తూ దారి తప్పనిసరిగా ఉండాలని 05,06 గుంటల భూమి అవసరం ఉంటుందన్నారు. జూన్ 2 నుండి జిల్లాలో ప్రతి మండలంలో రెవెన్యూ సదస్సులు నిర్వహణపై ఆర్డీవోలకు తాసిల్దార్లకు కలెక్టర్ పలు సూచనలు సలహాలు అందించారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి అదనపు కలెక్టర్ భుజంగరావు, హౌసింగ్ పీడీ మాణిక్యం, ఆర్డీవోలు, మెదక్ రమాదేవి, తూఫ్రాన్ జై చంద్రారెడ్డి, నర్సాపూర్ మహిపాల్ రెడ్డి, మైనింగ్ అసిస్టెంట్ జువాలజిస్ట్, మధు కుమార్, ఆర్ ఐ లక్ష్మీనారాయణ, సంబంధిత తాసిల్దారులు, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

# ఉగ్రమూకలపై సైన్యం చర్యలకు సెల్యూట్

## మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి



**వనపర్తి, మే07 (జనంసాక్షి):** అమాయకులను కాల్చిచంపిన ఉగ్ర మూకలపై భారత సైన్యం చేపట్టిన చర్యలకు సెల్యూట్ చేస్తున్నట్లు మాజీ వ్యవసాయ శాఖా మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి వెల్లడించారు బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. భారతీయులందరం ఏకమై ఐక్యత చాటాల్సిన సందర్భం ఇదని అన్నారు. తీవ్రవాద శిబిరాలు తుద ముట్టించాలని,ఇందుకోసం భారతీయులందరు ఏకం కావాల్సిన అవసరం ఆసన్నమైందన్నారు. ఆపరేషన్ సింధూర్ తో ఉగ్రవాద మూకల నిర్మూలన కార్యక్రమం విజయవంతం కావాలని కోరారు. దేశమంతా మీ వెనక నడుస్తుందని నిరంజన్ రెడ్డి భారత సైన్యానికి సందేశాన్ని పంపించారు.

# ధాన్యాన్ని ప్రభుత్వ సెంటర్లలోనే అమ్మాలి



**చారకొండ, మే 7 (జనంసాక్షి)** రాష్ట్ర ప్రభుత్వం ప్రాథమిక సహకార సంఘం ద్వారా కొనుగోలు చేస్తున్న వరి ధాన్య కొనుగోలు కేంద్రాలు చారకొండ, జూపల్లిలో బుధవారం జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ కుమార్ వరి ధాన్యాన్ని పరిశీలిం చారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ కుమార్ మాట్లాడుతూ రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన ధాన్యాన్ని దళారులకు విక్రయించొద్దన్నారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన వరి ధాన్య కొనుగోలు కేంద్రాల్లో విక్రయిస్తే రైతులకు మద్దతు ధర ఉంటుంది అన్నారు. వరి ధాన్యం కొనుగోలు విషయంలో ఎలాంటి అక్రమాలకు పాల్పడకుండా రైతుల వద్ద వరి ధాన్యం కొనుగోలు చేయాలని అధికారులకు సూచించారు. ప్రభుత్వ నిబంధనలు ప్రకారం రైతులకు నష్టం లేకుండా కొనుగోలు చేయాలన్నారు. మండలంలో 83 మంది వద్ద 285 మెట్రిక్ టన్నుల వరి ధాన్యం కొనుగోలు చేసినట్లు అధికారులు కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. జిల్లా కలెక్టర్ వెంట చారకొండ తాసిల్దార్ అద్దంకి సునీత, ఆర్ఐ భరత్ గౌడ్ , సింగిల్ విండో సిబ్బంది భీమయ్య గౌడ్, రైతులు పాల్గొన్నారు.

# ఫాంహౌస్ పాలన కాదు ఇది ప్రజా పాలన

## మతి భ్రమించి మాట్లాడుతున్న కేటీఆర్

## వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి

**వనపర్తి బ్యూరో మే 07 (జనంసాక్షి) :** ఫామ్ హౌస్ పాలన కాదని, ఇది ప్రజా పాలన అని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి అన్నారు. కేటీఆర్ మాటలకు స్పందిస్తూ సీఎం ఎనుముల రేవంత్ రెడ్డి పై నిరాధార ఆరోపణలు చేస్తూ మతి భ్రమించినట్లుగా మాట్లాడితే ఊరుకునేది లేదన్నారు. తండ్రి చాటు బిడ్డ గా రాజకీయాల్లోకి వచ్చి పదేళ్లు అవినీతి అధికారం,అనుభవించిన నువ్వా మా సీఎం గురించి మాట్లాడేదన్నారు. తెలంగాణ అమరవీరుల త్యాగాల చితిమంటల మీద పదేళ్ల పాటు రాష్ట్రాన్ని దోచుకుంది నువ్వు, మీ నాన్న కెసిఆర్ కాదా అని ప్రశ్నించారు. పదేళ్ల పాటు రాజభోగాలు అనుభవించి తెలంగాణ ప్రజలకు చిప్ప మిగిల్చింది మీరు కదా, తెలంగాణను ఎలా దోచుకున్నరన్న దాని గురించే కదా మా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్ర ప్రజలకు , ఉద్యోగులు చెప్పారని,వారికి వాస్తవ పరిస్థితిని వివరించారని తెలిపారు. పదేళ్లలో ప్రభుత్వ ఉద్యోగులను ఎంత హీనంగా చూశారో అందరికీ తెలుసునని,నీ హయం లో ఏ నాడైన మొదటి తేదీన ప్రభుత్వ ఉద్యోగులు జీతాలు తీసుకున్నారా,ఒక్క రోజైనా వాళ్లను పిలిచి మాట్లాడారా,ఉద్యోగుల పైన ప్రేమ ఉంటే 8వేల కోట్ల రూపాయల బకాయిలు ఎందుకు పెట్టి పోయారన్నారు. ఉద్యోగుల రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఇవ్వ చేతకాక వాళ్ల పదవీ విరమణ వయసు ను 61 ఏళ్లకు పెంచారని,ఆర్టీసీ కార్మికులపై కేటీఆర్ తెగ ప్రేమ చూపిస్తున్నారు. 2019 లో ఏకంగా 52 రోజుల పాటు ఆర్టీసీ కార్మికులు సమ్మె చేసినా పట్టించుకో ని నియంతలు మీరు,మీ ప్రభుత్వ వైఖరి వల్ల ఖమ్మంలో ఆర్టీసీ డ్రైవర్ శ్రీనివాస్ రెడ్డి పట్టపగలు పెట్రోల్ పోసుకొని తగలపెట్టుకుని ఆత్మహత్య చేసుకున్నాడని గుర్తు చేశారు. దాదాపు 40 మంది ఆర్టీసీ కార్మికులు,చనిపోయినాఆ నాడు మీరు పట్టించుకోలేదని,మీరు ప్రభుత్వ ఉద్యోగులపైన ప్రేమ చూపించడం అంటే హత్య చేసినోడే సంతాపం తెలిపినట్లుందని విమర్శించారు. ముఖ్యమంత్రి రాష్ట్ర ఉద్యోగులకు ఆర్థిక పరిస్థితి గురించి, మీరు చేసిన అప్పుల గురించి వివరించారు. ఆర్థికంగా క్లిష్ట పరిస్థితి



ఉన్నప్పటికీ ఇప్పటికే మీరు పెండింగ్ పెట్టిన మూడు డీఏ ల్లో ఒకటి ఇచ్చామన్నారు. వచ్చే నెలల నుంచి పెండింగ్ బకాయిలు విడతల వారీగా విడుదల చేయబోతున్నామని,రాష్ట్ర ఆదాయం పెంచి ప్రతి ఉద్యోగి కి న్యాయం చేస్తామన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పైన కేటీఆర్ వ్యక్తిగత విమర్శలు చేసి పైశాచిక ఆనందాన్ని పొందుతున్నారని,బట్టకాల్చి మీదేసి కేటీఆర్ శాడిస్ట్ లా ఆనందపడుతున్నాడన్నారు. నోరు ఉంది కదా అని నోటికొచ్చిన ఆరోపణలు చేయడం కాదు నిరూపించు, కాగితాలు బయట పెట్టన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 42 సార్లు ఢిల్లీ వెళ్లారని, ఇంకా వెళ్తారన్నారు. ఆయన రహస్యంగా వెళ్లలేదని,శంషాబాద్ ఎయిర్ పోర్ట్ నుంచి బహిరంగంగానే ఢిల్లీ వెళ్లారన్నారు. నీ చెల్లి కవిత లాగా రహస్యంగా ఢిల్లీ వెళ్ల లేదని, నీ లాగా దుబాయ్ వెళ్లలేదన్నారు. 2016 లో మీ కెసిఆర్ చైనా, సింగపూర్ ఎలా వెళ్లారో నీకు తెలియదా అని ప్రశ్నించారు. హైదరాబాద్ నుంచి స్పెషల్ ఫ్లైట్ వేసుకుని తానా తందానా బ్యాచ్ తో సింగపూర్, చైనా వెళ్లారని,2014 నుంచి 2022 వరకు ప్రతి యేడాది సరాసరి 14 సార్లు కేసీఆర్ ఢిల్లీ వెళ్లారన్నారు. 2022,2023 లో కేసీఆర్ ఏకంగా 21 సార్లు ఢిల్లీ లేదా ఇతర రాష్ట్రాలకు వెళ్లారు. వెళ్లిన ప్రతిసారి ప్రత్యేక విమానాలు ఉపయోగించారని,పదేళ్లలో 8 లక్షల కోట్ల అప్పు ఎందుకు చేశావో ముందు తెలంగాణ ప్రజలకు సమాధానం చెప్పమని సూటిగా ప్రశ్నించారు. ఫామ్ హౌస్ , గెస్ట్ హౌస్ లు, విల్లాలు ఎలా వచ్చాయో కేటీఆర్ చెప్పాలని, నిరాధార ఆరోపణలు చేసి ప్రజలను మభ్య పెట్టాలనుకున్న తెలంగాణ ప్రజలు నిన్ను నమ్మరన్నారు.

# తలసేమియా బాధితులపై ప్రత్యేక శ్రద్ధ అవసరం

## ఎంపీ రఘురామ రెడ్డి

## తలసేమియా, సికిల్ సెల్ సొసైటీ (టిఎస్ సీఎస్) ఆధ్వర్యంలో అవగాహన





**ఖమ్మం, 07 మే (జనంసాక్షి) :** ప్రపంచ తలసేమియా దినోత్సవం సందర్భంగా, తలసేమియా, సికిల్ సెల్ సొసైటీ (టిఎస్ సీఎస్) ఖమ్మంలో అవగాహన, సన్మాన కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించింది. కార్యక్రమంలో 15 మంది పిల్లలకు వారి ధైర్యం, విజయాలకు గుర్తింపుగా ఎక్సలెన్సీ అవార్డులు అందజేశారు. స్వచ్ఛంద రక్తదాన శిబిరాల సమన్వయకర్తలందరినీ వారి అంకితభావ సేవలను గుర్తించి సన్మానించారు. 250 మందికి పైగా రోగులు, వారి కుటుంబ సభ్యులు, వైద్యులు, స్వచ్ఛంద సంస్థలు, తదితరులు పాల్గొన్నారు. ఎంపీ రఘురామ రెడ్డి మాట్లాడుతూ.. “తలసేమియా బాధితులపై ప్రత్యేక శ్రద్ధ అవసరం. ఈ వ్యాధిపై అవగాహన పెంచడం, నిర్మూలన కోసం కృషి చేస్తాం. ఈ సమస్యను పార్లమెంటులో కూడా లేవనెత్తుతాం. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ వద్ద ఈ సమస్యను తప్పకుండా చర్చిస్తాం” అని ఎంపీ తలసేమియా బాధితులకు మద్దతును తెలియజేశారు. టీఎస్ సీఎస్ ఉపాధ్యక్షురాలు రత్నవలి కొట్టపల్లి ఆధ్వర్యంలో, టిఎస్ సీఎస్ సిబ్బంది ప్రత్యేక సన్మానాలు చేశారు. తలసేమియాతో బాధపడుతున్న పిల్లలతో సాంస్కృతిక ప్రదర్శనలు, ఆటలు మరియు ఆసక్తికరమైన కార్యక్రమాలను నిర్వహించారు. ఇవి తలసేమియా బాధిత కుటుంబాలకు సంతోషాన్ని నింపాయి. రత్నవలి మాట్లాడుతూ..”టిఎస్ సీఎస్ తరపున నిర్వహించిన ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన వ్యక్తులు, సంస్థలకు మా కృతజ్ఞతలు తెలియజేస్తున్నాము. ఇండియన్ అకాడమీ ఆఫ్ పీడియాట్రిక్స్, ఖమ్మం, ఇండియన్ మెడికల్ అసోసియేషన్ (ఐఎంఏ) నిబద్ధతకు టిఎస్ సీఎస్ హృదయపూర్వక ప్రశంసలు తెలియజేస్తోంది. ఈ కార్యక్రమం మొత్తాన్ని సమన్వయం చేసి, నిర్వహించిన డాక్టర్ ప్రదీప్‌కి ప్రత్యేక ధన్యవాదాలు. అలాగే ఈ కార్యక్రమంలో కిరణ్, శివరతన్ చురుగ్గా పాల్గొన్నారు. వారి సహకారానికి టిఎస్ సీఎస్ తరపున ధన్యవాదాలు.” అని పేర్కొన్నారు.

# ప్రభుత్వ పథకానికి సివిల్ స్కోర్ ఎందుకు?

## పివైఎల్, జిల్లా అధ్యక్షుడు బీరెల్లి దానయ్య



**గద్వాల నడిగడ్డ, మే 7 (జనంసాక్షి) :** సివిల్ స్కోర్ ఉంటేనే రాజు ఇవ్వ వికాసం రుణాలు ఇస్తామని చెప్పడం నిరుద్యోగుల నీ మోసం చేయడమేనని పి వై ఎల్ జిల్లా అధ్యక్షుడు బీరెల్లి దానయ్య అన్నారు. ఈ సందర్భంగా బుధవారం జిల్లా కేంద్రంలోని సిపిఐ ఎమ్మెల్ న్యూ డెమోక్రసీ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరి సమావేశంలో బీరెల్లి దానయ్య మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో నిరుద్యోగులకు ఉద్యోగ, ఉపాధి అవకాశం ఇవ్వడం చేతకాని ప్రభుత్వం, రాజీవ్ యువ వికాసం పేరుతో నిరుద్యోగుల నుండి స్వయం ఉపాధి కోసం దరఖాస్తులు కోరిందని, రాష్ట్రవ్యాప్తంగా 16.50లక్షల మంది ప్రభుత్వంకి దరఖాస్తులు చేసుకున్నారని, అందరికి రుణాలు మంజూరు చేయడం చేతకాని ఈ కాంగ్రెస్ ప్రభుత్వం, సిబిల్ స్కోర్ పేరుతో, బ్యాంకు షూరిటీ పేరుతో, బ్యాంకు డిపాజిట్ పేరుతో, అడ్డమైన నిబంధనల పేరుతో యువ వికాసం రుణాలు ఇవ్వకుండా మోసం చేసే ప్రయత్నం చేస్తూ నిరుద్యోగ యువతతో ప్రభుత్వం ఆడుకుంటుందని, ప్రతిష్టత్మాకంగా చేపట్టిన రాజీవ్ యువ వికాసంని ప్రభుత్వంమే నిరుగార్చిందని, ఇది అసమర్థత ప్రభుత్వం అని బీరెల్లి దానయ్య ఆవేదన వ్యక్తం చేసారు. రాష్ట్రంలో దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్క నిరుద్యోగుల కి రాజీవ్ యువ వికాసంలో రుణాలు మంజూరు చేయాలనీ, లేకపోతే ప్రగతిశీల యువజన సంఘం ఆధ్వర్యంలో పెద్దఎత్తున నిరసన కార్యక్రమం చేపడతామని, నియోజకవర్గ ఎంఎల్ఏల కార్యాలయం ముందు ధర్నా చేస్తామని, మంత్రులను అడ్డుకుంటామని, రాష్ట్రలో ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ ఉద్యోగాల ను వెంటనే డి ఎస్‌సి ద్వారా బర్తి చేయాలనీ, అలాగే రాష్టంలో అన్ని శాఖలలో ఖాళీగా ఉద్యోగాలను వెంటనే నిరుద్యోగుతో బర్తి చేయాలనీ, లేకుంటే రాష్ట్రవ్యాప్తంగా నిరుద్యోగులతో కలిసి పెద్దఎత్తున ఉద్యమం చేస్తామని, వెంటనే ప్రక్రియ ప్రారంబించాలని ప్రభుత్వంను డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో ఇఫ్టు జిల్లా కార్యదర్శి జమ్మి చెడు కార్తీక్, కోళ్ల అంజి, రామకృష్ణ, పగలు రాజ్ పాల్గొన్నారు.

# అధికారులు వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించాలి



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి మే 7 (జనంసాక్షి)**

అధికారులు వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించాలని, అకాల వర్షాల వలన ధాన్యం తడిసి పోకుండా టార్పాలిన్ లను కొనుగోలు కేంద్రాల్లో అందుబాటులో ఉంచాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. బుధవారం కలెక్టరేట్ లోని తన ఛాంబర్ లో పౌరసరఫరాలు, వ్యవసాయం, గ్రామీణాభివృద్ధి, మార్కెటింగ్ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో ఏర్పాటుచేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను పౌర సరఫరాలు, సహకార, గ్రామీణాభివృద్ధి, ఆర్డీఓ అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి పరిశీలించాలని తెలిపారు. జిల్లాలో గత ఏడాది కన్నా ఇప్పటివరకు 134% ఎక్కువగా కొనుగోళ్లు చేయడం జరిగిందని తెలిపారు. జిల్లాలో 446 కొనుగోలు కేంద్రాలలో ఇప్పటివరకు 35161 రైతుల నుండి 257449.704 మెట్రిక్ టన్నుల వరి ధాన్యం కొనుగోలు చేయడం జరిగిందని, ఇందులో దొడ్డు రకం ధాన్యం 107343.600 మెట్రిక్ టన్నులు, సన్నరకం 150106.104 మెట్రిక్ టన్నులు కొనుగోలు వేయడం జరిగిందని వివరించారు. ఇప్పటివరకు 597.28 కోట్ల రూపాయలు రైతులకు చెల్లించడం జరిగిందని, 9410 మంది రైతుల వద్ద నుండి 86331.520 మెట్రిక్ టన్నుల వరి ధాన్యం నకు 43.17 కోట్ల బోనస్ చెల్లించడం జరిగిందని తెలిపారు. ఆకాల వర్షాల వలన ధాన్యం తడిసి పోకుండా ఉండేందుకు అన్ని కొనుగోలు కేంద్రాల్లో టార్పాలిన్ లు అందుబాటులో ఉంచాలని అన్నారు. జిల్లాలో అవసరమైన గన్నీ సంచులు అందుబాటులో ఉంచడం జరిగిందని తెలిపారు. కొనుగోలు కేంద్రాలకు వస్తున్న ధాన్యమును త్వరగా కొనుగోలు చేసి ఎక్కువ కాంటా లు, ఎక్కువ మంది హమాలీలను ఏర్పాటుచేసి కొనుగోళ్లు వేగవంతం చేయాలని తెలిపారు. ఈ సమావేశంలో ఆర్డీఓ వీణ, పౌరసరఫరాల సంస్థ జిల్లా మేనేజర్ రాజేందర్, జిల్లా పౌరసరఫరాల అధికారి మల్లికార్జున్ బాబు, జిల్లా సహకార అధికారి రామ్ మోహన్, జిల్లా వ్యవసాయ అధికారి తిరుమల ప్రసాద్, జిల్లా మార్కెటింగ్ అధికారిని రమ్య, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి సురేందర్, జిల్లా ప్రాజెక్ట్ మేనేజర్ రమేష్, తదితరులు పాల్గొన్నారు.

# ఉగ్రవాదాన్ని కూకటివేళ్లతో పెకిలించాలి

## బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్



**కరీంనగర్ బ్యూరో, మే 07 (జనంసాక్షి)**

పహల్గాంలో ఉగ్రవాదులు చేసిన దాడితో భారతీయుల రక్తం మరిగిందని, భారతీయ మహిళల నుదుట సింధూరాన్ని తొలగించిన ఉగ్రవాదులకు "ఆపరేషన్ సింధూర్ "తో ఇండియన్ ఆర్మీ దీటుగా బదులిచ్చిందని ఉగ్రముకల పీచమని చేల భారత ఆర్మీ మెరుపు దాడులు చేయడాన్ని స్వాగతిస్తున్నామని, ఆపరేషన్ సింధూర్ దేశానికే గర్వకారణమని, ఉగ్రవాదాన్ని కూకటివేళ్లతో పెకిలించాలని బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్ అన్నారు. " ఆపరేషన్ సింధూర్" పేరిట భారత్ ఆర్మీ చేపట్టిన మెరుపు దాడుల్లో విజయం సాధించిన నేపథ్యంలో భారతీయ జనతా పార్టీ కరీంనగర్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో బుధవారం రోజున పట్టణంలోని మంచిర్యాల చౌరస్తా లో గల శ్రీప్రసన్న ఆంజనేయ స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు
, ప్రార్థనలు నిర్వహిం చారు. ఇట్టి కార్యక్రమంలో పాల్గొ న్న ఆయన మాట్లాడుతూ... విజయవంతంగా సాగిన ఆపరేషన్ సింధూర్ తో దేశ సత్తా ఏంటో ముష్కరులకు, పాకిస్తాన్ కు, ప్రపంచానికి తెలిసి వచ్చిందన్నారు.

ఉగ్రవాదాన్ని రూపుమాపే విధంగా ఉగ్ర సంస్థల ప్రధాన కార్యాలయాలను లక్ష్యంగా చేసుకుని భారత సైనికులు చేపట్టిన ఆపరేషన్ సింధూర్ ముష్కరులకు , ఉగ్రవాద ప్రేరేపిత పాకిస్తాన్ కు గుణపాఠం లాంటిదని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి మీడియా కన్వీనర్ కటకం లోకేష్, కార్పొరేటర్లు కొలగాని శ్రీనివాస్, బిజెపి నార్త్ జోన్ ప్రెసిడెంట్ పాదం శివరాజ్ ఈస్ట్ జోన్ ప్రెసిడెంట్ అవదుర్తి శ్రీనివాస్, చిట్టిబాబు, మాసం గణేష్, రాము బత్తిని మహేష్ గౌడ్, పైడి ప్రసాద్ , ఆవునూరు భరత్, కొలిపాక అరవింద్, గడ్డం సందీప్,నిఖిల్, మధు తదితరులు పాల్గొన్నారు.

# ఎల్ఆర్ఎస్ ప్రొసీడింగ్ వెంటనే అందజేయండి

## టౌన్ ప్లానింగ్ అధికారులతో సమావేశం



**వరంగల్ ఎంజీఎం, మే 7(జనంసాక్షి)**

: ఎల్ ఆర్ ఎస్ ప్రొసీడింగ్ లను వెంటనే అందజేయాలని బల్దియా కమిషనర్ డా.అశ్విని తానాజీ వాకడే టౌన్ ప్లానింగ్ అధికారులను ఆదేశించారు.బుధవారం బల్దియా ప్రధాన కార్యాలయం లో టౌన్ ప్లానింగ్ అధికారులతో జరిగిన సమావేశం లో కమిషనర్ పాల్గొని సమర్థవంతం గా నిర్వహించుటకు పలు సూచనలు చేశారు.ఈ సందర్భం గా కమిషనర్ మాట్లాడుతూ ల్యాండ్ రెగ్యులేషన్ స్కీమ్ ద్వారా 30,500 దరఖాస్తులను ప్రాసెసింగ్ చేయడం ద్వారా బల్దియా కు సుమారు రూ.130 కోట్ల ఆదాయం సమకూరిందని, డబ్బులు చెల్లించిన దరఖాస్తు దారులకు క్రమబద్దీకరణకు చెందిన ప్రొసీడింగ్ లను అందజేయాలని అన్నారు. రానున్న వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకొని నగర వ్యాప్తం గా శిథిలావస్థ లో ఉన్న భవనాలను గుర్తించి నోటీసులు అందజేయాలని సూచించగా, ఇప్పటివరకు 348 భవనాలకు నోటీసులు అందజేసినట్లు సిటీ ప్లానర్ తెలిపారు.బడా భవనాలలో ఉన్న సెల్లార్ లలో ఏమైనా నిర్మాణాలు ఉంటే తొలగిం పు, ఖాళీ చేయించాలని సెల్లార్ లలో ఉండే ఎలక్ట్రికల్ డివైజ్ లు మొదటి అంతస్తులో ఉండేలా చూడాలని, మోటార్ పంపు సెట్ లను అందు బాటులో ఉంచాలని, టిజి బిపాస్ లో బిల్డింగ్ పర్మిషన్ లను నిర్దిష్ట గడువు లోగా అనుమతిలు మంజూరు జరిగేలా చూడాలని కమిషనర్ అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమం లో ఇంచార్జి సిటీ ప్లానర్ రవీందర్ రాడేకర్, ఏ సి పి లు శ్రీనివాస్ రెడ్డి, రజిత, ఖలీల్, నస్రీన్, టి పి ఎస్ లు రోజా రెడ్డి, సుమన శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# చిత్ర కళలో అద్భుతంగా రాణిస్తున్న చిన్నారి

## సంతోషం వ్యక్తం చేసిన తల్లిదండ్రులు



**పిట్లం,మే07,(జనంసాక్షి):** చిత్రకళలో అద్భుత ప్రతిభ చాటుతుంది ఓ విద్యార్థిని.తిమ్మా నగర్ గ్రామానికి చెందిన నల్లాల సాయిస్మరణ పిట్లం మండలంలోని మహాత్మ జ్యోతిబాపూలే విద్యాలయంలో ఎనిమిదవ తరగతి చదువుతు,చిత్రలేఖనంలో అద్భుతంగా రాణిస్తుంది. హైదరాబాదులోని కీసరగుట్టలో చిత్రలేఖనంపై మెలుకువలు నేర్చుకుంటుంది. తనలో ఉన్న ఆసక్తిని గమనించి సాయిస్మరణను ప్రోత్సహిస్తున్నామని, తల్లిదండ్రులు తెలిపారు. తన ప్రతిభ పాటవాలు చాటాలని, సాయిస్మరణ సన్నద్ధం అవుతుంది. సాయిస్మరణ పల్లె వాతావరణం, పండుగల విశిష్టతపై అనేక చిత్ర లేఖనలు గీసినట్టు తెలిపారు.

# జాతీయ ఆరోగ్య కార్యక్రమాల అమలులో అగ్రస్థానంలో నిలపాలి



**మహబూబాబాద్ బ్యూరో, మే 07 (జనంసాక్షి):**

జాతీయ ఆరోగ్య కార్యక్రమాల అమలులో మహబూబాబాద్ జిల్లాను అగ్ర భాగాన ఉంచాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ బి రవి రాథోడ్ అన్నారు. బుధవారం జిల్లా కలెక్టరేట్ లోని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయంలో జిల్లా వైద్యాధికారి రవి రాథోడ్ ప్రోగ్రాం అధికారులతో జరిపిన సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్బంగా జిల్లా వైద్యాధికారి మాట్లాడుతూ రానున్న రోజులలో ఎండల తీవ్రత 44 డిగ్రీల పైకి చేరే అవకాశాలు ఉన్నట్లు మహబూబాబాద్ జిల్లాలోని ప్రజలకు హీట్ వేవ్ పై క్షేత్రస్థాయిలో అవగాహన కల్పించాలని, ఓ ఆర్ ఎస్ మరియు జింక్ కార్నర్లను ఏర్పాటు చేయాలని, జాతీయ ఉపాధి హామీ పథకం కింద పని చేసే కార్మికుల పట్ల శ్రద్ధ వహించి ఓ ఆర్ ఎస్ పాకెట్లను అందుబాటులో ఉంచాలని అన్నారు. రానున్న వర్షా కాలానికి జిల్లా వైద్య ఆరోగ్య శాఖ తరఫున ముందస్తుగా తీసుకోవలసిన జాగ్రత్తలపై కీటక జనిత వ్యాధులను నివారించడానికి ముందస్తు గానే యాక్షన్ ప్లాన్ తయారు చేసుకొని తదునుగు ణముగా నియంత్రణ చర్యలను చేపట్టాలని ఆయన అన్నారు. అంతేకాకుండా ప్రతి మండలంలో, జిల్లాలో రాపిడ్ యాక్షన్ టీమ్ లను ఏర్పాటు చేయాలని ప్రోగ్రాం అధికారులను ఆదేశించారు. ఈ సమావే శములో ప్రోగ్రాం అధికారులు డాక్టర్ సారంగం, డాక్టర్ సుధీర్ రెడ్డి, డాక్టర్ నాగేశ్వర్ రావు, డాక్టర్ లక్ష్మినారాయణ, డాక్టర్ విజయ్ కుమార్, డాక్టర్ శ్రవణ్, డిప్యూటీ మాస్ మీడియా అధికారి ప్రసాద్, హెల్త్ ఎడ్యుకేటర్లు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోళ్లలో వేగం పెంచండి

## జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్



**నర్సింహులపేట, మే 07 (జనంసాక్షి)**

భూ భారతి నూతన ఆర్ఓఆర్ రెవెన్యూ చట్టం ద్వారా సామాన్య ప్రజలకు భూ సమస్యలు పరిష్కారం అవుతాయి. దంతాలపల్లి మండలం పైలెట్ ప్రాజెక్టు ద్వారా రైతులకు వేగంగా ఉచిత సేవలు. భూ భారతి నూతన ఆర్ఓఆర్ రెవెన్యూ చట్టం ద్వారా సామాన్య ప్రజలకు భూ సమస్యలు పరిష్కారం అవుతాయని, ధాన్యం కొనుగోళ్లలో వేగం పెంచి రైతులకు ఇబ్బంది లేకుండా తక్షణ చర్యలు తీసుకోవాలనీ జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్ అన్నారు. బుధవారం జిల్లా కలెక్టర్ మరిపెడ మండలం అబ్బాయి పాలెం, ఎల్లంపేట, దంతాలపల్లి మండలం రామవరం, వేములపల్లి, వంతడపుల, నరసింహులపేట, ఉగ్గంపల్లి చిన్న గూడూరు మండలాలలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. భూభారతి నూతన రెవెన్యూ చట్టం అమలులో జిల్లాలోని దంతాలపల్లి మండలం పైలెట్ ప్రాజెక్టుగా ఎంపిక అయినందున అక్కడ నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సులను ఆయన పరిశీలించారు. మండలంలో ఇంకా భూ సమస్యలు ఏమైనా ఉన్నా రైతులు సంబంధిత గ్రామ రెవెన్యూ సదస్సుల ద్వారా తమ దరఖాస్తులను సమర్పించాలని, పైలెట్ ప్రాజెక్టు లో భాగంగా చేపట్టిన ఈ గ్రామ సదస్సులు ప్రభుత్వ ఆదేశాల ప్రకారం జూన్ నుండి జిల్లా వ్యాప్తంగా ప్రారంభించడానికి సిద్ధంగా ఉన్నామని కలెక్టర్ కోరారు. ఈ పర్యటనలో
కలెక్టర్ వెంట రెవెన్యూ డివిజనల్ అధికారి గణేష్, జిల్లా సహకార శాఖ అధికారి వెంకటేశ్వర్లు, స్థానిక తహసిల్దార్లు, సైదులు, సునీల్ రెడ్డి, తదితరులు ఉన్నారు.

# హైదరాబాద్‌లో మెగా జాబ్ మేళా



జాతీయ బీసీ దళ్ అధ్యక్షుడు దుండ్ర కుమారస్వామి

**హైదరాబాద్ (జనం సాక్షి) :**

తెలంగాణ రాష్ట్రంలోని నిరుద్యోగ యువతీ యువకులకు ఉద్యోగావకాశాలను అందించేందుకు హైదరాబాద్‌లో నిర్వహించిన జాబ్ మేళా ఒక విశిష్ట వేదికగా నిలుస్తుందని జాతీయ బీసీ దళ్ అధ్యక్షుడు దుంద్ర కుమారస్వామి తెలిపారు. బుధవారం హైదరాబాద్ బంజారాహిల్స్‌లో ఉన్న ఖాజా మాన్షన్ ఫంక్షన్ హాల్‌లో డెక్కన్ బ్లాస్టర్ మన్నన్ ఖాన్, బ్లిస్ బర్గ్ ఫ్యూచర్ ఆఫ్ హోప్ సంస్థలు సంయుక్తంగా జాబ్ మేళా నిర్వహించాయి. ఈ జాబ్‌మేళాను ముఖ్య అతిథిలుగా విచ్చేసిన దుంద్ర కుమారస్వామి, డాక్టర్ వినయ్ సరికొండ ప్రారంభించారు. ఈ జాబ్ మేళాలో 100కు పైగా ప్రతిష్ఠాత్మక కంపెనీలు ఇంటర్వ్యూలు నిర్వహించి, అర్హత కలిగిన అభ్యర్థులకు ఉద్యోగ అవకాశాలను అందించాయి. ఫార్మా, ఆరోగ్యం, ఐటీ, విద్య, బ్యాంకింగ్ వంటి వివిధ రంగాల్లో విభిన్న హోదాలలో ఉద్యోగాలు ఉన్నాయి. విశేషంగా కొన్ని కంపెనీలు 'వర్క్ ఫ్రమ్ హోమ్' అవకాశాలను కూడా కల్పించాయి. ఈ సందర్భంగా దుంద్ర కుమారస్వామి మాట్లాడుతూ అర్హత కలిగిన యువతీ యువకులు ఈ సువర్ణావకాశాన్ని సద్వినియోగం చేసుకుని తమ ప్రతిభను ప్రదర్శించాలన్నారు. ఈ జాబ్ మేళా యువతకు ప్రోత్సాహాన్ని, ఉత్తేజాన్ని అందించి వారి భవిష్యత్తును ఉన్నతంగా తీర్చిదిద్దే స్ఫూర్తిదాయక వేదికగా నిలుస్తుందని ఆయన అభిప్రాయపడ్డారు. జాబ్ మేళా సందర్భంగా బ్లిస్ బర్గ్ ఫ్యూచర్ ఆఫ్ హోప్, సిగ్మా హాస్పిటల్స్ ఆధ్వర్యంలో ఉచిత మెడికల్ క్యాంప్ ఏర్పాటు చేశారు. ఈ క్యాంప్‌లో ప్రముఖ వైద్యులు ఉచిత వైద్య పరీక్షలు, ఆరోగ్య సలహాలు అందించారు.




# ప్రగతినగర్ విద్యుత్ ఏఈపై ఏసీబీ దాడులు

## 10వేలు లంచం తీసుకుంటుండగా పట్టివేత


**హైదరాబాద్ (జనం సాక్షి)**

నిజాంపేట మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ప్రగతి నగర్ సబ్‌స్టేషన్ అసిస్టెంట్ ఇంజనీర్(ఆపరేషన్)గా పనిచేస్తున్న జ్ఞానేశ్వర్ ఏసీబీకి పట్టుబడ్డాడు. రూ.10 వేల లంచం తీసుకుంటూ రెడ్‌హ్యాండెడ్‌గా చిక్కాడు. మిథిలా నగర్‌లోని ఓ బిల్డింగ్ ముందు ఉన్న ట్రాన్స్‌ఫార్మర్ కేవీ లైన్ మార్చేందుకు నెల రోజుల క్రితం కాంట్రాక్టర్‌ను రూ.50వేలు లంచం డిమాండ్ చేశాడు. చివరకు రూ.30 వేలకు బేరం కుదిరింది. ఈ క్రమంలో బుధవారం మధ్యాహ్నం తన కార్యాలయంలోనే

సదరు కాంట్రాక్టర్ నుంచి రూ.10వేలు లంచం తీసుకుంటుండగా పక్కా సమాచారంతో అప్పటికే మాటువేసి ఉన్న ఏసీబీ అధికారులు జ్ఞానేశ్వర్‌ను రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. అనంతరం రంగారెడ్డి రేంజ్ ఏసీబీ డీఎస్పీ ఆనంద్ ఆధ్వర్యంలో నాలుగు గంటల పాటు సోదాలు నిర్వహించారు.

ఈ సందర్భంగా ఏసీబీ డీసీపీ ఆనంద్ మాట్లాడుతూ.. ప్రగతినగర్‌లోని ఏఈ కార్యాలయంతో పాటు ఆర్టీసీ క్రాస్ రోడ్డులోని ఏఈ నివాసంలోనూ తనిఖీలు చేశామని చెప్పారు. అలాగే ఆఫీసు వద్ద ఉన్న కారులోనూ సోదాలు చేశారు.

# అభివృద్ధి పనులకు నిధులివ్వండి



**హైదరాబాద్ (జనంసాక్షి)**

: హైదరాబాద్ బీఎన్ రెడ్డి నగర్ డివిజన్‌లోని పలు కాలనీల్లో అంతర్గత సీసీ, బీటీ రోడ్లు నిర్మించేందుకు నిధులు మంజూరు చేయాలని ఎల్బీ నగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి కోరారు. ఈ మేరకు జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్వీ కర్ణన్‌ను బుధవారం కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. బీఎన్‌రెడ్డి నగర్ డివిజన్ పరిధిలోని శ్రీ కృష్ణ దేవరాయనగర్, బీఎన్ రెడ్డి.నగర్ కాలనీ, సెల్ఫ్ ఫైనాన్స్ కాలనీ, సచివాలయ నగర్, హరిహరపురం కాలనీ, వైదేహి నగర్ నార్త్ కాలనీ, సాయిరాం నగర్ కాలనీ, విజయపురి ఫేజ్ 1, ఫేజ్ 2, గాయత్రినగర్ బ్యాంకు కాలనీ, టీచర్స్ కాలనీ ఫేజ్ 2, వెంకటేశ్వర కాలనీ, గాయత్రి నగర్, గాయత్రి నగర్ ఫేజ్ 4, విజయ నగర్ కాలనీ, ఆఫీసర్స్ కాలనీ, గాయత్రి నగర్ ఫేజ్ 2 కాలనీలో అంతర్గత సీసీ రోడ్ల నిర్మాణానికి నిధులు విడుదల చేయాలని కోరారు. శివసింధు చౌరస్తా నుంచి మెడికల్ హెల్త్ కాలనీ వరకు బీటీ మెయిన్ రోడ్డు నిర్మాణం చేపట్టాలని సూచించారు. ఈ ప్రతిపాదనలపై స్పందించిన కమిషనర్ త్వరలోనే నిధులను మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు.


# మావోయిస్టులతో శాంతి చర్చలు జరపాలి



**కొత్తగూడ మే 7 (జనంసాక్షి)**

: ఆపరేషన్ కగారు పేరుతో ఆదివాసి ప్రజల హననాన్ని వారిపై జరుగుతున్న హత్యాకాండను వెంటనే నిలిపివేయాలని, కర్రెగుట్ట చుట్టూ మోహరించిన కేంద్ర బలగాలు వెంటనే వెనక్కి పోవాలని కోరుతూ వామపక్ష పార్టీల పిలుపులో భాగంగా కొత్తగూడ మండల కేంద్రంలో అంబేద్కర్ సెంటర్లో నిరసన జరిగింది. సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ పార్టీ అధ్యక్షతన తుడుందెబ్బ, సంక్షేమ పరిషత్, సిపిఐ ఎంఎల్ పార్టీ, బిఆర్ఎస్ పార్టీల ఆధ్వర్యంలో ఆపరేషన్ కగారును వెంటనే రద్దు చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ కొత్తగూడ మండల కార్యదర్శి బూర్క బుచ్చి రాములు, తుడుందెబ్బ రాష్ట్ర ఉపాధ్యక్షులు మల్లెల రాము, బిఆర్ఎస్ మండల అధ్యక్షులు కొమ్మనబోయిన వేణు, సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ నాయకులు ఇడంపాక శ్రీశైలం, పలువురు పాల్గొన్నారు.

# తాళలు వేసిన ఇంట్లో చోరీ



**చింతపల్లి మే 07(జనం సాక్షి)**

తాళాలు వేసి ఉన్న రెండు ఇండ్లలో చోరీకి పాల్పడి నగదు తో పాటు బంగారు ఆభరణాలను దోచుకు వెళ్లిన ఘటన బుధవారం మండల కేంద్రంలో చోటు చేసుకుంది. ఎస్ఐ యాదయ్య తెలిపిన వివరాల ప్రకారం చింతపల్లి మండల కేంద్రానికి చెందిన కుక్కుడాల వెంకన్న దంపతులు ఇంటికి తాళాలు వేసి పనికి వెళ్లారు. సుమారు మధ్యాహ్నం 12 గంటల సమయంలో గుర్తు తెలియని దుండగులు ఇంటి తాళాలను పగలగొట్టి ఇంట్లోకి ప్రవేశించారు. ఇంట్లో ఉన్న బీరువ తాళాలు పగలగొట్టి బీరువాలో ఉన్న నాలుగున్నర తులాల బంగారం ఆభరణాలతో పాటు కొంత నగదును దోచుకు వెళ్లారు. మధ్యాహ్నం ఒకటి గంటల సమయంలో వెంకన్న అత్త భారతమ్మ ఇంటికి వచ్చి చూడగా ఇంటి తాళాలు బీరువా తాళాలు పగలగొట్టి ఉండడంతో కుటుంబ సభ్యులకు సమాచారం అందించింది. కుటుంబ సభ్యులు ఇంట్లో చోరీ జరిగిందని గమనించి పోలీసులకు సమాచారం అందించడంతో సంఘటన స్థలానికి నాంపల్లి సీఐ రాజు,ఎస్ఐ యాదయ్యలు చేరుకొని వివరాలను సేకరించారు. వెంకన్న ఇంటి పక్కనే ఉన్న పాల్వాయి నిరంజన్ ఇంట్లో కూడా తాళాలు పగలగొట్టి ఇంట్లోకి ప్రవేశించారు. బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

# పేదోడి సొంతింటి కల ప్రజాప్రభుత్వంతో సాకారం



చర్ల, మే 7 (జనంసాక్షి) : తెలంగాణ రాష్ట్రంలోని దారిద్ర్య రేఖకు దిగువన ఉన్న నిరుపేదలందరికీ పూర్తి స్థాయిలో ఆహార భద్రత కల్పించేందుకు రాష్ట్రం మొత్తం పూర్తిస్థాయిలో సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం చేపట్టడం జరిగిందని తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ గృహ నిర్మాణ సమాచార పౌర సంబంధాల శాఖ మాత్యులు పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. బుధవారం చర్ల మండలంలోని సుబ్బంపేట గ్రామంలో సన్న బియ్యం లబ్ధిదారులు ఎస్‌టి కోయ తెగకు చెందిన వాసం ముసలయ్య కుటుంబ సభ్యులతో కలిసి సన్న బియ్యంతో తయారుచేసిన వంటకాలను ఆయన చవి చూశారు. తెలంగాణ రాష్ట్ర మంత్రివర్యులు తన ఇంట్లో భోజనానికి రావడంతో ఆ కుటుంబానికి, ఆ గ్రామంలోని ప్రజల ఆనందానికి అవధులు లేవని, తమ గ్రామంలోని నిరుపేదలైన గిరిజన కుటుంబంలో భోజనం చేయడానికి వచ్చిన ఆయనకు సన్న బియ్యంతోపాటు పాయసం, పులిహోర, సేంద్రీయ ఎరువులతో పండించిన తోటకూర పప్పు, గోంగూర చట్నీ మరియు ఇతర ఆహార పదార్థాలను వడ్డించారు. మంత్రి సంతోషంగా తనివి తీర భోజనం చేసిన తర్వాత కుటుంబ సభ్యులను అభినందించి ఆయన మాట్లాడుతూ నిరుపేదలందరికీ ఆహార భద్రత కల్పించేలా సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం ఉగాది పండుగ నుంచి ప్రారంభించామని సన్న బియ్యం పంపిణీ వలన ప్రజల నుండి మంచి స్పందన వస్తుందని, చరిత్రాత్మకమైన ఘట్టంలో ప్రజలను భాగస్వాములను చేస్తున్నామని, 80 శాతానికి పైచిలుకు బడుగు బలహీన, దళిత, గిరిజన, మైనార్టీ నిరుపేద ప్రజలు లబ్ధి పొందుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం శాసనసభ్యులు తెల్లం వెంకట్రావు, పీఏ పీసీ చైర్మన్ రవి కుమార్, జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్, ఐటీడీఏ పీవో బి రాహుల్, ఆర్డీవో దామోదర్ రావు, మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ, హౌసింగ్ పిడి శంకర్, తాసిల్దార్ శ్రీనివాస్, ఎంపీ ఓ మస్తాన్ అలీ, ఇతర శాఖల అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# భూ భారతి చట్టంతో భూ సమస్యల పరిష్కారం

- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష
- ప్రతి గ్రామంలో గ్రామ పరిపాలన అధికారి ఏర్పాటుకు చర్యలు
- మనిషికి ఆధార్ కార్డు లాగా భూమికి భూదార్ సంఖ్య కేటాయింపు ప్రణాళిక



సుల్తానాబాద్, మే 07(జనంసాక్షి) : ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన ఆర్వోఆర్ చట్టం భూ భారతి తో గ్రామాలలో ఉన్న భూ సమస్యలకు పరిష్కారం లభిస్తుందని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షఅన్నారు. బుధవారం సుల్తానాబాద్ మండలంలోని యశోద నరహరి ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన భూ భారతి చట్టం అవగాహన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, స్థానిక ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు, అదనపు కలెక్టర్ డి. వేణు లతో కలిసి పాల్గొన్నారు. భూ భారతి చట్టం లోని వివిధ అంశాలను కలెక్టర్ రైతులకు, ప్రజలకు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ కోర్టు కేసులు, కుటుంబ వివాదాలు మినహాయించి మిగిలిన అన్ని రకాల భూ సమస్యలకు భూ భారతి చట్టం పరిష్కారం చూపుతుందని అన్నారు. భూమి ఉన్న ప్రతి రైతుకు భూ భద్రత కల్పించడమే లక్ష్యంగా ప్రభుత్వం భూ భారతి చట్టం ప్రవేశపెట్టిందని అన్నారు. భూముల రిజిస్ట్రేషన్, మ్యూటేషన్ ముందు తప్పనిసరిగా భూమి సర్వే జరిపించి మ్యాప్ తయారు చేయాల్సి ఉంటుందన్నారు. భూముల విస్తీర్ణం మార్పులు చేర్పులకు అవకాశం ఉందని తెలిపారు. భవిష్యత్తులో మనిషికి ఆధార్ కార్డు ఉన్నట్లు భూమికి భూ దార్ కార్డు అందించడం జరుగుతుందని అన్నారు. తెల్ల కాగితాల పై కొనుగోలు చేసిన సాధా బైనామా భూముల పట్టాలు అందించాలని గత ప్రభుత్వం తీసుకున్న దరఖాస్తుల పరిష్కారం పై ధరణిలో అవకాశం లేనందున హై కోర్టు స్టే విధించిందని, పెండింగ్ సాధా బైనామా పరిష్కారం కోసం భూ భారతి చట్టం సెక్షన్ 6 క్రింద ఆర్డిఓ లకు బాధ్యతలు అందించిందని అన్నారు. చిన్న సన్న కారు రైతులు 2014 కంటే ముందు కొనుగోలు చేసిన గ్రామీణ ప్రాంతాల్లో వ్యవసాయ భూములకు మాత్రమే సాధా బైనామా పట్టా లభిస్తుందని అన్నారు. గడిచిన 12 ఏళ్ళలో సాధా బైనామా భూముల అనుభవంలో ఉన్న వారికి మాత్రమే దరఖాస్తులు పరిష్కారం అవుతాయని అన్నారు. భూ భారతి చట్టం ప్రకారం అధికారులు అందించిన ఆర్డర్ల పై సంతృప్తి చెందకుంటే బాధితులు అప్పీల్ చేసుకునే అవకాశం ఉందని అన్నారు. భూ భారతి చట్టం ద్వారా పక్కగా భూ సరిహద్దులు నిర్ణయిస్తారని, రైతులకు, భూ హక్కుదారులకు ఉచిత న్యాయ సాయం అందుబాటులో ఉంటుందని అన్నారు. పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు మాట్లాడుతూ ప్రజల సంక్షేమం అభివృద్ధి కోసం పని చేస్తున్న ప్రజా ప్రభుత్వం పట్ల సామాజిక మాధ్యమాలలో విష ప్రచారాలు, తప్పుడు వీడియోలను సర్క్యులేట్ చేస్తున్నారని, వీరి పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎమ్మెల్యే సూచించారు. గతంలో ఇందిరా గాంధీ నాయకత్వంలో పాకిస్తాన్ దేశానికి 13 రోజుల వ్యవధిలో గుణపాఠం నేర్పించి 93 వేల పాక్ ఆర్మీని స్వాధీనం చేసుకుని ప్రత్యేకంగా బంగ్లాదేశ్ దేశాన్ని సృష్టించామని ఎమ్మెల్యే గుర్తు చేశారు. ప్రస్తుత యుద్ధ వాతావరణం ఉన్న నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వానికి రాష్ట్ర ప్రభుత్వాలకు ప్రజలు సంపూర్ణంగా సహకరించాలని ఎమ్మెల్యే కోరారు. గత ప్రభుత్వం ప్రవేశపెట్టిన ధరణి వ్యవస్థ వల్ల ఇబ్బంది పడని రైతు ఎవరూ లేరని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల పథకం లబ్ధిదారుల ఎంపిక అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి పారదర్శకంగా వస్తుందని ఎక్కడ పైరవీలకు ఆస్కారం లేదని ఎమ్మెల్యే తెలిపారు. ఇందిరమ్మ ప్రభుత్వం పేదల ప్రభుత్వమని, రేషన్ కార్డు, ఇందిరమ్మ ఇండ్ల, సన్న బియ్యం పంపిణీ, గురుకుల పాఠశాలల్లో డైట్ చార్జీలు కాస్మోటిక్ చార్జీల పెంపు, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ సరఫరా, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్ సరఫరా మహిళలకు బస్సుల్లో ఉచిత ప్రయాణం వంటి అనేక సంక్షేమ కార్యక్రమాలను పార్టీలకు, రాజకీయాలకు అతీతంగా అందిస్తున్నామని అన్నారు. రాబోయే రోజుల్లో ఇందిరమ్మ ఇళ్లను విడతల వారీగా ప్రతి గ్రామంలో ఇండ్లు నిర్మించుకునేలా మంజూరు పత్రాలు అందిస్తామని అన్నారు. మొదటి విడత లోనే ప్రభుత్వం 4.5 లక్షల ఇండ్లు మంజూరు చేసిందని, దశలవారీగా అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్ల అందిస్తామని అన్నారు. రాజీవ్ ఆరోగ్యశ్రీ కింద పేదలకు కార్పొరేట్ ఆసుపత్రులలో 10 లక్షల రూపాయల వరకు ఉచిత వైద్యం అందిస్తున్నామని అన్నారు. అర్హత గల వారందరికీ గతం కంటే అధికంగా సీఎం రిలీఫ్ ఫండ్ రాజకీయాలకు అతీతంగా పంపిణీ చేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ ప్రకాష్ రావు, సింగిల్ విండో చైర్మన్ శ్రీనివాస్, తహసీల్దార్ రామచందర్ రావు, రైతులు, ప్రజాప్రతినిధులు, వివిధ వర్గాల ప్రజలు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలి

- పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరమణ రావు



ఎలిగేడు, మే 07(జనంసాక్షి) : భూభారతి రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలని పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరమణారావు అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూ భారతి రెవెన్యూ సదస్సు కార్యక్రమంలో భాగంగా ఎలిగేడు మండలంలోని నర్సాపూర్ గ్రామాన్ని పైలెట్ ప్రాజెక్టు కింద నిర్వహించిన రెవెన్యూ సదస్సులో పెద్దపల్లి ఎమ్మెల్యే రమణారావు పాల్గొని, భూ సమస్యల పరిష్కారం కోసం ఏర్పాటు చేసిన సమావేశంలో రైతులకు, గ్రామస్తులకు పలు సూచనలు చేశారు. తదుపరి రైతుల నుండి పలు అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరమణారావు మాట్లాడుతూ భూ సమస్యల శాశ్వత పరిష్కారం కోసం ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన భూభారతి చట్టం అమలులో భాగంగా ఎలిగేడు మండలంలోని నర్సాపూర్ గ్రామంలో నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. రైతులతో మాట్లాడి వారి సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు. భూ భారతి చట్టంపై అవగాహన కల్పించి, రైతుల సందేహాలను నివృత్తి చేశారు. అర్జీలు సమర్పించేందుకు వచ్చే వారికి ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలన్నారు. భూ సంబంధిత సమస్యలు ఉన్న వారు నిర్ణీత ప్రొఫార్మాలో చేసుకునేలా సహకారం అందించాలని హెల్ప్ డెస్క్ సిబ్బందిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో, రైతులు, రెవెన్యూ అధికారులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# కల్తీకల్లుకు బానిసలై ప్రాణాలు పోగొట్టుకోవద్దు

- నాబ్ సిఐ రమేష్ రెడ్డి



ఎడపల్లి, మే 7 (జనంసాక్షి) : ప్రజలు కల్తీకల్లుకు బానిసలై తమ అమూల్యమైన ప్రాణాలను పోగొట్టుకోవద్దని నాబ్ సీఐ రమేష్ రెడ్డి పిలుపునిచ్చారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఎడపల్లి ఎస్సై వంశీకృష్ణ రెడ్డి ఆధ్వర్యంలో మండలంలోని ఎడపల్లి, మంగల్ పాడ్, కుర్నాపల్లి, జానకంపేట గ్రామాలలో కల్తీకల్లుపై అవగాహన సదస్సులను నిర్వహించారు. ఈ సందర్భంగా యాంటీ నార్కోటిక్స్ బ్యూరో సిఐ రమేష్ రెడ్డి మాట్లాడుతూ, ప్రస్తుత కాలంలో స్వచ్ఛమైన కల్లు దొరకడం లేదని దాంతో మత్తు పదార్థాలతో కల్తీకల్లును తయారు చేయడం ద్వారా ప్రజలు కల్లుకు బానిసలై తమ ప్రాణాలను పోగొట్టుకుంటున్నారని ఆయన స్పష్టం చేశారు. తల్లిదండ్రులు తమ పిల్లలపై తరచూ దృష్టి సాధించాలని పిల్లలు గంజాయి, మట్కా వంటి చెడు అలవాట్లకు బానిసలు కాకుండా ప్రత్యేకమైన చర్యలు తీసుకోవాలన్నారు. అలాగే కల్తీకల్లు కంటే మరొకటి ప్రమాదం అయినది మెడికల్ షాప్ లలో లభించే మత్తు టాబ్లెట్లు అని ఆయన స్పష్టం చేశారు. యువకుల నుండి మొదలుకొని పెద్దవారు వరకు మెడికల్ షాపులలో మత్తు ట్యాబ్లెట్లను తీసుకొని వాడుతున్నారని అవి భవిష్యత్తులో ప్రాణాపాయం తెచ్చే అవకాశం ఉందని ఆయన స్పష్టం చేశారు. కల్తీ కల్లుకు బానిసలైన వారిని ప్రభుత్వం హ్యాబిటేషన్ సెంటర్లను ఏర్పాటు చేయడం జరిగిందని అందువల్ల ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. కల్తీ కల్లు, మత్తు పదార్థాల వినియోగం, మెడికల్ షాప్ లలో మత్తు టాబ్లెట్లు విక్రయం వంటి వాటిపై వెంటనే తమకు ఫిర్యాదు చేయాలని సిఐ రమేష్ రెడ్డి కోరారు. ఈ కార్యక్రమంలో ఎడపల్లి ఎస్సై వంశీకృష్ణ రెడ్డి, ఎడపల్లి ఆసుపత్రి వైద్యుడు వినీత్ కుమార్, ఎడపల్లి సహకార సంఘం చైర్మన్ పోల మల్కారెడ్డి, మాజీ సర్పంచ్ మాణిక్ ఎల్లయ్య యాదవ్, ఎడపల్లి గ్రామ కార్యదర్శి బాలరాజు గౌడ్, ఏఎన్ఎం గంగామణి, ఆశా కార్యకర్తలు, అంగన్వాడి టీచర్లు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# విద్యుత్ ఉద్యోగులు జాగ్రత్తలు పాటించాలి

- హెచ్ఆర్‌డి అశోక్ కుమార్

సుల్తానాబాద్, మే 07 (జనంసాక్షి) : విద్యుత్ ఉద్యోగులు తగిన జాగ్రత్తలు తీసుకొని విధులు నిర్వహించాలని హెచ్.ఆర్.డి వరంగల్ సెక్షన్ ఆఫీస్ చీఫ్ జనరల్ మేనేజర్ ఇంచార్జ్ డైరెక్టర్ బి. అశోక్ కుమార్ అన్నారు. బుధవారం సుల్తానాబాద్ విద్యుత్ ఏఈ కార్యాలయం సందర్శించిన అనంతరం మాట్లాడుతూ, విద్యుత్ వారోత్సవాలలో భాగంగా ఉద్యోగులకు సూచనలు సలహాలు అందించారు. విద్యుత్ ప్రమాదాలు జరగకుండా ఉద్యోగులందరూ సేఫ్టీ బెల్టు, ఎర్త్ రాడు, సేఫ్టీ హెల్మెట్, వాడాలని ప్రమాదాలు జరగకుండా తగిన జాగ్రత్తగా తీసుకోవాలని సూచించారు. అనంతరం ఉద్యోగులు విద్యుత్ వారోత్సవాల పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి ఎస్సీ ఓపి మాధవరావు, సుల్తానాబాద్ ఏ డి ఈ శ్రీనివాస్, ఏ ఈ లు సుల్తానాబాద్, ఎలిగేడు, కనుకుల, కాట్నపల్లి, కిషోర్, సంపత్, సైపుద్దీన్, దామోదర్ రావు, లతోపాటు విద్యుత్ ఉద్యోగులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి భద్రత ఎక్స్‌గ్రేషియా చెక్కు

- అందజేసిన పోలీస్ కమిషనర్

ఖమ్మం (జనంసాక్షి) : ఖమ్మం పోలీస్ కమిషనర్ కార్యాలయంలో సెక్షన్ సూపరిండెంట్ గా భాధ్యతలు నిర్వహిస్తూ ఇటీవల మరణించిన యండీ. హనీఫ్ కుటుంబ సభ్యులకు రూ.14,98,610/- భద్రత ఎక్స్‌గ్రేసియా చెక్కు ను మంగళవారం పోలీస్ కమిషనర్ సునీల్ దత్ చేతులమీదుగా అందజేశారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ ...శాఖపరంగా ఎటువంటి సహాయ సహకారాలు అందించేందుకైన పోలీస్ అధికారులు అందుబాటులో వుంటారని అన్నారు. పోలీసు కుటుంబాలకు అన్ని విధాల ఆదుకుంటామన్నారు.

## దొంగతనం కేసులో నిందితునికి జైలు శిక్ష

పెద్దపల్లి, మే 7 (జనంసాక్షి) : 2024 వ సంవత్సరం లో పెద్దపల్లి పోలీస్ స్టేషన్ నందు నమోదు కాబడిన రెండు దొంగతనం కేసులలో నిందుతుడైన గుర్రం కోటేశ్వర్ రావు ఖమ్మం అనునతనికి రెండు కేసు ల నందు నేరం నిరూపణ అయినందున (జె ఎఫ్ సి ఎం) అతనికి 10 నెలల 4 రోజుల జైలు శిక్ష, రూ! 4000/- ఫైన్ విధించడం జరిగినది. అధికారుల ఆదేశానుసారం సాక్షులను సక్రమంగా కోర్టు నందు హాజరు పరిచి నేరస్థుడికి శిక్ష పడడంలో కీలక పాత్ర పోషించిన కోర్ట్ కానిస్టేబుల్ మహేందర్ రావు ని అభినందించారు.

## మురళీధర్ రావుకు ఘన నివాళి

సుల్తానాబాద్, మే 07(జనంసాక్షి) : స్వాతంత్ర సమరయోధులు రజాకారుల కాలంలో తన సత్తా ఎంతో చాటుకున్నటువంటి మహానుభావుడు స్వర్గీయ గట్టపల్లి మురళీధర్ రావు విగ్రహావిష్కరణ గట్టపల్లిలో పూర్తి చేసుకుని ఇప్పటికీ మూడు సంవత్సరాల అవుతున్న సందర్భంలో గట్టపల్లి మురళీధర్ రావుకు గ్రామ పక్షాన పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా గట్టపల్లి గ్రామ మాజీ సర్పంచ్ మాజీ ఎంపీటీసీ దన్నాయక్ దామోదర్ రావు, మాట్లాడుతూ గట్టపల్లి మురళీధర్ రావు గ్రామానికి కాకుండా రాష్ట్రానికి ఎనలేని సేవలు చేయడమే కాకుండా గరీబీ హటావో అనే నినాదంతో ఆనాడు భూస్వాములు పెత్తందారి వ్యవస్థను రూపుమాపే దిశలో పేదలకు న్యాయం చేసి గ్రామాలలో ఉన్నటువంటి హిందూ ముస్లిం క్రిస్టియన్స్ వ్యత్యాసాలు లేకుండా అందరినీ మమేకం చేసినటువంటి గొప్ప మహానుభావుడు అని కొనియాడారు. వారి కుమారుడు యోగ సంపత్ కుమార్ అందరి మన్నలను పొందుతూ ఒక రిటైర్డ్ ఉద్యోగాక కరాటే యోగాతోపాటు అనేక పుస్తకంలను రచించిన తండ్రి మురళీధర్ రావుజ్ఞాపకార్థం విగ్రహాన్ని ఆవిష్కరణ చేసుకొని ప్రతి సంవత్సరం కూడా ఏదో ఒక కార్యక్రమం చేపడుతూ ముందుకు పోతున్న టువంటి విషయమని గుర్తు చేసుకున్నారు.

# వాసవి మాత జయంతి వేడుకలు

సుల్తానాబాద్, మే 07 (జనంసాక్షి) : ఆర్యవైశ్యుల ఆరాధ్య దైవమైన వాసవి కన్యకా పరమేశ్వరి జన్మదిన వేడుకలు ఏడవ వార్షికోత్సవ వేడుకలు సుల్తానాబాద్ పట్టణంలోని వాసవి మాత దేవాలయంలో బుధవారం అంగరంగ వైభవంగా కన్నుల పండువగ జరిగాయి. ఈ సందర్భంగా దేవాలయంలో అర్చకులు ఉప్పర మల్యాల చంద్రశేఖర్ శర్మ ఆధ్వర్యంలో అర్చకులు రామయ్య, పోలాస అశోక్, సుబ్రమణ్యం, అంజు ప్రత్యేక పూజలు చేశారు. గణేష్ పూజతో ప్రారంభం కాగా హోమం, కుంకుమ పూజలు, అమ్మవారికి పాలాభిషేకం, ఒడి బియ్యం, అమ్మవారి పల్లకి సేవ వేడుకలు ఘనంగా జరిగాయి. హోమం పూజ కార్యక్రమంలో వాసవి మాత దేవాలయం చైర్మన్ చకిలం మారుతి లత, పట్టణ ఆర్యవైశ్య సంఘం గౌరవ అధ్యక్షులు కొమురవెల్లి రామ్మూర్తి సత్తెమ్మ, పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు కొమురవెల్లి భాస్కర్ లక్ష్మి, పట్టణ ఆర్యవైశ్య సంఘం మహిళా అధ్యక్షురాలు బాదం వాణి శంకర్, కొల్లూరి జనార్దన్ వసంత దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం జరిగిన అన్నదాన కార్యక్రమం లో పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం లో పెద్దపల్లి జిల్లా రైస్ మిల్లర్ల సంక్షేమ సంఘం అధ్యక్షులు నగునూరి అశోక్ కుమార్, మాడు రి ప్రసాద్, అయితు రమేష్, ఆర్యవైశ్య సంఘం జిల్లా కార్యదర్శి అల్లంకి లింగమూర్తి , పల్లకిషన్, శివాలయం చైర్మన్ అల్లంకి సత్యనారాయణ, అల్లంకి నందన్న ,కొమురవెల్లి (కేబి) శ్రీనివాస్, తోడుపునూరి రాజేంద్రప్రసాద్, పెద్దపల్లి జిల్లా ఆర్యవైశ్య యూత్ అధ్యక్షుడు పల్ల అనిల్, వాసవి క్లబ్ అధ్యక్షులు అల్లంకి హరీష్, సిరిపురం రమేష్, పుల్లూరి రమేష్, రామిడి రవీందర్, పలువురు పాల్గొన్నారు.

## క్లిష్టమైన శస్త్ర చికిత్సను విజయవంతంగా పూర్తి చేసిన వైద్య బృందానికి అభినందనలు

పెద్దపల్లి, మే 07(జనంసాక్షి) : క్లిష్టమైన శస్త్ర చికిత్సలను విజయవంతంగా జిల్లా ఆసుపత్రిలో నిర్వహించినందుకు గాను వైద్య బృందాన్ని జిల్లా కలెక్టర్ జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అభినందిస్తూ బుధవారం ఒక ప్రకటన విడుదల చేశారు. సుల్తానాబాద్ కు చెందిన నిట్టూరి మానస అనే మహిళకు గతంలో రెండు సీజేరియన్ ఆపరేషన్ లు జరిగాయని, గర్భ సంచి లో పెద్ద గడ్డలతో మహిళ తీవ్రమైనా కడుపు నొప్పి తో బాధ పడుతూ పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చిందని, మహిళకు అవసరమైన పరీక్షలు చేసి, మే 7 న గైనకాలాజిస్ట్ డా. ప్రవంతి, జనరల్ సర్జన్ , డా. సాయి ప్రసాద్, లాప్రోస్కోప్ సర్జన్ డా. అమర సింహ రెడ్డి, సూపరింటెండెంట్ డా. కె. శ్రీధర్, డా. రామం, డా. స్వాతి, డా. సౌరయ్య కలిసి ఆ మహిళకు లాప్రోస్కోప్ హిస్టక్టమ్ సర్జరీ విజయవంతంగా చేశారని తెలిపారు. జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో వివిధ రకాల స్పెషలిస్ట్ సేవలు, శస్త్ర చికిత్సలు విజయవంతంగా జరుగుతున్నాయని, అవసరమైన ప్రజలు వినియోగించుకోవాలని కలెక్టర్ ఆ ప్రకటనలో కోరారు.

# నేడు డిప్యూటీ సీఎం, మంత్రుల పర్యటన

- ప్రభుత్వ వైద్య కళాశాల నూతన భవన నిర్మాణ పనుల శంకుస్థాపనకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు
- ఖమ్మం కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్



ఖమ్మం (జనంసాక్షి) : గురువారం నిర్వహించనున్న ప్రభుత్వ వైద్య కళాశాల నూతన భవన నిర్మాణ పనుల శంకుస్థాపన కార్యక్రమం, మంత్రుల పర్యటనకు పకడ్బందీగా ఏర్పాట్లు పూర్తి చేశామని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. బుధవారం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, ఖమ్మం జిల్లా ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిని తనిఖీ చేశారు. డిప్యూటీ సీఎం, మంత్రుల పర్యటన ఏర్పాట్లను ఆదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ, సంబంధిత అధికారులతో కలిసి కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్, మాతా శిశు సంరక్షణ కేంద్రం, జిల్లా ఆసుపత్రిని కలియతిరిగి క్షుణ్ణంగా పరిశీలించారు. రోగులు, వారి బంధువులతో మాట్లాడారు. ఆసుపత్రి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. గురువారం జిల్లాలో వైద్యారోగ్యశాఖ సంబంధించిన వివిధ అభివృద్ధి కార్యక్రమాలకు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు, మంత్రులు దామోదర్ రాజనర్సింహ, తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, పార్లమెంట్ సభ్యులు, ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులు పాల్గొంటారని తెలిపారు. పర్యటనలో భాగంగా నూతనంగా నిర్మించే ప్రభుత్వ వైద్య కళాశాల భవనాలకు శంకుస్థాపన, పబ్లిక్ మీటింగ్ లో పాల్గొని, తర్వాత ఖమ్మం జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శిస్తారని, వైద్య ఆరోగ్య శాఖ పనితీరుపై జిల్లా కలెక్టరేట్ లో సమీక్ష సమావేశం నిర్వహిస్తారని కలెక్టర్ వివరించారు. మంత్రుల సమీక్ష నేపథ్యంలో అధికారులు పూర్తి స్థాయిలో సన్నద్ధం కావాలని, సంబందించిన పూర్తి వివరాలతో హాజరుకావాలని కలెక్టర్ సూచించారు. ఖమ్మం జిల్లా ఆసుపత్రికి అవసరమైన వైద్య పరికరాలు, స్టాఫ్, రోగులకు మెరుగైన సేవలు అందించేందుకు చేపట్టాల్సిన కార్యాచరణ ప్రతిపాదనలు సిద్ధం చేసుకోని వివరించాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. కిరణ్ కుమార్, వైద్య శాఖ ఇఇ ఉమామహేశ్వర రావు, వైద్య శాఖ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఈవిఎం గోడౌన్ ను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

నెలవారి తనిఖీల్లో భాగంగా జిల్లా కలెక్టరేట్ ఆవరణలో గల ఈ.వి.ఎం. గోడౌన్ ను జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి తో కలిసి బుధవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ గోడౌన్ రూం సీల్ ను పరిశీలించి, భద్రతా సిబ్బంది ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండాలని, భద్రతా సిబ్బంది షిఫ్టుల వారీగా డ్యూటీలో ఖచ్చితంగా సమయపాలన పాటించాలని ఆదేశించారు. అనంతరం తనిఖీ రిజిస్టర్ లో జిల్లా కలెక్టర్ సంతకం చేశారు. జిల్లా కలెక్టర్ వెంట ఎన్నికల విభాగం పర్యవేక్షకులు స్వామి, కలెక్టరేట్ ఎన్నికల డిటి అన్సారీ, సంబంధిత అధికారులు, తదితరులు ఉన్నారు.

# గ్రామీణ ప్రాంతాలకు ఇంధన వనరులు రావటం అద్భుతం

- ఎమ్మెల్యే రాజ్‌ఠాకూర్ మక్కాన్‌సింగ్..



రామగుండం (జనంసాక్షి): గ్రామీణ యువకులు పారిశ్రామిక వేత్తలుగా ఎదుగుతూ. గ్రామాలలోకి ఇందన వనరులైన పెట్రోల్ బంక్ లను ఏర్పాటు చేయటం అద్భుతమైన విషయమని రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మఖాన్ సింగ్ అన్నారు. అంతర్గాం మండలంలోని పెద్దంపేట గ్రామంలో కొలిపాక మమత. సుదర్శన్ రెడ్డి ల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన లక్ష్మి పెట్రోల్ బంక్‌ను. బుధవారం అయన చేతులమ మీదుగా రిబ్బన్ కట్ చేసి ప్రారంభించి మాట్లాడారు. గ్రామీణ ప్రజలకు సౌకర్యవంతంగా ఉండటమే కాకుండా గ్రామాల అభివృద్ధికి. యువతకు ఉపాధి అవకాశాలు సృష్టించవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు గుడి అశోక రెడ్డి. పెంద్రు హనుమాన్ రెడ్డి. పెండ్యాల మహేష్. మద్ది తిరుపతి గౌడ్. దీటి బాలరాజు. సింగం కిరణ్ గౌడ్. మేరుగు కుమార్. తదితరులు పాల్గొన్నారు.

## 1వ డివిజన్‌లో అభివృద్ధి పనులు ప్రారంభం

గోదావరిఖని (జనంసాక్షి) : రామగుండం నగరాన్ని అందమైన నగరంగా రూపొందించడమే కాకుండా స్థానికంగా ఉద్యోగ ఉపాధి అవకాశాలు పెంపొందించే దిశగా కృషి చేస్తున్నామని రామగుండం శాసన సభ్యులు ఎం ఎస్ రాజ్‌ఠాకూర్ అన్నారు. బుధవారం ఒకటవ డివిజన్ ఆబాది రామగుండంలో ఎన్‌టిపిసి సి ఎస్ఆర్ నిధులు రూ. 6 లక్షలతో ఆర్‌ఓ ప్లాంట్ నిర్మాణ పనులకు, రూ. 14.00 లక్షలతో వైకుంట ధామం ప్రహరీ గోడ నిర్మాణ పనులకు ప్రభుత్వ సలహాదారు (ప్రోటోకాల్) హర్కార వేణుగోపాల్ రావుతో కలిసి శంఖుస్థాపన చేసి, శిలాఫలకం ఆవిష్కరించారు. ఈ సంధర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ మంత్రివర్యులు శ్రీధర్‌బాబు, ప్రభుత్వ సలహాదారు వేణుగోపాల రావు, జిల్లాలోని పొరుగు నియోజకవర్గాల ఎంఎల్‌ఎల సహకారంతో సంయుక్తంగా కృషి చేసి రామగుండంలో విద్యుత్ ప్లాంట్‌తో పాటు రూ. 45 వేల కోట్ల రూపాయల విలువైన వివిధ ప్రాజెక్ట్‌లను తీసుకురావడం జరిగిందని అన్నారు. ప్రభుత్వ సలహాదారు (ప్రోటోకాల్) హర్కార వేణు గోపాల్‌రావు మాట్లాడుతూ ప్రభుత్వం చేపట్టిన వివిధ సంక్షేమపథకాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు), కమిషనర్ (ఎఫ్ఏసి) అరుణశ్రీ, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రామన్, తాజా మాజీ కార్పొరేటర్ బొంతల రాజేష్ తదితరులు పాల్గొన్నారు.




## ఆపరేషన్ సిందూర్..

### 10 వరకు పలు విమానాలు రద్దు



పహెల్గాం ఉగ్రదాడికి బదులుగా 'ఆపరేషన్ సిందూర్ పేరుతో భారత్ పాక్ పై పగ తీర్చుకుంది. పాకిస్థాన్, పీఓకేలోని 9 ఉగ్ర స్థావరాలపై మెరుపు దాడులకు పాల్పడింది. ఈ పరిణామాల దృష్ట్యా భారత గగనతలంలో కేం ద్రం ఆంక్షలు విధించింది. దీంతో, అనేక విమానసర్వీసులు రద్దయ్యాయి. ఈ క్రమంలోనే విమానాయాన సంస్థ ఇండిగో కీలక ప్రకటన చేసింది. మే 10 వరకు 165కు పైగా విమానాలను రద్దు చేస్తున్నట్లు ప్రకటించింది. ఎయిర్ స్పేస్ ఆంక్షలతో అమృత్‌సర్, బికనీర్, చండీగఢ్, ధర్మశాల, గ్వాలియర్, జమ్ము, జోధ్‌పూర్, కిషన్‌గఢ్, లేహ్, రాజ్‌కోట్, శ్రీనగర్ సహా పలు ఎయిర్‌పోర్టుల నుంచి మే 10 ఉదయం 5.30 గంటల వరకు 165కి పైగా విమాన సర్వీసులను రద్దు చేస్తున్నట్లు వెల్లడించింది. ప్రయాణికులు ఎప్పటికప్పుడు అప్‌డేట్‌లను చూసుకోవాలని తెలిపింది. ఆ విమాన ప్రయాణికులు రీషెడ్యూల్ లేదా టికెట్ క్యాన్సిల్ చేసుకునే సదుపాయం కల్పిస్తున్నట్లు వెల్లడించింది. ఇందుకు ఎలాంటి అదనపు ఛార్జీలు లేవని, క్యాన్సిల్ చేసుకుంటే పూర్తి రీఫండ్ కూడా ఇస్తామని పేర్కొంది.మరో విమానయానసంస్థ ఎయిర్‌ఇండియా కూడా ఇలాంటి ప్రకటనే చేసింది. మే 10 ఉదయం వరకు శ్రీనగర్, జమ్ము, లేహ్, జోధ్‌పూర్, అమృత్‌సర్, భుజ్, జామ్‌నగర్, రాజ్‌కోట్, చండీగఢ్ ఎయిర్‌పోర్టులకు తమ విమానాల రాకపోకలను నిలిపివేస్తున్నట్లు వెల్లడించింది. ప్రయాణికులకు వన్‌టైమ్ రీషెడ్యూల్ ఛార్జీల మినహాయింపు కల్పించింది. లేదా పూర్తి రీఫండ్ ఇస్తామని తెలిపింది. అంతేకాకుండా, స్పైస్‌జెట్, ఎయిర్‌ఇండియా ఎక్స్‌ప్రెస్, ఆకాశ ఎయిర్ విమనాలు కూడా రద్దయ్యాయి. అంతేకాకుండా, బుధవారం ఉదయం నుంచి దేశవ్యాప్తంగా 18 ఎయిర్ పోర్టులను తాత్కాలికంగా మూసివేశారు. శ్రీనగర్, లేహ్, అమృత్‌సర్, చండీగఢ్ సహా పలు ఎయిర్‌పోర్టుల్లో రాకపోకలు నిలిచిపోయాయి. దీంతో, ప్రయాణికులు అప్ డేట్స్ చూసుకోవాలని విమానయాన సంస్థలు వెల్లడించాయి

# లాభాల్లో ముగిసిన సూచీలు..


### 24,450 ఎగువకు నిఫ్టీ



ముంబయి: దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు లాభాల్లో మగిశాయి. విదేశీ మదుపర్ల కొనుగోళ్లు, అంతర్జాతీయంగా వాణిజ్య ఘర్షణలు తగ్గుముఖం పట్టిన వేళ మన సూచీలు రాణించాయి. భారత్-అమెరికా మధ్య కూడా త్వరలో వాణిజ్య ఒప్పందం కుదరొచ్చన్న అంచనాలు కూడా ఇందుకు తోడయ్యాయి. అంతర్జాతీయ విపణిలో క్రూడాయిల్ సరఫరాను పెంచేందుకు ఒపెక్ం దేశాలు నిర్ణయించడంతో చమురు ధరలు భారీగా తగ్గాయి. ఇది కూడా సెంటిమెంట్‌ను బలపరిచింది. అదానీ గ్రూప్ షేర్లతో పాటు ఎంపిక చేసిన బ్యాంక్, ఆటో షేర్లలో కొనుగోళ్ల మద్దతు కనిపించింది. సెన్సెక్స్ ఉదయం 80,661.62 పాయింట్ల వద్ద లాభాల్లో ప్రారంభమైంది. రోజంతా అదే ఒరవడి కొనసాగింది. ఇంట్రాడేలో 81,049.03 పాయింట్ల వద్ద గరిష్ఠాన్ని తాకింది. చివరికి 294.85 పాయింట్ల లాభంతో 80,796.84 వద్ద స్థిరపడింది. నిఫ్టీ సైతం 114 పాయింట్ల లాభంతో 24,461.15 వద్ద స్థిరపడింది. డాలరుతో రూపాయి మారకం విలువ 84.27గా ఉంది. సెన్సెక్స్ 30 సూచీలో అదానీ పోర్ట్స్, బజాజ్ ఫిన్‌సర్వ్, మహీంద్రా అండ్ మహీంద్రా, ఎటర్నల్, పవర్ గ్రిడ్ కార్పొరేషన్ షేర్లు లాభాల్లో ముగిశాయి.

# ఆర్థ గ్లోబల్ ఆపర్చునిటీస్ ఫండ్

- 6 రెట్లు ఎక్కువ రాబడి



హైదరాబాద్ (జనంసాక్షి) : ఆర్థ గ్లోబల్ అపర్చునిటీస్ ఫండ్ తన డిస్ట్రెస్డ్ ఫండ్స్‌లో పెట్టిన పెట్టుబడులకు ఆరు రెట్లు (6ఎక్స్) లాభాన్ని సాధించింది. హైదరాబాద్, 2025 -ఆర్థ గ్లోబల్ అపర్చునిటీస్ ఫండ్, మొదటి విదేశీ పోర్టుఫోలియో ఇన్వెస్టర్ (ఎఫ్ పిఐ), తన కార్యాలయాన్ని మారిషస్ నుంచి గిఫ్ట్ సిటీ, గాంధీనగర్‌కు మార్చింది. ఈ ఫండ్బాధాకరమైన ఆస్తులు, ప్రత్యేక పరిస్థితులపై దృష్టి సారిస్తూ, భారతదేశంలో నిరర్థకఆస్తుల (ఎన్ పిఏ) సెక్యూరిటీ రసీదుల్లో పెట్టుబడి నుంచి నిష్క్రమించింది. ఇది తన ప్రారంభ112 మిలియన్ డాలర్ల పెట్టుబడిపై 6 రెట్లు ఎక్కువ రాబడిని ఆర్జించింది. "మా పెట్టుబడిదారులకుఇంటర్నల్ రేట్ ఆఫ్ రిటర్న్ (ఐఆర్ఆర్) పెంచేందుకు తీసుకున్న రుణాలను తిరిగి చెల్లించిన తరువాత,మేము ఇప్పటివరకు 600 మిలియన్ డాలర్ల మొత్తాన్ని సంపాదించాము. ప్రారంభించినప్పటి నుంచికేవలం రెండు సంవత్సరాల్లో, ఆర్థ గ్లోబల్ అపర్చునిటీస్ ఫండ్‌లో మా పెట్టుబడిదారులకుఆరు రెట్లు ఎక్కువ రాబడిని అందించగలిగాం," అని మిస్టర్ సచిన్ సావ్రికర్, మేనేజింగ్ పార్టనర్,ఆర్థ భారత్ ఇన్వెస్ట్మెంట్ మేనేజర్స్ ఐఎఫ్ఎస్సి ఎల్ఎల్పి చెప్పారు. ఆర్థ గ్లోబల్ అపర్చునిటీస్ ఫండ్ అనేది 132.5 మిలియన్ డాలర్ల (సుమారు 1,100 కోట్లరూపాయలు) విలువ గల క్లోజ్డ్-ఎండ్ ఫండ్, ఇది 7 సంవత్సరాల గడువుతో, ఐఎఫ్ఎస్సి నిబంధనల ప్రకారం కేటగిరీ %×××% ఆల్టర్నేట్ ఇన్వెస్ట్‌మెంట్ ఫండ్ (ఎఐఎఫ్)గా వర్గీకరించబడింది. ఈ ఫండ్, అధికవిలువ కలిగిన ప్రైవేట్ మార్కెట్ లావాదేవీల ద్వారా, కార్యాచరణ ఆస్తుల మద్దతుతో నిరర్థకరుణాలను (ఎన్పిఎల్ఎస్) పొందడంలో ప్రత్యేకత కలిగి ఉంది. "మేము ప్రస్తుతం, ఇప్పటి వరకుగ్రహించిన మూలధనాన్ని తిరిగి అమలు చేయడం ద్వారా, ఫండ్ మిగిలిన జీవితకాలంలో మాపెట్టుబడిదారులకు రాబడిని పెంచడం కోసం మూడు కొత్త డిస్ట్రెస్డ్ పెట్టుబడి అవకాశాలనుఅంచనా వేస్తున్నాము" అని సచిన్ సావ్రికర్ తెలిపారు. ఈ మైలురాయి లావాదేవీ, సాధారణంగా ప్రైవేట్ ఈక్విటీ, వెంచర్ క్యాపిటల్ రంగాలలో కనిపించే ప్రత్యర్థి రాబడులనుప్రతిబింబిస్తూ, ఐబిసి కింద భారతదేశం డిస్ట్రెస్డ్అసెట్ రిజల్యూషన్ ఫ్రేమ్‌వర్క్ ప్రభావాన్ని హైలైట్ చేస్తుంది. "రుణదాతలు బకాయిలనువసూలు చేసుకోవడంలో ఐబిసి ప్రక్రియ తీసుకునే సమయం గురించి కొన్ని విమర్శలు ఉన్నప్పటికీ,మా లావాదేవీ ఆస్తుల స్మార్ట్ ఎంపిక ద్వారా పెట్టుబడిదారులు తమ పెట్టుబడులపై చాలా ఆకర్షణీయమైనఇంటర్నల్ రేట్ ఆఫ్ రిటర్న్ (ఐఆర్ఆర్)లను సాధించగలరని స్పష్టంగా చూపించింది," అని సచిన్సావ్రికర్ అన్నారు. ఆర్థ భారత్, అనుభవజ్ఞుడైన ప్రైవేట్ఈక్విటీ ప్రొఫెషనల్, మాజీ ఎస్ బిఐ మ్యూచువల్ ఫండ్ ఈక్విటీ ఫండ్ మేనేజర్ అయిన సచిన్ సావ్రికర్ స్థాపించిన సంస్థ. ఇప్పుడు ప్రధాన మంత్రి నరేంద్ర మోది ప్రతిపాదించినగిఫ్ట్ సిటీని ప్రపంచ స్థాయి అంతర్జాతీయ ఆర్థిక సేవల కేంద్రంగా అభివృద్ధి చేయాలన్నదృష్టికోణానికి అనుగుణంగా తన కార్యకలాపాలను అక్కడకు తరలించింది.

# స్థిరంగా పెట్రోధరలు

### అదే దారిలో గ్యాస్ సిలిండర్

**జనంసాక్షి:** నిత్యావసర వస్తువుల్లో ఒకటైన గ్యాస్ సిలిండర్ ధరలు అంతర్జాతీయ ముడి చమురు ధరలపై ఆధారపడి ఉంటాయి. ఈ ధరలను ప్రతి నెల ఒకటో తేదీన సవరిస్తుంటారు. ప్రతి నెలా 1 వ తారీకు రాగానే ధరలు తగ్గుముఖం పడతాయోమోనని సామాన్య ప్రజలు కొండంత ఆశతో ఎదురు చూస్తారు. కానీ గ్యాస్ సిలిండర్ ధరల్లో ఎలాంటి మార్పులు చేయకపోవడంతో వారికి నిరాశే మిగులుతుంది. అయితే రీసెంట్‌గా దేశవ్యాప్తంగా వంట గ్యాస్ ధరలు పెరిగాయి. 14.2 కేజీల గృహ వినియోగ సిలిండర్‌పై రూ.50 పెంచుతున్నట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలో నేడు తెలుగు రాష్ట్రాల్లో గ్యాస్ సిలిండర్ ధరలు ఎలా ఉన్నాయో ఇప్పుడు తెలుసుకుందాం.. హైదారాబాద్: రూ. 905,వరంగల్: రూ. 924, విశాఖపట్నం: రూ. 861,విజయవాడ: రూ. 875,గుంటూరు: రూ. 877 పెట్రోల్, డీజిల్ ధరలు గత కొంతకాలంగా స్థిరంగా కొనసాగుతున్నాయి. అయితే రీసెంట్‌గా దేశవ్యాప్తంగా లీటర్ పెట్రోల్, డీజిల్ ఎక్సైజ్ డ్యూటీని రూ.2 పెంచుతూ కేంద్ర ఉత్తర్వులు జారీ చేసిన విషయం తెలిసిందే.దీంతో వాహనదారులు ఆందోళనకు గురి అయ్యారు. కానీ, పెరిగిన పెట్రోల్, డీజిల్ ధరలపై కేంద్ర ప్రభుత్వం క్లారిటీ ఇచ్చింది. పెరిగిన ధరల ప్రభావం ప్రజలపై ఉండదని స్పష్టం చేసింది. ఎక్సైజ్ సుంకాన్ని ఆయిల్ కంపెనీలే భరిస్తాయని పేర్కొంది. దీంతో వాహనదారులు ఊపిరిపీల్చుకున్నారు. అయితే నేడు 1వ తారీకు కావడంతో ధరల్లో మార్పులు జరుగి రేట్లు తగ్గుతాయని వాహనదారులు ఆశ పద్దారు.

## గుడ్ల ధరలు

| హైదరాబాద్ | వరంగల్ |
|---|---|
| ₹ 4.80 | ₹ 4.82 |

## బంగారం ధరలు (10 గ్రాములు)

హైదరాబాద్

| | |
|---|---|
| ₹ 90,750 (22 క్యారెట్లు) | ₹ 99,000 (24 క్యారెట్లు) |

## వెండి ధరలు (కేజీ)

హైదరాబాద్

₹ 1,11,000

# హెచ్‌పీసీఎల్ లాభంలో వృద్ధి

- తుది డివిడెండు రూ.10.50

దిల్లీ: హిందుస్థాన్ పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్ (హెచ్‌పీసీఎల్), జనవరి-మార్చి త్రైమాసికంలో రూ.3,415.44 కోట్ల ఏకీకృత నికరలాభాన్ని నమోదు చేసింది. 2023-24 ఇదే కాల లాభం రూ.2,709.31 కోట్లతో పోలిస్తే, ఇది 26% అధికం. రిఫైనింగ్ మార్జిన్లు పెరగడం ఇందుకు నేపథ్యం. 2024 అక్టోబరు- డిసెంబరు లాభం రూ.2,543.65 కోట్లతో పోల్చినా.. సమీక్షా త్రైమాసికంలో మెరుగైంది. బ్యారెల్ ముడి చమురును ఇంధనంగా మార్చడం ద్వారా మార్చి త్రైమాసికంలో 8.44 డాలర్లను హెచ్‌పీసీఎల్ ఆర్జించింది. ఏడాదిక్రితం ఇదే సమయంలో ఇది 6.96 డాలర్లే. వంట గ్యాస్‌ను ఉత్పత్తి ధర కంటే తక్కువకు విక్రయించడం వల్ల హెచ్‌పీసీఎల్‌కు వచ్చిన నష్టాలను ప్రభుత్వం భర్తీ చేయనప్పటికీ, ఈ సంస్థ లాభం పెరగడం గమనార్హం. కార్యకలాపాల ద్వారా ఆదాయం రూ.1.18 లక్షల కోట్లకు తగ్గింది. ఏడాది క్రితం ఇదేకాలంలో ఆదాయం రూ.1.21 లక్షల కోట్లుగా ఉంది. విశాఖ రిఫైనరీలో 15 మి.ట. శుద్ధి: విస్తరణ అనంతరం ఆంధ్రప్రదేశ్‌లోని విశాఖ రిఫైనరీ పూర్తి ఉత్పత్తి సామర్థ్యంతో పనిచేస్తోందని, 15 మిలియన్ టన్నుల ముడి చమురును ప్రాసెసింగ్ చేసిందని వెల్లడించింది. 2024-25 ఆర్థిక సంవత్సరం మొత్తంమీద హెచ్‌పీసీఎల్ నికర లాభం సగానికి తగ్గి రూ.7,365 కోట్లకు పరిమితమైంది. రూ.10 ముఖ విలువ గల ఒక్కో షేరుకు రూ.10.50 (105%) తుది డివిడెండు ప్రకటించింది.

# నాటి మేఘ్‌దూత్ నుంచి నేటి 'సిందూర్' వరకు!



**జమ్ముకశ్మీర్‌పై దశాబ్దాలుగా వివాదాన్ని కొనసాగిస్తున్న పాకిస్థాన్ సీమాంతర ఉగ్రవాదాన్ని ప్రోత్సహిస్తూ భారత్‌పై ఉగ్రమూకలను ఉసిగొల్పుతున్న సంగతి తెలిసిందే. వీటికి దీటుగా స్పందిస్తున్న భారత్.. ప్రతీకార దాడులతో బుద్ధిచెబుతున్నప్పటికీ దాయాది దేశం తీరు మారడం లేదు. ఇటీవల పహల్గాంలోనూ పర్యటకులపై ఊచకోతకు పాల్పడింది. ప్రతీకారంగా పాక్ ఉగ్ర స్థావరాలపై భారత్ విరుచుకుపడింది. 'ఆపరేషన్ సిందూర్' పేరుతో దాడిచేసి పదుల సంఖ్యలో ముష్కర మూకలను మట్టుపెట్టింది. ఈ నేపథ్యంలో గత ఏడు దశాబ్దాల్లో పాక్‌పై- భారత్‌ల మధ్య చోటుచేసుకున్న కీలక సైనిక ఆపరేషన్లను పరిశీలిస్తే..**

### ఆపరేషన్ సిందూర్..

పహల్గాంలో ఏప్రిల్ 22న అక్కడి పర్యటకులపై దాడి చేసిన ఉగ్రవాదులు.. 26 మందిని ఊచకోత కోశారు. కన్నవారి, కట్టుకున్నవారి కళ్లముందే ప్రాణాలు తీసిన తీరు యావత్ ప్రపంచాన్ని కన్నీరు పెట్టించింది. దీనికి ప్రతీకారంగా ఆపరేషన్ సిందూర్ (%ూజూవతీఓఱశీఅ ూఱఅఎశీశీతీ%) చేపట్టిన భారత్.. పాకిస్థాన్‌తోపాటు పాక్ ఆక్రమిత కశ్మీర్‌లోని మొత్తం తొమ్మిది ఉగ్ర స్థావరాలపై దాడులు చేసింది. ఈ దాడుల్లో పదుల సంఖ్యలో ముష్కరులను భారత సైన్యం మట్టుపెట్టింది.

### బాలాకోట్.. 2019

పుల్వామాలో 2019 ఫిబ్రవరి 14న సీఆర్‌పీఎఫ్ సిబ్బందిపై దాడికి తెగబడిన ఉగ్రవాదులు.. 40 మంది సైనికులను పొట్టనపెట్టుకున్నారు. జైషే మహమ్మద్ ఈ దాడులు చేసినట్లు ప్రకటించుకుంది. దీనికి ప్రతీకారంగా బాలాకోట్‌లో జైషే ఉగ్ర స్థావరంపై ఫిబ్రవరి 26న భారత వాయుసేన వైమానిక దాడులు చేసింది. 1971 యుద్ధం తర్వాత పాకిస్థాన్ భూభాగంలోకి వెళ్లి దాడులు చేయడం అదే తొలిసారి.



### సర్జికల్ స్ట్రైక్స్.. 2016

2016 సెప్టెంబర్‌లో జమ్మూకశ్మీర్ ఉరిలోని భారత సైనిక స్థావరంపై మిలిటెంట్లు దాడులకు తెగబడి 19 మందిని చంపేశారు. అనంతరం పది రోజుల తర్వాత వ్యూహాత్మకంగా స్పందించిన భారత సైన్యం.. పీవోకేలో ఉన్న ఉగ్ర స్థావరాలపై సర్జికల్ స్ట్రైక్స్ (%ూబతీస్త్రఱషaశ్రీ ర్‌తీఱఓవం%) నిర్వహించింది. అనేక మంది ఉగ్రవాదులను అంతం చేసింది. సీమాంతర ఉగ్రవాదాన్ని అంతం చేయడంలో సరికొత్త పంథాను అనుసరిస్తున్నట్లు ఆ ఘటనతో భారత్ నిరూపించుకుంది.

### 'ఆపరేషన్ విజయ్'.. 1999

జమ్మూకశ్మీర్ కార్గిల్ సెక్టార్‌లో పాక్‌సైన్యం అక్రమంగా చొరబడింది. దీంతో భారత్ ఆపరేషన్ విజయ్ (%ూజూవతీఓఱశీఅ ఎఱయఱం%)ను చేపట్టింది. భారత్ వాయుసేన కూడా సైన్యానికి తోడ్పాటు అందించింది. భీకర యుద్ధంలో పైచేయి సాధించిన భారత్.. జులై నాటికి ఆ భూభాగాన్ని తిరిగి స్వాధీనం చేసుకుంది. అందుకే జులై 26ను కార్గిల్ విజయ్ దివస్‌గా నిర్వహించుకుంటున్నాం.

### ఆపరేషన్ మేఘ్‌దూత్..

లద్దాఖ్‌లోని సియాచిన్ గ్లేసియర్‌లో కీలక ప్రాంతాలను స్వాధీనం చేసుకునేందుకు 'ఆపరేషన్ మేఘ్‌దూత్'ను భారత్ చేపట్టింది. సాల్టోరో రిట్జ్‌పై పైచేయి సాధించిన భారత బలగాలు.. ఆ ప్రాంతంలో శాశ్వత స్థావరాన్ని ఏర్పాటు చేశాయి. అత్యంత ఎత్తైన ప్రదేశంలోని ఆ యుద్ధభూమి భారత్‌కు ఓ వ్యూహాత్మక కేంద్రంగా మారింది. ఇప్పటికీ అక్కడ మన బలగాల గస్తీ ఉంటుంది.

### ఆపరేషన్ ట్రైడెంట్.. 1971

తూర్పు పాకిస్థాన్‌లో హింసాత్మక ఘటనలు చోటుచేసుకుంటున్న వేళ.. భారత్‌పై పాకిస్థాన్ దాడులకు తెగబడింది. ఇది కాస్త ఇరుదేశాల మధ్య యుద్ధానికి దారితీసింది. అదే సమయంలో 1971 డిసెంబర్ 4న.. కరాచీ నౌకాశ్రయం లక్ష్యంగా భారత్ నౌకాదళం 'ఆపరేషన్ ట్రైడెంట్' చేపట్టింది. రంగంలోకి దిగిన భారత్ క్షిపణి బోట్లు.. ఊహించని రీతిలో పాక్ నౌకాదళ ఆస్తులు, ఇంధన నిల్వలను ధ్వంసం చేశాయి. ఆ యుద్ధంలో భారత్ నౌకాదళం ఆధిపత్యం కనబరచింది. చివరకు బంగ్లాదేశ్ ఏర్పాటుతో ఆ యుద్ధం ముగిసింది.

### పాక్..ఆపరేషన్ జిబ్రాల్టర్.. 1965

కశ్మీర్‌ను ఆక్రమించాలనుకునే ఉద్దేశంతో పాకిస్థాన్ సైన్యం 1965లో సైనిక చర్య చేపట్టింది. పాక్ సైనికులు, తిరుగుబాటు దారులు మారువేషంలో కశ్మీర్‌లోకి చొరబడేందుకు చేపట్టిన కోవర్ట్ ఆపరేషన్ ఇది. దానికి ఆపరేషన్ జిబ్రాల్టర్ పేరు పెట్టారు. దీనిని భారత్ సైన్యం దీటుగా తిప్పికొట్టింది. భారత్-పాక్ మధ్య రెండో అతిపెద్ద యుద్ధానికి దారితీసింది. ఐరాస నిర్దేశించిన కాల్పుల విరమణ, 1966లో తాష్కెంట్ ఒప్పందంపై సంతకాలు చేయడంతో ఆ ఘర్షణకు ముగింపు పడింది.

### భారత్-పాక్ తొలియుద్ధం..

భారత్-పాక్‌లు స్వాతంత్ర్యం పొందిన కొన్ని నెలలకే ఇరుదేశాల మధ్య ఘర్షణ ఏర్పడింది. దీనినే మొదటి కశ్మీర్ యుద్ధంగా పేర్కొంటారు. పాకిస్థాన్ మద్దతున్న ట్రైబల్ మిలీషియా దళాలు కశ్మీర్‌ను ఆక్రమించాయి. అప్పుడు అక్కడి మహారాజు భారత్‌లో చేరడానికి సంసిద్ధత వ్యక్తం చేశారు. దీంతో ఆ ప్రాంతాన్ని రక్షించేందుకు భారత్ బలగాలను అక్కడికి పంపించడంతో ఇరుదేశాల మధ్య యుద్ధం మొదలైంది. 1948 వరకు ఇది కొనసాగింది. ఐరాస జోక్యంతో ఇరుదేశాలు కాల్పులు విరమించాయి. జమ్మూకశ్మీర్‌లో మూడింట రెండొంతుల భూభాగం భారత్ స్వాధీనం చేసుకోగా.. మిగతా భాగం పాక్ నియంత్రణలో ఉండిపోయింది. దాన్నే పాకిస్థాన్ ఆక్రమిత కశ్మీర్ గా పేర్కొంటున్నాం.

# ఎవరీ కల్నల్ సోఫియా, వింగ్ కమాండర్ వ్యోమికా ?





ఢిల్లీ: పహల్గాం ఉగ్రదాడి నేపథ్యంలో భారత దళాలు చేపట్టిన ఆపరేషన్ సిందూర్ విజయం వంతంగా ముగిబీసింది. పాకిస్తాన్‌తో పాటు పాక్ ఆక్రమిత కశ్మీర్‌లో మంగళవారం అర్ధ రాత్రి భారత భద్రతా దళాలు ఆర్మీ,నేవీలు సంయుక్తంగా ఆపరేషన్ సిందూర్‌ను చేపట్టాయి. ఆపరేషన్‌లో భాగంగా లక్షిత దాడుల్ని అరగంటలోపు నేలమట్టం చేసింది. 9స్థావరాల్లో ఉన్న 80 మందికి పైగా ఉగ్రవాదుల్ని మట్టిలో కలిపేశాయి. అనంతరం ఆపరేషన్ సిందూర్‌పై మీడియా సమావేశం జరిగింది. ఈ ఆపరేషన్‌కు సారథ్యం వహించిన భారత సశస్త్ర దళాల్లో ఇద్దరు సీనియర్ మహిళా అధికారులు వింగ్ కమాండర్ వ్యోమికా సింగ్, కర్నల్ సోఫియా ఖురేషీ,విదేశాంగ కార్యదర్శి విక్రమ్ మిస్రిలు మీడియా సమావేశంలో పాల్గొన్నారు. ఆపరేషన్ సిందూర్‌కు నాయకత్వం వహించిన సశస్త్ర దళాలకు నాయకత్వం వహించిన వింగ్ కమాండర్ వ్యోమికా సింగ్, కర్నల్ సోఫియా ఖురేషీలు ఉగ్రమూకల్ని ఎలా మట్టుబెట్టామన్నది వెల్లడించారు. దాడి దృశ్యాలకు సంబంధించిన వీడియోల్ని బహిర్గతం చేశారు. దీంతో ప్రపంచ మొత్తం ఈ ఇద్దరి మహిళా అధికారులు గురించి చర్చ మొదలైంది. కల్నల్ సోఫియా ఖురేషీ ఇండియన్ ఆర్మీలోని త్రివిధ దళాలలైన ఆర్మీలోని సిగ్నల్ కోర్‌కి చెందిన కల్నల్ సోఫియా ఖురేషీ. అనేక సాహసోపేతమైన విజయాలతో సైనిక చరిత్రలో తన స్థానాన్ని సుస్థిర పరుచున్నారు. ఆర్మీ కల్నల్ హోదాలో ఆపరేషన్ సిందూర్‌కు ముందుండి నాయకత్వం వహించారు. 2016 మార్చిలో అప్పటి లెఫ్టినెంట్ కర్నల్ ఖురేషీ భారత్ ఆతిథ్యమిచ్చిన ఫోర్స్ 18 అనే బహుళజాతీయ సైనిక విన్యాసంలో భారత సైన్యం తరఫున ఒక దళానికి నాయకత్వం వహించిన తొలి మహిళా అధికారిగా చరిత్ర సృష్టించారు. ఈ విన్యాసం మార్చి 2 నుండి 8 వరకు పుణేలో జరిగింది. ఇందులో ఆసియన్ దేశాలతో పాటు జపాన్, చైనా, రష్యా, యుఎస్, దక్షిణ కొరియా, న్యూజిలాండ్, ఆస్ట్రేలియా వంటి 18 దేశాలు పాల్గొన్నాయి. ఈ విన్యాసంలో పాల్గొన్న దళాల్లో, లెఫ్టినెంట్ కర్నల్ ఖురేషీ మాత్రమే మహిళా కమాండర్‌గా ఉండడం ఆమె నాయకత్వ నైపుణ్యానికి నిదర్శనం. ఆమె నేతృత్వంలోని 40-సభ్యుల భారత దళం శాంతి భద్రతలను కాపాడేందుకు, సంఘర్షణ లేదా సంఘర్షణానంతర ప్రాంతాలకు సైనిక సిబ్బందిని మోహరించి ఉద్రిక్తత పరిస్థితులను తగ్గించే విభాగమే ఈ పీస్ కీపింగ్ ఆపరేషన్స్ ఈ పీకేవో ఆపరేషన్స్‌లో కీలక పాత్ర పోషించారు. హ్యూమానిటేరియన్ మైన్ యాక్షన్ వంటి కీలక శిక్షణ కార్యక్రమాల్లో పాల్గొంది. దేశవ్యాప్తంగా అనుభవజ్ఞులైన పీస్ కీపింగ్ శిక్షణాదారులలోంచి ఆమెను ఎంపిక చేశారు. 2006లో, యుఎన్ శాంతి పరిరక్షణ మిషన్ (కాంగో) లో మిలిటరీ అబ్జర్వర్‌గా పనిచేశారు. 2010 నుంచి ఆమె పీకేవోలో కొనసాగుతూ వచ్చారు. అందులో ఆమె విశేష సేవలు అందిస్తున్నారు.ఆమె తాత సైన్యంలో సేవలందించగా, ఆమె భర్త కూడా మెకనైజ్డ్ ఇన్ఫెంట్రీకి చెందిన అధికారి. ఈ విధంగా ఆమె కుటుంబం సైనిక సేవలతో ముడిపడింది వింగ్ కమాండర్ వ్యోమికా సింగ్, భారత వైమానిక దళానికి చెందిన పైలట్. ఆపరేషన్ సిందూర్‌లో పాకిస్తాన్, పాకిస్తాన్ ఆక్రమిత కశ్మీర్‌లో ఉన్న ఉగ్రవాద శిబిరాలపై వైమానిక దాడులు ఈమె నేతృత్వంలోనే జరిగాయి.వ్యోమికా సింగ్ విషయానికొస్తే.. వ్యోమిక అంటే ఆకాశపు కుమార్తె అని అర్థం. ఆ పేరులో ఆమె చిన్ననాటి కల ప్రతిబింబిస్తుంది. చిన్నప్పటి నుంచే ఆమెకు పైలట్ కావాలనే సంకల్పం ఉండేది. స్కూల్ రోజుల్లోనే ఆమె ఎన్‌సీసీలో చేరి, తరువాత ఇంజినీరింగ్ పూర్తి చేశారు. కుటుంబంలో మొదటిసారిగా సైన్యంలో చేరిన వ్యక్తిగా ఆమె పేరు గడించారు. 2019 డిసెంబర్ 18న, ఆమెకు శాశ్వత కమిషన్ లభించి, హెలికాప్టర్ పైలట్‌గా ఐఏఎఫ్‌లో ఆమె ప్రయాణం అధికారికంగా ప్రారంభమైంది. వింగ్ కమాండర్ వ్యోమికా సింగ్ ఇప్పటివరకు 2,500కు పైగా ఫ్లయింగ్ గంటలు పూర్తి చేశారు. చేతక్, చీటాహ్ వంటి హెలికాప్టర్లను నడిపుతూ, జమ్మూ కాశ్మీర్ లోని ఎత్తయిన ప్రాంతాలు నుండి, ఈశాన్య భారతదేశంలోని గిరిజన ప్రాంతాల వరకూ సేవలందించారు. 2020లో అరుణాచల్ ప్రదేశ్‌లో, ప్రాణాపాయ పరిస్థితుల్లో సామాన్యులను రక్షించేందుకు ఆమె ఒక కీలకమైన రెస్క్యూ ఆపరేషన్‌ను విజయవంతంగా నిర్వహించారు. 2021లో ఆమె మౌంట్ మనిరంగ్ పైకి ప్రయాణించిన త్రివిధ దళాల మహిళా ఎక్స్‌పిడిషన్‌లో పాల్గొన్నారు.

# ప్రతిభగల పిల్లలను తల్లిదండ్రులు ప్రోత్సహించాలి

**వరంగల్పో లీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్**

**వరంగల్ (జనంసాక్షి )**



ప్రతిభ వున్న పిల్లల పట్ల వారి తల్లిదండ్రులు ప్రోత్సహించి పిల్లల అభ్యున్నతికి కృషి చేయాలని వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ అన్నారు. బుధవారం ఇండియా బుక్ అఫ్ రికార్డ్స్ లో స్థానం సంపాదించుకున్న ఎస్.ఐ కుమారుడిని వరంగల్ పోలీస్ కమిషనర్ అభినందించారు. హసన్‌పర్తి పోలీస్ స్టేషన్ ఎస్.ఐగా పనిచేస్తున్న దామెరుప్పుల దేవేందర్ తనయుడు మాస్టర్ దామెరుప్పుల అక్షిత్ రవీంద్ర ఠాగూర్ వ్రాసిన 'వేర్ ది మైండ్ ఈజ్ విట్ అవుట్ ఫీయర్" రచనను ఏడు భాషల్కైన తెలుగు ,కన్నడ, హిందీ,బెంగాలి,మరాఠితో పాటు ఇంగ్లీష్,స్పానిష్ భాషల్లో మూడు నిమిషాల పది గడియల్లో కంఠస్థంతో ఆనర్గళంగా చెప్పి ఇండియా బుక్ ఆఫ్ రికార్డులో స్థానం సాధించాడు. ఈ సంస్థవారు ఇటీవల మాస్టర్ అక్షిత్ పేరును ఇండియా బుక్ అఫ్ రికార్డ్స్ నమోదు చేసినట్లుగా జారీ చేసిన ధృవీకరణ పత్రాన్ని వరంగల్ పోలీస్ కమిషనర్ చేతుల మీదుగా మాస్టర్ అక్షిత్‌కు అందజేసారు. ఈ సందర్భంగా అక్షిత్ సాధించిన ఘనతను పోలీస్ కమిషనర్ ప్రత్యక్షంగా తిలకించి మాస్టర్ అక్షిత్‌తో పాటు తల్లిదండ్రులు దేవేందర్, స్వప్న, మెంటర్ కోమనేని రఘును పోలీస్ కమిషనర్ అభినందించాడు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ విధినిర్వహణ భాగంగా పోలీసులు బీజీగా వున్న తమ పిల్లల అభ్యున్నతి కొసం కొద్ది సమయాన్ని కేటాయిస్తూ తమ పిల్లలను ఉన్నత స్థానాల్లో నిలుపుతున్న పోలీస్ అధికారులకు ప్రత్యేక అభినందనలు తెలిపారు.

# ఆశించిన స్థాయిలో పుష్కర పనులు జరగడం లేదు

**దేవాదాయ శాఖ కమిషనర్ వెంకట్రావు**

**కాళేశ్వరం, మే 07, ( జనం సాక్షి)**



ఊహించింది చూసింది ఒకలా ఉందని, పనులు సకాలంలో పూర్తి చేయకపోతే కఠిన చర్యలు ఎదుర్కోవడానికి సిద్ధంగా ఉండాలని దేవాదాయ శాఖ కమిషనర్ వెంకట్రావు అధికారులను కాంట్రాక్టర్లను హెచ్చరించారు. ఆశించిన స్థాయిలో పుష్కర పనులు జరగడం లేదు అని 24 గంటలు మూడు షిఫ్టులలో పుష్కర పనులు జరగాలని ఆయన తెలిపారు. బుధవారం కాళేశ్వరం వద్ద జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, ఎస్పి కిరణ్ ఖరే, దేవాదాయ శాఖ అధికారులతో కలిసి సరస్వతి పుష్కరాల ఏర్పాట్లను దేవాదాయ శాఖ కమిషనర్ వెంకట్ రావు పరిశీలించారు. ఈ సందర్భంగా విఐపి ఘాట్‌లు, గోదావరి ఘాట్‌లు, టెంట్ సిటీ, గోదావరి హారతి ప్రాంతం, సరస్వతి మాత విగ్రహం నెలకొల్పే ప్రాంతము, పుష్కర స్నానాల ప్రాంతం, 100 గదుల సత్రం, హెలిప్యాడ్ తదితర ఏర్పాట్లను ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి రోజు చాలా ముఖ్యమని రాష్ట్ర ప్రభుత్వం చాలా ప్రతిష్టాత్మకంగా సరస్వతి పుష్కరాలు నిర్వహిస్తున్నదని ప్రాధాన్యతను గమనించి పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. మంగళవారం హైదరాబాద్ లో సీఎం పుష్కరాల ఏర్పాటు పనులను అడిగి తెలుసుకున్నారని, బాధ్యత తీసుకోవాలని సూచించారని తెలిపారు. పనుల్లో జాప్యం జరిగితే చర్యలు తప్పవని హెచ్చరించారు. జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ.. పుష్కరాల ప్రారంభం రోజున ముఖ్యమంత్రి వస్తున్నారని, సరస్వతి మాతా విగ్రహం ప్రారంభోత్సవం, పుష్కర స్నానం, దర్శనం, హారతి కార్యక్రమంలో పాల్గొంటారని తెలిపారు. 5 సెక్టార్లు, 18 జోన్లు గా విభజించి పారిశుద్ధ్య కార్యక్రమాలు చేపట్టేందుకు చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, దేవాదాయ శాఖ ఆర్జేసి రామ కృష్ణారావు, ఇరిగేషన్, పీఆర్, ఆర్ డబ్ల్యూఎస్, దేవాదాయ, విద్యుత్తు, వైద్య ఆరోగ్య శాఖ, డిఆర్డీఓ, సమాచార శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## భూ సమస్యలు లేని గ్రామాలుగా

# తీర్చిదిద్దుకోవాలి



**జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద..**

**ఇల్లంద వ్యవసాయ మార్కెట్లో కొనుగోలు కేంద్రాన్ని పరిశీలన**

**వరంగల్ ప్రతినిధి, మే 7 ( జనంసాక్షి):**

భూ భారతి చట్టం ద్వారా అన్నదాతలు శాశ్వతంగా భూసమస్యలను పరిష్కరించుకుని గ్రామాలను భూ సమస్యలు లేని పల్లెలుగా తీర్చిదిద్దుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద సూచించారు. బుధవారం భూ భారతి పైలట్ ప్రాజెక్ట్ అమలవుతున్న వర్ధన్నపేట మండలం కట్రియాల, ఇల్లంద గ్రామాల్లో నిర్వహించిన భూభారతి సదస్సుల్లో పాల్గొని రైతులకు చట్టంపై అవగాహన కల్పించి, వారి సందేహాలను నివృత్తి చేసి, భూ సమస్యలపై రైతులు చేసుకొన్న దరఖాస్తులను పరిశీలించి పరిష్కారానికి అధికారులకు పలు సూచనలు చేశారు . రెవెన్యూ సదస్సులు నిర్వహించారు. కలెక్టర్ డాక్టర్ సత్య శారద ఆయా గ్రామాల రైతులతో మాట్లాడారు. వారు ఎదుర్కొంటున్న భూ సమస్యలను తెలుసుకున్నారు. భూ భారతిపై అవగాహన కల్పించి,

వారి సందేహాలను నివృత్తి చేశారు. ఇల్లంద వ్యవసాయ మార్కెట్లో గల ఐకెపి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని కలెక్టర్ పరిశీలించారు. వాతావరణ పరిస్థితుల దృష్ట్యా టార్పాలిన్ అందుబాటులో ఉంచుకొని ధాన్యం తడవకుండా తగు జాగ్రత్తలు తీసుకోవలసిందిగా సూచించారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెంటనే రావాణా జరిగేలా చూడాలని మిల్లర్లకు సూచించారు. ఈ కార్యక్రమాల్లో డిఆర్ఓ విజయలక్ష్మి, డిఎం సివిల్ సప్లై సంధ్యారాణి, జిల్లా మార్కెటింగ్ అధికారి సురేఖ, తహసీల్దార్ విజయసాగర్, ఆర్డీఓ కార్యాలయ ఏవో రమేష్ సంబంధిత అధికారులు, రైతులు పాల్గొన్నారు.

# మరోసారి ప్రకృతి ప్రకోపం రైతు ఆశలు ఆవిరి

**బెల్లంపల్లి, మే 7, (జనంసాక్షి )**



: ప్రకృతి మరోసారి ప్రకోపించింది. ప్రకృతి ప్రకోపించడంతో మామిడి రైతు ఆశలు ఆవిరయ్యాయి. పూతకు ముందే మబ్బులు రావడంతో పూతంతా నేలరాలి కనీసం ఇరవై శాతం కూడా అసలే దిగుబడి రాలేదు. వచ్చిన ఇరవై శాతంలో వారం రోజుల్లో మూడు సార్లు గాలి దుమారం, అకాల వర్షం కురవడంతో మామిడి రైతుల ఆశలు నిరాశగా మిగిలాయి. బుధవారం తెల్లవారుజామున బెల్లంపల్లి నియోజకవర్గం నెన్నెల మండల కేంద్రంతో పాటు, మన్నెగూడెం, ఖర్జీ, జంగాల్ పేట, దమ్మిరెడ్డి పేట, నందులపల్లి, ఘన్పూర్, చిత్తపూర్, ఆవడం, మైలారం, గొల్లపల్లి గ్రామాల్లో వేలాది ఎకరాల్లో మామిడి నేలరాలి రైతు ఆశల్ని నేలకూల్చాయి. కేవలం వారం రోజుల వ్యవదిలో మూడు సార్లు పెను గాలిదుమారం రావడంతో పంట మొత్తం నేలరాలి రైతుకు నష్టాల్ని మిగిల్చాయి. మొదటి రెండు సార్లు వీచిన పెను గాలి దుమారాలకు ఎనభై శాతం పంట నష్టపోగా మిగిలిన 20 శాతం మామిడి పంట బుధవారం తెల్లవారుజామున వీచిన పెను గాలులకు కాస్తో కుస్తో ఉన్న ఆమాత్రం పంటకూడా పూర్తిగా నేలరాలి కడగండ్లను మిగిల్చింది. మామిడి రైతుల బాధ ఇలా ఉంటే మండలంలో ఎక్కువ శాతం మామిడి తోటలు ఉండటం వల్ల చాలా మంది యువత మామిడి పంటను కౌలుకు ( గుత్త ) కు తీసుకొని నాగపూర్, చంద్రాపూర్, హైదరాబాద్ మార్కెట్లకు తరలించి ఉపాధి పొందుతున్నారు. ఈరైతులు లక్షలాది రూపాయలు రైతుకు పూతకు ముందే చెల్లించి అగ్రిమెంట్ చేసుకొని పంటకు సంబందించిన మందులు వేసి, దుక్కులు దున్ని దిగుబడి వచ్చిన తర్వాత దిగుబడిని విక్రయించి ఉపాధి పొందుతారు. కానీ ఈసారి లాభం దేవుడెరుగు కనీసం మందుల ఖర్చులు, కూలీల ఖర్చు, కావలి ఖర్చు కూడా వచ్చేలా లేదని, మండల వ్యాప్తంగా రెండు మూడు కోట్ల రూపాయల మేర నష్టపోయినట్లు కౌలు రైతులు తమ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం రైతులతో పాటు కౌలు రైతులకు నష్టపరిహారం అందించి ఆదుకోవాలని కోరుతున్నారు. లేనట్లయితే కౌలు రైతులు అప్పుల పాలై ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితులు నెలకొన్నాయని వారు తమ దీనగాథ వెళ్ళబోసుకున్నారు.

# పేరుకు ఫ్రీడమ్.. అంతా ఆగమాగం

**పేరుకుపోయిన చెత్తా చెదారం..**

**సంచరిస్తున్న పశువులు**

**ఇదీ కలెక్టరేట్ లోని ఫ్రీడం పార్కుల దుస్థితి**

**ఆదిలాబాద్ ప్రతినిది (జనంసాక్షి)**




: ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో కలెక్టరేట్ కార్యాలయ ఆవరణలో ఉన్న డైమండ్ జూబ్లీ పార్క్ ఫ్రీడం పార్క్ పేరుతో గతంలో ఆదిలాబాద్ పురపాలక సంఘం ఆద్వర్యంలో 75 స్వతంత్ర భారత వజ్రోత్సవాల సందర్భంగా కలెక్టరేట్ కార్యాలయంలో రెండు ఫ్రీడం పార్క్ లను ఏర్పాటు చేశారు. ఇప్పుడు వాటి పరిస్థితి అధ్వాన్నంగా తయారైంది. ఆదరణ లేక పట్టించుకునే వారు కానరాక నిరాదరణకు గురవుతుంది. పార్కు లోపల గడ్డి,
పూల మొక్కలు ఎండిపోయి కలాహీనంగా మారిపోయింది. అంతే కాదు పార్కు లో చెత్తా చెదారం ప్లాస్టిక్ కవర్ల కుప్పలు పేరుకపోయి ఉండడం తో పార్కు పరిస్థితి అస్తవ్యస్తంగా మారిపోయి దర్శనం ఇస్తుంది. చెత్తను తినడానికి బర్రెలు కలక్టరేట్ లోకి ప్రవేశిస్తున్నాయి. జిల్లా కలెక్టర్ తోపాటు ఎందరో మంది ఉన్నతాధికారులు ప్రతినిత్యం కార్యాలయం కు వస్తూ పోతుంటారు. అంతే కాదు మొదటగా వారికి దర్శనం ఇచ్చేది ఈ పార్క్. కానీ ఏ ఒక్క అధికారి కూడ దీనిపై దృష్టి సారించకపోవడం గమనార్హం. ఇక పురపాలక సంఘం అధికారులు ఈ పార్కు వైపుకన్నెత్తి కూడా చూడకపోవడం విస్మయానికి గురిచేస్తోంది. ఎవరూ పట్టించుకోక పోవడంతో పార్కు బోసి పోయి



ఎందుకూ పనికి రాకుండా పోతుంది.

**కనిపించని ఫ్రూట్స్ ప్లాంటేషన్ మొక్కలు**

సమావేశ మందిరం పక్కనే ఏర్పాటు చేసిన ఫ్రీడం పార్కు ఫ్రూట్స్ ప్లాంటేషన్ లో ఎక్కడ కూడా ఫ్రూట్ మొక్కలు కనిపించడం లేదు. అంతా ఎండిపోయిన గడ్డి తప్ప, ఉన్న కాస్త మొక్కలన్ని నీరు లేక ఎండిపోయి దర్శనం ఇస్తున్నాయి. పేరుకే ఫ్రూట్స్ ప్లాంటేషన్ గా మిగిలిపోయింది. మొక్కలకు నీరు అందించకపోవడం కారణంగా పెరుగుతున్న దశలోనే ఎండిపోతున్నాయి. పురపాలక సంఘం అదికారులు ఈ రెండు పార్కుల వైపు దృష్టి సారించక పోవడం కారణంగా ఫ్రీడం పార్క్ ల పరిస్థితి దయనీయంగా మారింది. సాక్షాత్తు
జిల్లా కలెక్టర్ ఉంటున్న కార్యాలయం ఆవరణలో ఉన్న పార్కుల పరిస్థితి ఇలా ఉండడం చూసి పలువురు ప్రజలు ముక్కున వేలేసుకుంటున్నారు. పార్కులు ఇలావుంటే పురపాలక సంఘం అదికారులు ఏం చేస్తున్నారని ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా పురపాలక సంఘం అదికారులు ఫ్రీడం పార్క్ ల వైపు దృష్టి సారించి చక్క దిద్దాల్సిన అవసరం ఉంది.

# అంబులెన్స్‌లోనే ప్రసవం



**పెద్ద కొడప్గల్ మే 07 (జనంసాక్షి)**

పెద్ద కొడప్గల్ మండలంలోని కాటేపల్లి గ్రామానికి చెందిన మెనూరి లక్ష్మికి బుధవారం ఉదయం పురిటి నొప్పులు రావడంతో కుటుంబ సభ్యులు 108కి సమాచారం అందించారు. 108 అంబులెన్స్ సకాలంలో చేరుకొని పిట్లం ప్రభుత్వ ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలో కాటేపల్లి చౌరస్తా వద్ద లక్ష్మి 2 కిలోల 500 గ్రాముల ఆడ శిశువుకు జన్మనిచ్చింది. తల్లి, బిడ్డ క్షేమంగా ఉన్నట్లు ఈఎంటీ ఎన్. బాలరాజు తెలిపారు. తదనంతరం పిట్లం ప్రభుత్వ ఆసుపత్రిలో చేర్పించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈఎంటీ ఎన్. బాలరాజు, పైలెట్ సాయిలు, ఆశా సుశీల, కుటుంబ సభ్యులు ఉన్నారు.

# ఆపరేషన్ సిందూర్ విజయవంతం పట్ల హర్షం

**సాయుధ దళాల చర్యలు భారత్ కు గర్వం**

**రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి మే 7 (జనంసాక్షి)**



భారత ఆర్మీ పాకిస్థాన్ లోని తీవ్రవాద శిభిరాలపై విజయవంతంగా నిర్వహించి న ఆపరేషన్ సిందూర్ విజయవంతం పట్ల సాయుధ దళాల చర్యలు భారత్ కు గర్వపడుతుందని బీసీ సాధికారత ఉమ్మడి కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు పోలాసా నరేందర్ హర్షం వ్యక్తం చేశారు. బుధవారం ఆయన మాట్లాడుతూ కాశ్మీర్ అర్ధికాభివృద్ధిని అడ్డుకునేందుకు ఎప్రిల్ 22 న పహేల్గామ్ లో బారత పర్యటకులపై ఉగ్రవాదుల దాడిలో 26 మందిని అతిక్రూరంగా కాల్చి చంపిన ఉగ్రవాదులకు పాకిస్థాన్ అండగా ఉండడంతో పాటు,ఈ ఉగ్రదాడి వెనుక లాష్కరే తోయిబా కుట్ర ఉండడంతో, భారత్ ప్రతీకార చర్యగా పాకిస్తాన్లో భారతదేశం చేపట్టిన ఆపరేషన్ సింధూర్ సాయుధ ధళాల చర్యలలో బాగంగా 90 మంది ఉగ్రవాదులను హతమార్చి, వారి తొమ్మిది స్థావరాలను భూస్థాపితం చేసిన విషయంలో,ఆపరేషన్ సిందూర్ విజయవంతం కావడం అభినందనీయమన్నారు .తీవ్రవాద శిబిరాలను సంపూర్ణంగా తుడిచిపెట్టే ప్రక్రియలో భారత ఆర్మీకి మరింత ధైర్యాన్ని,బలాన్ని చేకూర్చుటకు ప్రతి ఒక్క భారతీయుడు అండగా ఉండాల్సిన అవసరం ఎంతైనా ఉందని ,పహెల్గాం బాధితులకు న్యాయం జరిగిందని, మళ్లీ ఇలాంటి సంఘటనలకు పాల్పడకుండా తగిన గుణపాఠం పాకిస్థానుకు జరిగిందని, ఉగ్రవాదం, ఉన్మాదం ఏ రూపంలో వున్నా, ఏ దేశంలో వున్నా ప్రపంచ మానవాళికి నష్టం కలిగించేదన్నారు.

# రాళ్ళ వానకి నష్టపోయిన పంటకి పరిహారం చెల్లించాలి



**కామారెడ్డి ఎమ్మెల్యే కాటిపల్లి వెంకటరమణ రెడ్డి**

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి మే 7 (జనం సాక్షి) :**

నల్ల వానకి నష్టపోయిన పంటకు నష్ట పరిహారం చెల్లించాలని, అధికారులు పంట నష్టంపై నివేదిక ఇవ్వాలని,కళ్ళములో తడిసిన సంచులను రైస్ మిల్లర్లు దించుకోవాలని, త్వరగా కాంట పూర్తి చేయాలని, తూకం వేసిన వడ్లు సాధ్యమైనంత తొందర రైస్ మిల్లులకు తరలించాలని, కామారెడ్డి శాసన సభ్యులు కాటిపల్లి వెంకటరమణ రెడ్డి అన్నారు. మంగళవారం రాత్రి అకాల వడగళ్ల వాన కారణంగా నష్టపోయిన పంటను, కళ్ళాల్లో తడిసిన వడ్లను పరిశీలించడానికి కామారెడ్డి శాసన సభ్యులు కాటిపల్లి వెంకట రమణ రెడ్డి బుధవారం అడ్లూర్, చిన్న మల్లారెడ్డి, తలమడ్ల గ్రామాల్లో వడ్ల కళ్ళల వద్దకి వెళ్లి రైతులతో మాట్లాడటం జరిగింది. వెంకట రమణ రెడ్డి మాట్లాడుతూ నిన్న రాత్రి కురిసిన వడగళ్ల వాన వల్ల ఇంకా కోత కానీ వరి, మొక్కజొన్న పంటలు తీవ్రంగా నష్టపోయాయని, నష్టపోయిన పంటకి ప్రభుత్వం నష్ట పరిహారం చెల్లించాలనీ డిమాండ్ చేశారు. అధికారులు పంట నష్టం పై నివేదిక ఇవ్వాలనీ కోరారు. కళ్ళములో తడిసిన సంచులను రైస్ మిల్లర్లు దించుకోవాలనీ విజ్ఞప్తి చేశారు. అధికారులు సాధ్యమైనంత త్వరగా కాంట పూర్తి చేయాలనీ అన్నారు. తూకం వేసిన వడ్లు సాధ్యమైనంత తొందర రైస్ మిల్లులకు తరలించాలనీ అన్నారు. కార్యక్రమంలో బిజెపి నాయకులు గ్రామ ప్రజలు రైతులు పాల్గొన్నారు.

# భూభారతి ద్వారా పట్టాలు అందజేయాలి

**చిట్యాల మే 7 (జనంసాక్షి)**

మండలంలోని చల్లగరిగ శివారులో సాగులో ఉన్న గిరిజన భూములకు భూభారతి ద్వా రా పట్టాలు అందజేయాలని కోరుతూ బుధవారం ఎస్సీ ఎస్టీ కమిషన్ మాజీ సభ్యులు అ జ్మీర్ రాజనాయక్, ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావుకు వినతిపత్రం అందజేశారు. చల్లగరిగ గ్రామ శివారులోని సర్వేనెంబర్ 96, 97, 98 లో రెండు ఎకరాల 20 గుంటల వ్యవసాయ భూములు సర్వే నెంబర్ 301/ %ఎ%,302/ఏ ఐదు ఎకరాల 20 గుంటల భూమి గతంలో ధరణిలో నమోదు చేయలేదన్నారు. ప్రస్తుతం సర్వే చేయించి చుట్టుపక్కల రైతుల ద్వారా విచారణ చేయించి రైతులకు న్యాయం చేయాలని ఎమ్మెల్యే ను కోరారు. స్పందించిన ఎమ్మెల్యే దరఖా స్తును తహసిల్దార్ కు అందజేసి త్వరలో భూమి హక్కులు కల్పించి పట్టాదార్ పాస్ పుస్త కాలు అందించాలని ఆదే శించారు.

# సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమలకు సంస్థాగత మద్దతు

**మంచిర్యాల ప్రతినిధి, మే 7 జనంసాక్షి :**

జిల్లాలో సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమలకు సంస్థాగత మద్దతు బలోపేతం చేసే దిశగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ ఒక ప్రకటనలో తెలిపారు. ప్రపంచ బ్యాంకు మద్దతుతో ఎం ఎస్ ఎం ఈ క్రింద తెలంగాణ ప్రభుత్వం అన్ని జిల్లాలలోని జిల్లా పరిశ్రమల కేంద్రాలలో ఎంటర్ప్రైజెస్ డెవలప్మెంట్ సెంటర్లను ఏర్పాటు చేస్తుందని, తద్వారా మార్కెట్ యాక్సిస్, క్రెడిట్ లభ్యత, పోటీ తత్వాన్ని పెంపొందించేందుకు సేవలను అందించడం జరుగుతుందని తెలిపారు. అర్హత, అనుభవం కలిగిన వ్యక్తుల నుండి ఒక మేనేజర్, ఒక అసిస్టెంట్ మేనేజర్ లను ప్రతి జిల్లాకు నియమించేందుకు దరఖాస్తుల స్వీకరించడం జరుగుతుందని తెలిపారు.
మేనేజ్మెంట్/కామర్స్,
ఇంజనీరింగ్ నేపథ్యంలో గ్రాడ్యుయేషన్, పోస్ట్ గ్రాడ్యుయేషన్ కు ప్రాధాన్యత ఉంటుందని, అర్హత, ఆసక్తి గలవారు ఈ నెల 10వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. మరిన్ని వివరాలకు ఆన్లైన్లో www.nimsme.gov.in వెబ్ సైట్ లో, జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో ఎస్ -25 లో గల జిల్లా పరిశ్రమల కేంద్రంలో సంప్రదించాలని తెలిపారు.



# ఫైనల్‌కు భారత్

## భారత మహిళల క్రికెట్ జట్టు సౌతాఫ్రికాపై విజయం

కొలంబో వేదికగా జరుగుతున్న ముక్కోణపు వన్డే సిరీస్‌లో భారత మహిళల క్రికెట్ జట్టు సౌతాఫ్రికాపై 23 పరుగుల తేడాతో విజయం సాధించి ఫైనల్‌కు చేరింది. ఈ విజయంతో ఆదివారం జరిగే ఫైనల్‌లో శ్రీలంకతో భారత్ తలపడనుంది. అయితే, వరుసగా మూడు మ్యాచ్‌ల సిరీస్‌లో ఆఖరి మ్యాచ్‌లో గెలిచినప్పటికీ సౌతాఫ్రికా ఫైనల్‌కు చేరలేకపోయింది.

మ్యాచ్ వివరాల్లోకి వెళితే, తొలుత బ్యాటింగ్ చేసిన భారత్ 50 ఓవర్లలో 9 వికెట్ల నష్టానికి 337 పరుగుల భారీ స్కోరు సాధించింది. జేమిమా రోడ్రిగ్స్ (123* 101 బంతుల్లో 15 ఫోర్లు, 1 సిక్స్) సెంచరీతో చెలరేగగా, దీప్తి శర్మ (93* 84 బంతుల్లో 10 ఫోర్లు, 2 సిక్స్‌లు) శతకం చేయడంలో విఫలమైంది. స్మృతి మంధాన (51* 63 బంతుల్లో 6 ఫోర్లు) అర్ధ శతకంతో రాణించింది. భారీ లక్ష్యాన్ని ఛేదించే క్రమంలో సౌతాఫ్రికా 50 ఓవర్లలో 7 వికెట్లు కోల్పోయి 314 పరుగులు చేసి ఓడిపోయింది. అన్నరీ డెర్క్సెన్ (81* 80 బంతుల్లో 5 ఫోర్లు, 2 సిక్స్‌లు), క్లో ట్రయాన్ (67* 43 బంతుల్లో 4 ఫోర్లు, 5 సిక్స్‌లు) పోరాడారు. మియాన్ స్మిత్ (39), నొందుమిసో షాంగసే (36), తజ్మెన్ బ్రిట్స్ (26), నాడిన్ డి క్లర్క్ (22), సినాలో జాఫ్తా (21) పరుగులు చేశారు. భారత బౌలర్లలో అమన్ జ్యోత్ కౌర్ 3 వికెట్లు, దీప్తి శర్మ 2 వికెట్లు, శ్రీ చరణి, ప్రతీకా రావల్ ఒక్కో వికెట్ తీశారు.

# ప్లే ఆఫ్స్‌కు ముంబయి కష్టమేనా?

ఐపీఎల్‌లో వరుస విజయాలతో జోరుమీదున్న ముంబయి ఇండియన్స్‌కు బ్రేక్ పడింది. మంగళవారం వాంఖడే వేదికగా గుజరాత్?తో జరిగిన మ్యాచ్‌లో ముంబయి ఓడిపోయింది. ఉత్కంఠ భరిత మ్యాచ్‌లో గుజరాత్ డక్ వర్త్ లూయిస్ ప్రకారం 3 వికెట్ల తేడాతో నెగ్గింది. దీంతో గుజరాత్ పాయింట్ల పట్టికలో టాప్‌లోకి దూసుకెళ్లగా, ముంబయి నాలుగో స్థానానికి పడిపోయి ప్లే ఆఫ్స్ అవకాశాలను సంక్లిష్టం చేసుకుంది.

ఈ సీజన్‌ను పేలవంగా ఆరంభించిన ఉన్నట్లుండి ఫామ్‌ను అందుకుని, వరుసగా ఆరు విజయాలతో ప్రత్యర్థులకు దడ పుట్టించింది. అదే ఊపులో గుజరాత్‌పైనా నెగ్గి, ప్లే ఆఫ్స్ అవకా శాలు మెరుగుపర్చుకోవాలని భావించింది. కానీ సొంతగడ్డపై ముంబయికి షాక్ తగిలింది. దీంతో ముంబయి ఖాతాలో 12 మ్యాచ్‌ల్లో 7 విజయాలతో 14 పాయింట్లు ఉన్నాయి. ప్రస్తుతం పట్టికలో నాలుగో స్థానంలో కొనసాగుతోంది. దీంతో సమీకణా లు మారిపోయాయి. అధికారికంగా ఏ జట్టు కూడా క్వాలిఫై అవ్వలేదు.



ముంబయి ఇండియన్స్ ఐపీఎల్‌- 18లో మరో రెండు లీగ్ మ్యాచ్‌లు ఆడాల్సి ఉంది. మే 11న పంజాబ్ కింగ్స్, మే 15న ఢిల్లీ క్యాపిటల్స్‌తో తలపడనుంది. ఇందులో ఢిల్లీతో మ్యాచ్ సొంత వేదిక వాంఖడేలో ఆడడనుండడం కలిసొచ్చే అంశం. ఈ రెండు మ్యాచ్‌ల్లోనూ విజయం సాధిస్తే ముంబయి ఖాతాలో 18 పాయింట్లు ఉంటాయి. అప్పుడు ఈజీగా ప్లే ఆఫ్స్‌కు వెళ్లిపోవచ్చు. పంజాబ్, ఢిల్లీ కుడా ప్లే ఆఫ్స్ రేసులో ఉన్నందున మ్యాచ్‌లు అంత ఈజీగా ఉండకపోవచ్చు. వాళ్లు కూడా విజయం కోసం బలమైన జట్టుతోనే దిగుతారు. అయితే ఈ రెండింట్లో ఒక మ్యాచ్‌లో ఓడినా ముంబయికి ప్లే ఆఫ్స్ అవకాశాలు ఉంటాయి. అదే రెండు మ్యాచ్‌ల్లోనూ ఓడితే కాస్త కష్టమవుతుంది. కానీ, అసాధ్యమేమీ కాదు. మెరుగైన రన్‌రైట్ ఉన్న కారణంగా ముంబయి 14 పాయింట్లతోనూ క్వాలిఫై అయ్యే ఛాన్స్ ఉంటుంది. కానీ ఇతర జట్ల ఫలితాలపై ఆధారప డాల్సి ఉంటుంది. మరోవైపు, ఓ జట్టు కూడా అధికారికంగా ప్లే ఆఫ్స్ బెర్త్ ఖరారు చేసుకోలేదు. గుజరాత్ (16 పాయింట్లు) మెరుగైన రన్‌రేట్ వల్ల టాప్‌లో ఉండగా, ఆర్సీబీ (16), పంజాబ్ (15) తొలి మూడు స్థానాల్లో ఉన్నాయి. ఈ జట్లన్నింటికి ఇంకా మూడు మ్యాచ్‌లు మిగిలి ఉండడం కలిసొచ్చే అంశం.

## కోహ్లీలా మరే ఆటగాడు ఒంటి చేత్తో మ్యాచ్‌లు గెలిపించలేరు

రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు(ఆర్సీబీ) స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీపై టీమిండియా మాజీ డాషింగ్ ఓపెనర్ వీరేంద్ర సెహ్వాగ్ ప్రశంస జల్లు కురిపించాడు. విరాట్ కోహ్లీలా మరే ఆటగాడు ఒంటి చేత్తో మ్యాచ్‌లు గెలిపించలేరని, అందుకే అతన్ని గోట్(గ్రేటెస్ట్ ఆఫ్ ఆల్ టైమ్)గా, దిగ్గజ ప్లేయర్‌గా పిలుస్తారని చెప్పాడు. క్రిక్‌బజ్ షోలో సెహ్వాగ్ ఈ వ్యాఖ్యలు చేశాడు.'జనాలు విరాట్ కోహ్లీ గోట్ లేదా లెజెండ్ అని ఎందుకు పిలుస్తారు? అంటే.. అతను ఒంటి చేత్తో మ్యాచ్‌లను గెలిపిస్తాడు. తన జట్టు ఓడిపోకుండా చూసుకుంటాడు. అతను క్రీజులో ఉన్నాడంటే జట్టు విజయం ఖాయమని అనుకునేలా భరోసా ఇస్తాడు. విరాట్ కోహ్లీ కంటే భారీ సిక్సర్లు, మెరుగైన షాట్స్ కొట్టి ఆటగాళ్లు చాలా మంది ఉన్నారు. కానీ కోహ్లీలా ఒంటి చేత్తో మ్యాచ్ గెలిపించే ఆటగాళ్లు లేరు. అతను ఒక్కసారే కాదు.. ప్రతీసారి మ్యాచ్‌లను గెలిపిస్తాడు.'అని వీరేంద్ర సెహ్వాగ్ చెప్పుకొచ్చాడు.ఐపీఎల్ 2025 సీజన్‌లో విరాట్ కోహ్లీ అసాధారణ ప్రదర్శన కనబరుస్తున్నాడు. ఇప్పటి వరకు జరిగిన 11 మ్యాచ్‌ల్లో 143.46 స్ట్రైక్‌రేట్, 63.13 సగటుతో 505 పరుగులు చేశాడు. ఇందులో 7 హాఫ్ సెంచరీలు ఉండగా.. అత్యధిక స్కోర్ 73 నాటౌట్. ఈ టోర్నీలో కోహ్లీ ఇప్పటి వరకు 18 సిక్సర్లతో పాటు 44 బౌండరీలు కొట్టాడు.

## ధోనీ రిటైర్మెంట్ ప్రకటించనున్నాడా

కెప్టెన్ కూల్‌గా క్రికెట్‌లో గుర్తింపు పొందిన భారత క్రికెట్ మాజీ కెప్టెన్‌గా మహేంద్ర సింగ్ ధోని ఎట్టకేలకు రిటైర్మెంట్ ప్రకటించనున్నాడు. ఈ మేరకు అన్ని ఏర్పాట్లు సిద్ధమయ్యాయని.. ఈ సీజన్ చివరి రోజు 'గుడ్‌బై' ప్రకటన చేసే అవకాశం ఉందని చర్చ నడుస్తోంది. ఐపీఎల్ 2025 సీజన్‌లో చెన్నై సూపర్ కింగ్స్ ఘోరంగా విఫలమై పాయింట్ల పట్టికలో చివరన నిలుస్తోంది. జట్టు గడ్డు పరిస్థితుల్లో ఉండడం.. ఫామ్‌లో లేకపోవడం వంటి కారణాలతో ఇక ధోనీ వైదొలుగుతున్నట్లు వార్తలు వస్తున్నాయి.



# రోహిత్ గుడ్‌బై

## టెస్ట్ క్రికెట్‌కు రిటైర్మెంట్ ప్రకటించిన టీమిండియా కెప్టెన్

టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మ టెస్ట్ క్రికెట్‌కు రిటైర్మెంట్ ప్రకటించాడు. ఇకపై టీమిండియా తరపున టెస్ట్ మ్యాచ్‌ల్లో రోహిత్ కనబడడు. కేవలం వన్డే మ్యాచ్‌ల్లో మాత్రమే రోహిత్ టీమిండియా తరపున ఆడతాడు. గతేడాది టీ-20 ప్రపంచకప్ తర్వాత అంతర్జాతీయ టీ-20 లకు కూడా రోహిత్ వీడ్కోలు పలికిన సంగతి తెలిసిందే. ఇప్పటివరకు 67 టెస్ట్ మ్యాచ్‌లు ఆడిన రోహిత్ 4301 పరుగులు చేశాడు. అందులో 12 సెంచరీలు, 18 హాఫ్ సెంచరీలు ఉన్నాయి.

టెస్ట్ క్రికెట్ నుంచి రిటైర్ అవుతున్నట్టు రోహిత్ శర్మ తన ఇన్‌స్టాగ్రామ్ స్టోరీస్ ద్వారా తెలిపాడు. కాగా, రోహిత్ శర్మ సారథ్యంలో టీమిండియా రెండు సార్లు ప్రపంచ టెస్ట్ ఛాంపియన్ షిప్ ఫైనల్‌కు చేరింది. అయితే ఇటీవలి కాలంలో రోహిత్ టెస్ట్ క్రికెట్‌లో పెద్దగా రాణించలేకపోతున్నాడు. టెస్ట్ మ్యాచ్‌ల్లో అతడి కెప్టెన్సీ కూడా ఆశించిన స్థాయిలో లేదు. రోహిత్ సారథ్యంలోని టీమిం డియా గత ఆరు మ్యాచ్‌ల్లో ఐదింట్లో ఓటమిపాలైంది. ఆస్ట్రేలియా, న్యూజిలాండ్‌తో టెస్ట్ సిరీస్‌ల్లో ఓటమి పాలై ంది. అలాగే వ్యక్తిగతంగా కూడా రోహిత్ పేలవ ప్రదర్శన చేస్తున్నాడు. దీంతో సిడ్నీ టెస్ట్ నుంచి స్వయంగా తప్పుకున్నాడు. త్వరలో టీమిండియా టెస్ట్, వన్డే సిరీస్‌ల కోసం ఇంగ్లండ్ వెళ్లబోతోంది. ఈ నేపథ్యంలో టెస్ట్ కెప్టెన్సీ బాధ్యతలను రోహిత్‌కు ఇవ్వకూడదని అగార్కర్ నేతృత్వంలోని సెలక్షన్ కమిటీ నిర్ణయించుకుంది. ఈ విషయాన్ని బీసీసీఐ అధికారులకు అగార్కర్ వెల్లడించినట్టు వార్తలు వస్తున్నాయి. ఈ నేపథ్యంలో రోహిత్ ఏకంగా తన టెస్ట్ కెరీర్‌కే ఫుల్‌స్టాప్ పెట్టేశాడు. మరి, రోహిత్ రిటైర్మెంట్‌తో టీమిండియా టెస్ట్ కెప్టెన్ ఎవరనే ఆసక్తి నెలకొంది. జస్‌ప్రీత్ బుమ్రా, శుభ్‌మన్ గిల్, కేఎల్ రాహుల్, రిషభ్ పంత్ టీమిండియా టెస్ట్ కెప్టెన్ రేసులో ఉన్నట్టు వార్తలు వస్తున్నాయి. 'నేను టెస్ట్ క్రికెట్ నుంచి రిటైర్ అవుతున్నా నని మీ అందరికీ చెప్పాలనుకుంటున్నాను. ఈ ఫార్మాట్‌లో నా దేశానికి ప్రాతినిధ్యం వహించడం నాకు చాలా గర్వకారణం. మీ అందరికీ చాలా ధన్యవాదాలు. వన్డేల్లో భారత్ తరపున ఆడటం కొనసాగిస్తాను' అని వెల్లడించాడు.

"2024-25 సీజన్‌లో రోహిత్ ఫామ్ లేమితో ఇబ్బందిపడుతున్నాడు. 15 మ్యాచుల్లో 10.83 సగటుతో కేవలం 164 పరుగులు చేశాడు. బంగ్లాదేశ్, న్యూజిలాండ్‌తో స్వదేశంలో జరిగిన టెస్టుల్లో ఇబ్బందిపడ్డాడు. ఆస్ట్రేలియాతో జరిగిన బోర్డర్ గవాస్కర్ టెస్ట్ సిరీస్‌లోనూ చెత్త ఆటతో విమర్శల పాలయ్యాడు. తొలి మ్యాచ్‌కు దూరమైనా.. రెండో మ్యాచ్‌కు అందుబాటులోకి వచ్చినా ఓపెనర్‌గా రాకపోవడంతో యశస్వి జైస్వాల్, కేఎల్ రాహుల్‌తో ఇన్నింగ్స్ ప్రారంభించింది.

"రోహిత్ గైర్హాజరీలో యశస్వి, రాహుల్ జోడీ తొలి మొదటి టెస్ట్‌లో 201 పరుగుల భాగస్వామ్యాన్ని నెలకొల్పింది. రెండో టెస్టులో రోహిత్ ఆరో స్థానంలో బ్యాటింగ్‌కు వచ్చినా ఇబ్బందిపడుతూ కనిపించాడు. బ్రిస్బేన్‌లో జరిగిన మూడవ టెస్ట్‌లో కేవలం 10 పరుగులు మాత్రమే చేశాడు. ఆ తర్వాత రోహిత్ టాప్ ఆర్డర్‌లోకి తిరిగి వచ్చాడు. టాప్ ఆర్డర్‌లోనూ విఫలమయ్యాడు. మెల్‌బోర్న్ టెస్ట్‌లో మూడు, తొమ్మిది పరుగులు మాత్రమే చేయగా.. నాల్గో టెస్టులో శుభ్‌మాన్ గిల్‌ని పక్కన పెట్టారు. ఐదో టెస్టు రోహిత్ దూరమైన విషయం

గతేడాది టీ20 ప్రపంచకప్ గెలిచిన తర్వాత విరాట్‌తో కలిసి రోహిత్ శర్మ ఈ ఫార్మాట్‌కు వీడ్కోలు పలికిన విషయం తెలిసిందే. దక్షిణాఫ్రికాను ఏడు పరుగుల తేడాతో ఓడించడం ద్వారా భారతదేశం ఈ టైటిల్‌ను గెలుచుకుంది. భారత జట్టును రెండోసారి టీ20 ప్రపంచ కప్ టైటిల్‌ను సాధించడంలో జట్టును ముందుండి నడిపించిన ఇద్దరు దిగ్గజ ఆటగాళ్లు టీ20 రిటైర్మెంట్ ప్రకటించి అందరినీ ఆశ్చర్యపరిచారు. 38 సంవత్సరాల రోహిత్ శర్మ తాజాగా టెస్టులకు వీడ్కోలు పలికాడు. ఇక వన్డేల్లో భారత్ తరపున ఆడనున్నాడు. రోహిత్ రిటైర్మెంట్ నేపథ్యంలో ఇంగ్లాండ్ పర్యటనలో భారత జట్టు కొత్త కెప్టెన్‌తో బరిలోకి దిగనున్నది. జస్ప్రీత్ బుమ్రా, కేఎల్ రాహుల్, శుభ్‌మన్ గిల్, రిషబ్ పంత్ కెప్టెన్సీ రేసులో ముందున్నారు. ఈ సిరీస్ జూన్‌లో మొదలై ఆగస్టు వరకు కొనసాగనున్నది. ఆతిథ్య జట్టుతో భారత జట్టు ఐదు టెస్టులు ఆడనున్నది.

## కలెక్టర్ ,ఆర్డిఓ, తాసిల్దార్లకు హైకోర్టు నోటీసులు

### కోర్టు ధిక్కరణ చేసినందుకు స్వయంగా హాజరు కావాలని ఆదేశం

**యాచారం, మే 07 ( జనం సాక్షి):** మేడిపల్లి, నానక్ నగర్, తాటిపర్తి, కుర్మిద్ద గ్రామాల్లో రైతుల వద్ద నుంచి ఏ భూములు స్వాధీనం చేసుకోవద్దని హైకోర్టు స్టే ఆర్డర్ ఇచ్చినా.. ఆర్డర్ ను అధికారులు బేఖాతారు చేస్తున్నారని ఫార్మాసిటీ వ్యతిరేక పోరాట కమిటీ నాయకులు అన్నారు. రెవెన్యూ అధికార యంత్రాంగం కోర్టు ఆర్డర్ ను ధిక్కరిస్తున్నారని హెచ్చరించినా చట్ట వ్యతిరేకంగా బలవంతంగా భూముల్లోకి చొరబడి దౌర్జన్యంగా రైతులను భయభ్రాంతులను చేసి భూములకు కంచె వేయిస్తున్నారని అన్నారు. ఈ క్రమంలో ఆర్డిఓ తహసిల్దార్ పై ఫిర్యాదు చేసినా పట్టించుకోని జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డికి హై కోర్టు షో కాజ్ నోటీసులు జారీ చేసినట్లు పేర్కొన్నారు. కోర్టు దిక్కరణ చేసినందుకు కోర్టు కి స్వయంగా వచ్చాయినా, లేక అడ్వకేట్ ద్వారా నైనా సమాధానం చెప్పాలని షోకాజ్ నోటీసులు ఇచ్చినట్లు పేర్కొన్నారు. చట్ట వ్యతిరేకమైన చర్యలు చేపడుతూ తప్పుడు చర్యలకు పాల్పడుతున్నారని నివారించిన రైతులను, ప్రజలను బెదిరించారని పేర్కొన్నారు. ఇకనైనా కలెక్టర్, ఆర్డిఓ తాసిల్దార్ చట్ట ప్రకారం నడుచుకోవాలని కోర్టు ఆర్డర్ ను తూచా తప్పకుండా పాటించాలని కోరారు.

# రేవంత్ రెడ్డి చొరవతో వికారాబాద్ జిల్లా మరింత అభివృద్ధి


- స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్
- 2017 సంవత్సరం ముందు నుండి పార్టీలో ఉన్నవారికే కాంగ్రెస్ మండల అధ్యక్ష పదవులు

**వికారాబాద్ మే 7, జనంసాక్షి :**
వికారాబాద్ జిల్లా కాంగ్రెస్ కమిటీ సమావేశం బుధవారం నాడు స్థానిక సత్యభారతి ఫంక్షన్ హాల్లో ఏర్పాటు చేశారు, ముఖ్య అతిథి గడ్డం ప్రసాద్ కుమార్, డీసీసీ అధ్యక్షులు పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి, తాండూర్ ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి మాట్లాడుతూ పార్టీ సంస్థాగత నిర్మాణంలో భాగంగా సీఎం రేవంత్ రెడ్డి, ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి ఇంచార్జి మీనాక్షి నటరాజన్, పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ఆదేశాలతో మీటింగ్ పెట్టడం జరిగిందన్నారు, ప్రతి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ సంస్థాగత నిర్మాణం కొరకు గ్రామ స్థాయి వరకు పార్టీ పటిష్టతకు కృషి చేయాలని ఈ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు, ఎవరైతే 2017 కంటే ముందు పార్టీ లో ఉన్నవారికి నూతన మండల అధ్యక్షులుగా, పార్టీ అధ్యక్షులుగా అవకాశం లో ఇవ్వాలని తెలిపారు. గత ప్రభుత్వంలో అభివృద్ధిలో జిల్లాకు తీవ్ర అన్యాయం జరిగిందని, జిల్లాకు సాగునీరు ఇవ్వకుండా, జిల్లాను ముక్కలు చేసి అభివృద్ధి కాకుండ చేశారన్నారు, వికారాబాద్ జిల్లాకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక చొరవ






తీసుకుని అభివృద్ధి చేస్తున్నాం అని తెలిపారు. వికారాబాద్ జిల్లాలో అంతర్భాగం అయినటువంటి కొడంగల్ లో మెడికల్ కాలేజీ స్థాపించడం ద్వారా మనకు అభివృద్ధి జరుగుతుందని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటికే ఇచిన హామీల ప్రకారం మహిళలకు ఉచిత బస్సు, ఉచిత కరెంటు, 500 కి సిలిండర్, రుణమాఫీ, రైతు భరోసా లాంటి పథకాలు అందచేస్తునమని ఇది కార్యకర్తలు ప్రచారం చేయాలని తెలిపారు. ఇందిరమ్మ ఇళ్ల ఇందిరమ్మ కమిటీ సభ్యులు సూచించిన పెదవాళ్ళకే అర్హులకు ఇళ్లు కేటాయిస్తామని తెలిపారు. రాజీవ్ యువవికాసం ద్వారా నిరుపేద నిరుద్యోగులకు ఉపాధి కల్పన కోసం 4 లక్షల రూపాయల వరకు మంజూరు చేస్తామని తెలిపారు. గ్రామంలో ఇందిరమ్మ కమిటీ సభ్యులు అర్హులను గుర్తించాలని తెలిపారు. శాసన సభ్యులు ప్రత్యేక చొరవ తీసుకుని కార్యకర్తల అభిప్రాయాలు తెలుసుకొని పార్టీ బలోపేతం చేయాలని తెలిపారు, ఈ కార్యక్రమంలో పీసీసీ సీనియర్ అధ్యక్షులు రమేష్ మహారాజ్, హౌసింగ్ కార్పొరేషన్ చైర్మెన్ గురునాథ్ రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ యాదవ రెడ్డి గారు, ఏఐసీసీ సంతోష్, పీసీసీ పరిశీలకులు వినోద్ కుమార్, నరేందర్, టీపీసీసీ జనరల్ సెక్రటరీ ధారా సింగ్, గ్రంథాలయ ఛైర్మెన్ రాజేశ్వర్ రెడ్డి, సత్యం సేట్, రత్నా రెడ్డి, మాజీ జడ్పీటీసీ లు, పట్టణ అధ్యక్షులు సుధాకర్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్లు, జిల్లా యువజన కాంగ్రెస్, ఎన్ఎస్ యుఐ,బ్లాక్ అధ్యక్షులు, మండల అధ్యక్షులు, వివిధ విభాగల అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## ఎయిర్ కండిషనర్ షార్ట్ సర్క్యూట్‌తో కొరియోగ్రాఫర్ మృతి

**రాజేంద్రనగర్, మే 7 (జనం సాక్షి) :** ఎయిర్ కండిషనర్ షార్ట్ సర్క్యూట్ కారణంగా అగ్ని ప్రమాదానికి గురైన ఓ కొరియోగ్రాఫర్ మృతి చెందిన ఘటన నార్సింగ్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. ఎస్సై మునీర్ తెలిపిన ప్రకారం గండిపేట మండలం పుప్పాలగూడ శ్రీనగర్ కాలనీ కుతుబ్ ఆర్కేడ్ అపార్ట్మెంట్లో పోరేటి వీరేందర్ రెడ్డి(36) నివసిస్తున్నాడు. మంగళవారం అర్ధరాత్రి 2:30 గంటల సమయంలో ఒక్కసారిగా దట్టమైన పొగలు మంటలు వ్యాపించడంతో నిద్రిస్తున్న కుటుంబ సభ్యులు అప్రమత్తమై గమనించిన కుటుంబ సభ్యులు పొరుగు వారికి సమాచారం ఇవ్వడంతో డయల్ 100 కు అగ్నిమాపక సిబ్బందికి ఫోన్ చేయడంతో వెంటనే స్పందించిన పోలీసులు అగ్నిమాపక సిబ్బంది మంటలను ఆర్పి వేసి గదిలో ఉన్న వీరేందర్ రెడ్డి ని బయటికి తీసి సిపిఆర్ చేసిన అప్పటికే మృతి చెందాడని వైద్య సిబ్బంది ధ్రువీకరించారు. అగ్ని ప్రమాదంతో ఫర్నిచర్, దుస్తులు గృహోపకరణాలు పూర్తిగా దగ్ధమయ్యాయి. పోస్టుమార్టం నిమిత్తం మృతదేవాన్ని ఉస్మానియా ఆసుపత్రికి తరలించారు.

## భద్రతా వలయంలో శంషాబాద్ ఎయిర్పోర్ట్

**శంషాబాద్, మే 7 (జనంసాక్షి) :**
ఇండియా పాకిస్తాన్ యుద్ధ నేపథ్యంలో శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయానికి ఐదు అంచల భద్రతను ఏర్పాటు చేశారు. సిఐఎస్ఎఫ్ బలగాలతో ఏర్పోర్ట్ లో ని పలు ప్రాంతాలను క్షుణ్ణంగా తనిఖీలు చేస్తున్నారు. వచ్చే పోయే ప్రయాణికుల బ్యాగులను క్షుణ్ణంగా తనిఖీ నిర్వహించి అనుమతిస్తున్నారు. సిఐఎస్ ఎఫ్ బలగాలతో శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయాన్ని ప్రాంతాన్ని పెట్రోలింగ్ నిర్వహిస్తున్నారు.

# దేశాన్ని కాపాడుకోవడం మనందరి బాధ్యత

- దేశ ప్రజల భద్రత కోసం సైనికుల సాహసం భేష్
- భారత సైనికుల పోరాటానికి వినంబ్రంగా సెల్యూట్..!
- గ్రామీణ ప్రాంతాల్లో నాట్కో సేవలు అద్భుతం
- రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు

**నందిగామ మే 7 (జనం సాక్షి) :** భారతదేశ ప్రజల సంరక్షణ, బాధ్యత ప్రతి ఒక్కరిదని, దేశ సరిహద్దుల్లో సాహసం చేస్తున్న మన సైనికులకు సెల్యూట్ అని రాష్ట్ర ఐటీ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు స్పష్టం చేశారు. బుధవారం నందిగామ మండలంలో నాట్కో సౌజన్యంతో సుమారు 5 కోట్ల రూపాయల వ్యయంతో తాటిగడ్డ తండ, సంఘీగూడ , నందిగామ గ్రామాలలో నిర్మించిన అంగన్వాడి కేంద్రాలను మంత్రి శ్రీధర్ బాబు ఎమ్మెల్యే వీర్లపల్లి పల్లి శంకర్ తో కలిసి ప్రారంభించారు. అనంతరం మేకగూడలో కొత్తగా నిర్మించిన గ్రామపంచాయతీ భవనాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ చదువులను ప్రోత్సహిస్తూనే, వైద్యానికి పెద్దపీట వేసిన నాట్కో సేవలు అభినందనీయ మన్నారు. యుద్ధ సమయంలోదేశ సమగ్రతను కాపాడాల్సిన బాధ్యత అందరిని, సైన్యం చేస్తున్న చర్యలకు రాష్ట్ర ప్రజలతో పాటు కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందన్నారు. దేశాన్ని కాపాడే ప్రయత్నంలో సైన్యం చేస్తున్న సాహసం చరిత్రలో మిగిలిపోతుందన్నారు. దేశ సంరక్షణలో కాంగ్రెస్ అధినేత రాహుల్ గాంధీతో పాటు తాము వెన్నంటే



ఉంటామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ ప్రతిమసింగ్, నాట్కో ట్రస్ట్ ప్రతినిధులు లక్ష్మీనారాయణ, సత్యనారాయణ, సాంబశివరావు, ప్రసాద్, తహసిల్దార్ రాజేశ్వర్, ఎంపీడీవో సుమతి, మాజీ ఎంపీటీసీ రాజు నాయక్, మాజీ ఎంపీపీ శివశంకర్ గౌడ్, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు జంగా నరసింహులు,కొమ్ము కృష్ణ, దేపల్లె కుమార్ గౌడ్, చంద్రపాల్ రెడ్డి, మాజీ సర్పంచులు పాండురంగ రెడ్డి, జేటావత్ రాజు నాయక్, కాంగ్రెస్ నేతలు జిల్లెల్ల రామ్ రెడ్డి, పి రఘు, పర్వతాలు, సుక్య నాయక్,బండారి రాజు తదితరులున్నారు.

## నారాయణగూడ ఇండియన్ బ్యాంకులో అగ్ని ప్రమాదం

**హిమాయత్ నగర్, మే7:** నారాయణగూడలోని తాజ్‌మహాల్ హోటల్ సమీపంలో ఉన్న ఇండియన్ బ్యాంకులో అగ్ని ప్రమాదం సంభవించింది. బుధవారం ఉదయం విద్యుత్ వైర్ల నుంచి అకస్మాత్తుగా మంటలు చెలరేగాయి. ఈ మంటలను గమనించిన కస్టమర్లు, సిబ్బంది డయల్ 100కి సమాచారం ఇవ్వడంతో హుటాహుటిన నారాయణగూడ పోలీసులు ఘటనా స్థలికి చేరుకుని అగ్నిమాపక సిబ్బందిని రప్పించారు. ఒక ఫైరింజన్‌తో మంటలను అదుపులోకి తీసుకొచ్చారు.

## ఈతకు వెళ్లిన బాలికను మింగిన పటేల్ చెరువు

### కన్నీటి పర్యంతమైన కుటుంబ సభ్యులు, గ్రామస్తులు

**బొంరాస్ పేట,మే 7 (జనం సాక్షి):** మండల పరిధిలోని రేగడి మైలారం గ్రామ శివారులోని పటేల్ చెరువులో బుధవారం ఈతకు వెళ్లిన బాలిక అనంత లోకాలకు వెళ్లిన సంఘటన చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం రేగడి మైలారం గ్రామానికి చెందిన బలిజ ప్రవీణ్ కుమార్ మొదటి సంతానం భవ్యశ్రీ (11) కొడంగల్ పట్టణంలోని శ్రీ విద్యా టెక్నో స్కూల్లో 3వ తరగతి చదువుతుంది.వేసవి సెలవులు కావడంతో ఇంటి దగ్గరే ఉండి తోటి స్నేహితులతో కలిసి ఊరు చివర ఉన్న పటేల్ చెరువుకు ఈతకు వెళ్ళింది.ఈతకు వెళ్లిన బాలిక ప్రమాదవశాత్తు నీటిలో మునిగిపోయింది.చెరువు సమీపంలో గొర్రెల మేపుతున్న పలువురు గొర్రెల కాపరులు బాలికను చెరువులో నుండి బయటకు తీసి కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు.హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకున్న బాలిక తల్లిదండ్రులు చిన్నారిని చూసి కన్నీటి పర్యంతమయ్యారు.



## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అడ్మిషన్లు ప్రారంభం

**హయత్ నగర్, మే 7 (జనం సాక్షి) :** ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో 2025 - 26 విద్యా సంవత్సరానికి దోస్త్ - 25 ద్వారా అడ్మిషన్ల ప్రక్రియ ప్రారంభమైందని కళాశాల ప్రధానాచార్యులు డాక్టర్ పి సురేష్ బాబు తెలిపారు. ఈ సందర్భంగా సురేష్ బాబు మాట్లాడుతూ కళాశాలలో డిగ్రీ మొదటి సంవత్సరానికి మొత్తం అన్ని కోర్సులలో కలిపి 840 సీట్లు అందుబాటులో ఉన్నాయని, కోర్సుల వారీగా సీట్ల వివరాలు బిఏ ఇంగ్లీష్ మీడియం 120, బిఏ తెలుగు మీడియం 120, బీకాం కంప్యూటర్ అప్లికేషన్స్ 240, బిబిఏ కోర్సులో 60, బీఎస్సీ ఫిజికల్ సైన్సెస్ 180, బీఎస్సీ లైఫ్ సైన్సెస్ 120 అందుబాటులో ఉన్నాయని వారు అన్నారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాల హయత్ నగర్ కు అతి సమీపం లోనే విద్యార్థినీ, విద్యార్థులకు, వేరు వేరుగా ప్రభుత్వ హాస్టల్ సౌకర్యం కలదని తెలిపారు. దోస్త్ వెబ్సైట్ : https://dost.cgg.gov.in ద్వారా ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాలని, కళాశాల కోడ్: 2037, దోస్త్ వెబ్సైట్లో దరఖాస్తు చేసేటప్పుడు, వెబ్ ఆప్షన్ ఇచ్చేటప్పుడు ప్రభుత్వ డిగ్రీ కళాశాల హయత్ నగర్ మా కళాశాలకు మొదటి ప్రాధాన్యత ఇచ్చి కళాశాలలో అడ్మిషన్ పొందగలరని వారు తెలియజేశారు. దోస్త్ ఫస్ట్ ఫేస్ మే 3 -21, 2025 లోగా దోస్త్ ద్వారా అడ్మిషన్ కోసం రిజిస్ట్రేషన్, వెబ్ ఆప్షన్ ఇచ్చి సీటు పొందగలరని వారు కోరారు. అడ్మిషన్లకు సంబంధించిన ఇతర వివరాలకు దోస్త్ కో ఆర్డినేటర్ డాక్టర్ బి. నరసింహా ను 9948985954 ద్వారా సంప్రదించగలరని వారు తెలియజేశారు.

జనంసాక్షి
www.janamsakshi.org
గురువారం
08 మే 2025

## ప్రజాసేవలో నాట్కో ఫార్మా ట్రస్ట్ సేవలు అద్భుతం

- తెలంగాణ రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు, ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్..



రంగారెడ్డి/ షాద్ నగర్ (జనంసాక్షి) : రంగారెడ్డి జిల్లా ఉమ్మడి కొత్తూరు నందిగామ మండల పరిధిలోని చాకలిదాని గుట్ట తండా సంఘీగూడ నందిగామ మండల కేంద్రంలలో అంగన్‌వాడీ భవనాలు, మేకగూడ గ్రామంలో గ్రామ పంచాయతీ భవన నిర్మాణం కొత్తూరు కేంద్రంలో నిర్మించిన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల భవనం ప్రజల అవసరాలకు నాట్కో ఫార్మా ట్రస్ట్ తరపున 5 కోట్ల రూపాయలతో నిర్మాణం చేపట్టారు ఈ భవనాల ప్రారంభ వేడుకకు రాష్ట్రఐటీ శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి శ్రీధర్ బాబు విచ్చేసిన సందర్భంగా షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ నేతృత్వంలో మంత్రికి గిరిజన మహిళలు ప్రజలు ఘనంగా స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో నాట్కో ట్రస్ట్ వైస్ చైర్మన్ లక్ష్మీనారాయణ డైరక్టర్ ప్రసాద్ ప్రతినిధులు సాంబశివరావు సత్యనారాయణ కొత్తూరు నందిగామ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు మహిళా నేతలు పాల్గొన్నారు.

## మావోయిస్టు పార్టీ ఐదుగురు సభ్యులు లొంగుబాటు



ములుగు ప్రతినిధి, మే 07(జనంసాక్షి) : నిషేధిత సిపిఐ మావోయిస్టు పార్టీకి చెందిన ఐదుగురు సభ్యులు ములుగు జిల్లా ఎస్పీ డా శబరీష్ ఎదుట లొంగిపోవడం జరిగింది. తెలంగాణ పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ములుగు జిల్లా పోలీసుల సమక్షంలో అజ్ఞాతంలో ఉన్న మావోయిస్టులను తెలంగాణ ప్రభుత్వం ఎదుట లొంగిపోవడం కోసం జిల్లాలో నిర్వహిస్తున్నటువంటి "పోరు కన్నా ఊరు మిన్న, మన ఊరికి తిరిగి రండి" వంటి అనేక ఆదివాసీ అభివృద్ధి మరియు సంక్షేమ కార్యక్రమం ద్వారా లొంగిపోయినటువంటి నిషేదిత మావోయిస్టు సభ్యులకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కల్పిస్తున్న సదుపాయల గురించి తెలుసుకుని హింసాత్మక నక్సలిజం మార్గాన్ని వదిలిపెట్టి కుటుంబంతో కలిసి ప్రశాంతమైన జీవితాన్ని గడపాలని నిర్ణయించుకొని వివిధ హోదాలో పనిచేయుచున్న 05 మంది నిషేధిత సిపిఐ నిషేధిత సిపిఐ మావోయిస్టు కోమటిపల్లి ఆర్ పి సి (రేవోల్యూషనరీ పీపుల్ కమిటీ) కి చెందిన 05 గురు సభ్యులు బుధవారం ములుగు జిల్లా ఎస్పీ ఎదుట లొంగిపోయారు.

లొంగిపోయినటువంటి మావోయిస్టు పార్టీ సభ్యులు అగ్రనాయకుల ఆదేశాల మేరకు చతిస్గడ్ రాష్ట్రంలో అనేక పలు నేరపూరిత సంఘటనలలో పాల్గొన్నారు. జనవరి, 2025 నుండి నేటివరకు వివిధ స్థాయిలలో పని చేస్తున్న నిషేధిత సిపిఐ మావోయిస్టులు డివిజనల్ కమిటీ సభ్యురాలు, (డివిసిఎం) 01, ఏరియా కమిటీ సభ్యులు (ఏసీఎం) 06, పార్టీ సభ్యులు (పీఎం) – 11, మావోయిస్టు పార్టీ కి చెందిన జనత సర్కార్ లో వివిధ సంఘాల నుండి మలేషియా, ఆర్పిసి, సిఎన్ఎం, డిఏకెఎంఎస్ లలో పని చేసినటువంటి 28 సభ్యులు మొత్తం 47 మంది మావోయిస్టులు స్వచ్ఛందంగా ములుగు పోలీసుల ఎదుట లొంగిపోయి, జనజీవన స్రవంతిలో కలిసారు. భారతదేశంలోనే అత్యున్న తమైన సరెండర్ పాలసీని తెలంగాణ రాష్ట్రంలో అమలు చేయడం జరుగుతున్నది. అందులో భాగంగా లొంగిపోయిన నక్సలైట్లకు, వారి పునరావాసం కొరకు ఈ క్రింది సదుపాయాలు కల్పించడం జరుగుతున్నది. వారి మీద ప్రకటించబడి ఉన్న రివార్డు డబ్బులను వారు లొంగిపోయిన 24 గంటల లోపు బ్యాంకు డిడి రూపంలో అందజేస్తామన్నారు. వారికి ఆరోగ్యపరంగా సమస్యలు ఉన్నట్లయితే, తగు వైద్య చికిత్సలు చేయించి, నయం చేయిస్తామన్నారు. వారిపునరావాసానికి తగువిధంగా ప్రభుత్వం నుండి సహాయం మరియు తోడ్పాటును అందజేసి, పునరావసం కల్పిస్తామన్నారు. వారికి ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ వారి కునరావాసం, ఇతర బాగోగులను చూసుకుంటూ, వారికి అండగా ఉండటం జరుగుతున్నది.

**లొంగిపోయిన వారి వివరాలు:**

1) మడావి భీమా, కోమటిపల్లి ఆర్పీసి సభ్యుడు,
2) మడావి కోస, జింగిల్ శాఖ సభ్యుడు కోమటిపల్లి ఆర్పీసి,
3) మడివి భీమా, డికెఏఎంఎస్ సభ్యుడు – కోమటిపల్లి ఆర్పిసి,
4) వంజం ఊర, కోమటిపల్లి ఆర్పీసి సభ్యుడు,
5) వంజం హుంగి, చైతన్య నాట్య మండలి సభ్యురాలు, కోమటిపల్లి ఆర్పిసి

## లంకాదహనంలాగా సైన్యం దాడులు

- ఆపరేషన్ సిందూర్‌పై రక్షణమంత్రి రాజ్‌నాథ్

న్యూఢిల్లీ, మే7 (జనంసాక్షి) : ఆపరేషన్ సిందూర్‌ను రక్షణమంత్రి రాజ్‌నాథ్ సింగ్ లంకాదహనంతో పోల్చారు. హనుమాన్ లంకా దహనం చేసినట్లే.. మన సైన్యం ఉగ్రవాదులపై దాడి చేసిందని రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ పేర్కొన్నారు. ఆపరేషన్ సింధూర్‌తో పాకిస్తాన్‌కు గట్టి సమాధానం ఇచ్చామని మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అన్నారు. పాక్‌లోని ఉగ్రదాడుల శిబిరాలపై భారత్ బుధవారం వేకువ జామున దాడి చేసిన విషయం తెలిసిందే. ఆరు రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలలో 50 బోర్డర్ రోడ్స్ ఆర్గనైజేషన్ మౌలిక సదుపాయాల ప్రాజెక్టుల ప్రారంభోత్సవం సందర్భంగా రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మన సైనికులు రాత్రి అద్భుత పరాక్రమం ప్రదర్శించారన్నారు. మన సైనికులు రాత్రి ఒక చరిత్ర సృష్టించారన్నారు. సాధారణ పౌరులకు ఎలాంటి సిబ్బంది లేకుండా దాడులు చేశారన్నారు. ఆపరేషన్ సిందూర్ ద్వారా పాక్తిసన్‌కు గట్టి సమాధానం ఇచ్చామన్నారు. ఉగ్రవాద శిబిరాలపై దాడులు చేసి సత్తాచాటారన్నారు. పాక్‌లోని ఉగ్రవాద శిబిరాలపై సాహసోపేతమైన దాడి చేశారని.. సాధారణ పౌరులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా దాడులు చేశామన్నారు. ధైర్య సాహసాలు ప్రదర్శించిన సైనికులకు అభినందనలు తెలిపారు. సరిహద్దుల్లో పూర్తి అప్రమత్తంగా ఉన్నామని.. సైనికులకు పూర్తి స్వేచ్ఛ ఇచ్చిన ప్రధాని నరేంద్ర మోదీకి రాజ్‌నాథ్ సింగ్ ధన్యవాదాలు చెప్పారు. పహల్గాంలో అమాయకులను లక్ష్యంగా చేసుకొని కాల్పులు జరిపారని ఆరోపించారు. పహల్గాంలో అమాయక పౌరులను చంపిన వారినే మట్టు–బెట్టినట్లు–పేర్కొన్నారు.

# పాక్‌పై దాడులతో దేశం గర్విస్తోంది

- హైదరాబాద్ ప్రజలకు ఎలాంటి భయం అవసరం లేదు
- ప్రకటన విడుదల చేసిన మంత్రి పొన్నం ప్రభాకర్



హైదరాబాద్, మే7 (జనంసాక్షి) : ఆపరేషన్ సింధూర్ విజయవంతం కావడంతో దేశవ్యాప్తంగా గర్వభావాలు వ్యక్తమవుతున్నాయి. ఈ నేపథ్యంలో, హైదరాబాద్ ఇంచార్జి మంత్రి పొన్నం ప్రభాకర్ ఓ ప్రకటన విడుదల చేశారు. 'జై హింద్!' అంటూ ప్రారంభించిన ఆయన ప్రకటనలో, సాయుధ దళాల విజయంపై ప్రశంసల జల్లు కురిపించారు. దేశ సరిహద్దుల్లో సైన్యం చూపిన ధైర్యాన్ని చూసి గర్విస్తున్నామని పేర్కొన్నారు. హైదరాబాద్ నగర ప్రజలకు ఎలాంటి భయం అవసరం లేదని, నగరంలోని పరిస్థితులు పూర్తిగా అదుపులో ఉన్నాయని మంత్రి భరోసా ఇచ్చారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అన్ని రకాల భద్రత చర్యలు చేపడుతోందని వెల్లడించారు. ఎక్కడైనా అనుమానాస్పదంగా ఏదైనా కనిపించినా, వెంటనే సమీప పోలీస్ అధికారులకు సమాచారం ఇవ్వాలని కోరారు. భారతదేశం అంతర్భాగంలో కానీ, సరిహద్దుల్లో కానీ మనం ఎప్పుడూ గెలవాలని, ఎప్పుడూ ధైర్యంగా ఉండాలని, ఎవరికీ తలవంచాల్సిన అవసరం లేదని మంత్రి స్పష్టం చేశారు. కేంద్ర ప్రభుత్వం తీసుకునే భద్రతా చర్యలకు తెలంగాణ ప్రభుత్వం, కాంగ్రెస్ పార్టీ సంపూర్ణ మద్దతు ఇస్తుందని ప్రకటించారు. అంతర్గత భద్రత విషయంలో కేంద్రం కఠినంగా వ్యవహరించాలని కాంగ్రెస్ తీర్మానించినట్లు–తెలిపారు. హైదరాబాద్ సీపీ సీవీ ఆనంద్, కలెక్టర్ ఇతర ఉన్నతాధికారులతో తరచూ సమీక్షలు నిర్వహిస్తున్నామని, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని స్పష్టం చేశారు. చివరగా, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అనుమానాస్పదంగా ఏదైనా కనిపించినా వెంటనే అధికారుల దృష్టికి తీసుకురావాలని మంత్రి పొన్నం ప్రభాకర్ విజ్ఞప్తి చేశారు.

## ఉద్రిక్తతల మధ్య కర్తార్‌పూర్ కారిడార్ మూసివేత



చండీగఢ్, మే7 (జనంసాక్షి) : పంజాబ్‌లోని గురుదాస్‌పూర్‌జిల్లాలో డేరాబాబా నానక్ వద్ద ఉన్న కర్తార్‌పూర్ కారిడార్‌ను బుధవారం మూసివేసినట్లు– సీనియర్ అధికారి తెలిపారు. పంజాబ్‌లో గురుదాస్‌పూర్ జిల్లాలోని డేరాబాబా నానక్ మందిరాన్ని, పాకిస్తాన్‌లోని దర్బార్ సాహిబ్ గురుద్వారాలను కర్తార్‌పూర్ కారిడార్ కలుపుతుంది. ఈ కారిడార్‌ను నిలిపివేశామని, దర్బార్ సాహిబ్ గురుద్వారాను సందర్శించేందుకు యాత్రికులను అనుమతించరని అన్నారు. పాకిస్తాన్‌లోని గురుద్వారాలో ప్రార్థనలు చేసేందుకు బుధవారం ఉదయం పలువురు యాత్రికులు కర్తార్‌పూర్ కారిడార్ చేరుకున్నారు. యాత్రికులందరినీ తిరిగి రావాల్సిందిగా ఆదేశించినట్లు– వెల్లడించారు. గురునానక్ దేవ్ 550వ జయంతి సందర్భంగా 2019, నవంబర్ 9న కర్తార్‌పూర్ కారిడార్‌ను ప్రారంభించారు. గురునానక్ అంతిమ విశ్రాంతి స్థలమైన గురుద్వారాకు అన్ని మతాలకు చెందిన భారతీయ యాత్రికులు ఏడాది పొడవునా వీసా లేకుండా ప్రయాణించేందుకు అనుమతి ఉంది. భారత్ మరియు పాకిస్తాన్‌ల మధ్య కుదిరిన ఒప్పందం ప్రకారం.. రోజుకు 5,000 మంది యాత్రికులు గురుద్వారాను సందర్శించవచ్చు.

## నకిలీ కరెన్సీ ముఠా అరెస్ట్

కరీంనగర్, మే7 (జనంసాక్షి) : నకిలీ కరెన్సీతో ప్రజలను దోచుకుంటు–న్న ముఠాను తాజాగా పోలీసులు అరెస్ట్ చేశారు. ఐదుగురు ముఠా సభ్యులను వెల్గటూర్ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. నల్ల రంగు పేపర్‌ని రసాయనంలో పెట్టి అచ్చు ఒరిజినల్ నోట్లగా మార్చేసి ప్రజలకు అంటగడుతున్నారు. నిందితులు ఊర్లలోకి వెళ్లి.. అమాయకుల దగ్గరి నుంచి అసలు నోట్లు– తీసుకుని నకిలీ నోట్లు ఇస్తున్నట్టు పోలీసులు గుర్తించారు. ఈ క్రమంలోనే అసలు నోట్లు– రూ.7 లక్షల విలువ చేసే నోట్లు తీసుకుని.. నకిలీ 32 లక్షల రూపాయల నోట్లు– ఇస్తూ మోసం చేస్తున్న సమయంలో పోలీసులు పట్టుకున్నారు. కోటిలింగాల వద్ద నోట్లు మార్చుకోనుచుండగా పోలీసులు వీరిని అరెస్ట్ చేశారు. వీరి దగ్గరి నుంచి ఒక కారు, బైక్, ఐదు మొబైల్ ఫోన్లు, రూ.2,04000 రూపాయలు స్వాధీనం చేసుకున్నారు. 6 నలుపు రంగు నోట్లు–, ఐదు వందల నోటు–ను ముద్రించే బొమ్మ కరెన్సీని కూడా సీజ్ చేశారు. ఐదుగురిని అరెస్ట్ చేసి కోర్ట్ కు పంపించారు.

## శ్రీలక్ష్మికి సుప్రీంకోర్టులో చుక్కెదురు

- మరోమారు విచారణకు ఆదేశాలు

న్యూఢిల్లీ, మే7 (జనంసాక్షి) : ఓఎంసీ కేసులో ఐఏఎస్ అధికారిణి శ్రీలక్ష్మికి సుప్రీంకోర్టులో చుక్కెదురైంది. హైకోర్టు తీర్పును సర్వోన్నత న్యాయస్థానం పూర్తిగా పక్కన పెట్టింది. 3 నెలల్లో మరోసారి విచారణ జరపాలని ఆదేశించింది. హైకోర్టు తీర్పుతో సంబంధం లేకుండా మరోసారి విచారణ చేపట్టాలని స్పష్టం చేసింది. 2022లో హైకోర్టు శ్రీలక్ష్మిని ఈ కేసు నుంచి డిశ్చార్జ్ చేసిన విషయం తెలిసిందే. ఆ డిశ్చార్జ్ పిటిషన్‌పై హైకోర్టు నిర్ణయాన్ని తాజాగా సుప్రీంకోర్టు తోసిపుచ్చింది. ఓబుళాపురం అక్రమ మైనింగ్ కేసులో నిందితులకు మంగళవారం హైదరాబాద్‌లోని సీబీఐ కోర్టు శిక్ష విధించిన విషయం తెలిసిందే. ప్రధాన నిందితులైన గాలి జనార్దనరెడ్డితో పాటు– బి.వి.శ్రీనివాసరెడ్డి, వి.డి.రాజగోపాల్, మెఫజ్ అలీఖాన్‌లకు ఒక్కొక్కరికి కోర్టు ఏడేళ్ల జైలు శిక్ష, రూ.20 వేల చొప్పున జరిమానా విధించింది. ప్రభుత్వ ఉద్యోగి అయిన రాజగోపాల్‌కు అదనంగా 4 ఏళ్ల జైలు శిక్ష, రూ.2 వేల జరిమానా విధించారు. నిందితులు జరిమానా చెల్లించని పక్షంలో అదనంగా ఆరు నెలల సాధారణ జైలు శిక్ష అనుభవించాలని పేర్కొన్నారు. ఓబుళాపురం మైనింగ్ కార్పొరేషన్‌కు రూ.2 లక్షల జరిమానా విధించారు. వేర్వేరు సెక్షన్ల కింద వేర్వేరుగా ఏడేళ్లు శిక్షలు పడినప్పటికీ ఏకకాలంలో అనుభవించాలని న్యాయమూర్తి తీర్పులో పేర్కొన్నారు. ఇప్పటికే జైలులో అనుభవించిన శిక్షను మినహాయింపునిచ్చారు.

## ఉగ్రస్థావరాలను గుర్తించడంలో కీలక భూమిక

- తెరవెనక పనిచేసిన ఎన్‌టిఆర్‌వో సంస్థ
- అది ఇచ్చిన ఖచ్చిత సమాచారంతోనే దాడులు

న్యూఢిల్లీ, మే7 (జనంసాక్షి) : పహల్గామ్‌కు భారత సైన్యం ప్రతీకారం తీర్చుకున్న వేళ లక్ష్యాన్ని ఖచ్చితంగా గుర్తించడంలో కీలక పాత్ర ఎవరన్నది చర్చ సాగుతోంది. ఆపరేషన్ సిందూర్ విజయం వెనుక ఉన్న ఏజెన్సీ ఏంటి? అనే విషయాలపై చర్చ సాగుతోంది. పాకిస్తాన్, పాక్ ఆక్రమిత కాశ్మీర్ లోని తొమ్మిది ఉగ్రవాద స్థావరాలను ఇండియన్ ఆర్మీ నేలమట్టం చేసింది. దాడిలో సుమారు 30 మంది ఉగ్రవాదులను మట్టు బెట్టింది. బుధవారం తెల్లవారుజామున భారత సాయుధ దళాలు బహవల్‌పూర్‌లోని జైష్–ఎ–మొహమ్మద్ బలమైన స్థావరం, మురిడ్కేలోని లష్కరే–ఎ–తోయిబా స్థావరంతో సహా తొమ్మిది ఉగ్రవాద లక్ష్యాలపై క్షిపణి దాడులు నిర్వహించాయి. పాకిస్తాన్‌లోని ఉగ్రవాదులు దాక్కున్న ప్రదేశాలను భారత దేశం ఎలా ట్రాక్ చేసిందన్న ప్రశ్న ఉదయి స్తోంది. పాకిస్తాన్, పాకిస్తాన్ ఆక్రమిత కాశ్మీర్ లో దాక్కున్న ఉగ్రవాదులను జాతీయ సాంకేతిక పరిశోధన సంస్థ ఎన్‌టిఆర్‌ఓ గుర్తిం చింది. వారి స్థానాల గురించి నిఘా సమా చారాన్ని అందించింది. భారత దాడుల్లో అనేక మంది అగ్ర ఉగ్రవాద కమాండర్లు మరణించి ఉండవచ్చని భారత సైన్యం అంచనా వేస్తోంది. ఎన్‌టిఆర్‌వో అనేది 2004లో స్థాపించబడిన భారతదేశ సాంకేతిక నిఘా సంస్థ. ఇది జాతీయ భద్రతా సలహాదారు, ప్రధాన మంత్రి కార్యాలయం కింద పని చేస్తుంది. అధునాతన సాంకేతిక నిఘాను సేకరించడం, భారతదేశ జాతీయ భద్రతను కాపాడటంలో ఇది ముఖ్యమైన పాత్ర పోషి స్తోంది. ముఖ్యంగా ఉగ్రవాదం, సైబర్ బెదిరిం పులు, సరిహద్దు ముప్పులను పరిష్కరించడంలో కీలక పాత్ర పోషిస్తుంది.


## నెలాఖరులోగా పార్టీ సంస్థాగత నిర్మాణం పూర్తి

- కార్యకర్తలను కాపాడుకుంటాం
- పార్టీ మారని వారికే అవకాశం
- ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి



పరకాల, మే 7 (జనం సాక్షి): కాంగ్రెస్ పార్టీ నిర్మాణంతోపాటు కార్యకర్తలను కాపాడుకుంటాం అని,త్వరలోనే గ్రామ మండల బ్లాక్ అధ్యక్షులను పూర్తిస్థాయిలో నియమిస్తామని పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి అన్నారు.రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేసేందుకు అధిష్టానం చర్యలు చేపట్టింది అని పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి అన్నారు. బుధవారం పరకాల పట్టణ కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పరకాల నియోజకవర్గ సంస్థాగత నిర్మాణ సన్నాహక సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా టీపీసీసీ అబ్జర్వర్లు మస్కుద్ అహ్మద్ అమీర్ అలీ ఖాన్,టిపిసిసి ఉపాధ్యక్షులు దొమ్మాటి సాంబయ్య , వరంగల్ రూరల్ జిల్లా అధ్యక్షులు ఎర్రబెల్లి స్వర్ణ,ఏఐసిసి ఎస్సీ కోఆర్డినేటర్ డాక్టర్ పులి అనిల్ కుమార్, టిపిసిసి ప్రధాన కార్యదర్శి కూచన రవళి, పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూరాష్ట్రంలో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలును ప్రజల్లోకి బలంగా తీసుకవెళ్ళాలని భావిస్తోంది అని అన్నారు.100% ఏకగ్రీవానికి మొదటి ప్రాధాన్యత ఇస్తామని అన్నారు.సంస్థాగత నిర్మాణం బలంగా ఉంటే పార్టీకి డోకా ఉండదని భావిస్తున్న పార్టీ పెద్దలు ఆ దిశగా అడుగులు వేస్తున్నామన్నారు.మే 20వ తేదీ నాటికి డీసీసీ అధ్యక్షులను మే నెలాఖరు వరకు గ్రామ, మండల, బ్లాక్ కాంగ్రెస్ కమిటీల నియామకాలు పూర్తి చేసేందుకు జిల్లాకు ఇద్దరు పీసీసీ పరిశీలకులుగా వచ్చారని అన్నారు.రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ వ్యవహారాల ఇన్‌చార్జీగా మీనాక్షి నటరాజన్ నియమితులైన నాటి నుంచి రాష్ట్రంలో ప్రభుత్వ పని తీరు, పార్టీ పరిస్థితిపై అధ్యయనం చేశారు. ఒక నివేదికను పార్టీ అధిష్టానానికి అందించిన నటరాజన్ పార్టీ బలోపేతంపై దృష్టి సారించారు. ఇప్పటికే రాష్ట్ర పార్టీ వ్యవహారాల ఇన్‌చార్జీ మీనాక్షి నటరాజన్ పార్లమెంట్ నియోజకవర్గ స్థాయి సమావేశాలు పార్టీ ముఖ్యులతో సమావేశాలు నిర్వహించారన్నారు. మే నెలా ఖరులోగా గ్రామ, మండల, బ్లాక్ కాంగ్రెస్ కమిటీల నియామకాలు పూర్తి చేయాలని అన్నారు.గ్రామ, మండల అధ్యక్ష పదవులకు ఐదుగురి పేర్లను,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్ష పదవులకు ముగ్గురి పేర్లను టీపీసీసీకి పంపించాలని ,పదవుల భర్తీలో సామాజిక సమతౌల్యాన్ని పాటించాలని అన్నారు.ఏ ఒక్క పదవికి కూడా ఒకే సామాజిక వర్గానికి చెందిన వారి నుండి రెండు పేర్లు పంపొద్దని ఓసి బిసి ఎస్సి ఎస్టి మైనారిటీ నుంచి ఒక్కొక్కరి పేరు పంపాలని అన్నారు.2017 నుంచి పార్టీ మారని వారికే అవకాశం కల్పించాలని అధిష్టానం సూచించారని, గ్రామ, మండల, బ్లాక్, జిల్లా కాంగ్రెస్ కమిటీల నియామకాలు పూర్తయిన తర్వాత ప్రభుత్వ పథకాలు, అభివృద్ధి పనులు, ఇతరత్రా అంశాల గురించి విస్తృతంగా ప్రచారం చేయనున్నట్లు తెలిపారు.

## కెనాల్‌లో మునిగి వృద్ధురాలు సహా ఇద్దరు పిల్లల మృతి



అనంతపురం, మే 7 (జనంసాక్షి) : కల్లూరు గ్రామం విషాదం చోటు–చేసుకుంది. కెనాల్‌లో ఈతకు దిగి ముగ్గురు మృతి చెందారు. మృతుల్లో ఇద్దరు చిన్నారులు కాగా ఒకరు వృద్ధురాలు.. ఈ ఘటనపై పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. కల్లూరు గ్రామానికి చెందిన శ్రీనివాసులు, ప్రశాంతి దంపతులకు లిడియా(12), జాషువా(9) ఇద్దరు పిల్లలు ఉన్నారు. వీరు తాడిపత్రిలో నివాసం ఉంటున్నారు. పాఠశాలకు సెలవులు రావడంతో కల్లూరులో నివాసం ఉంటున్న నాయనమ్మ నాగలక్ష్మమ్మ వద్దకు వచ్చారు. ఈ క్రమంలో నాగలక్ష్మమ్మతో కలిసి పిల్లలిద్దరు బుధవారం బట్టలు ఉతకడానికి కెనాల్ వద్దకు వెళ్లారు. అక్కడ పిల్లలు కెనాల్‌లో ఈతకు దిగారు. కెనాల్‌లో లోతు ఎక్కువగా ఉండటంతో పిల్లలు మునిగి పోతుండగా వారిని కాపాడటానికి నాగలక్ష్మమ్మ దిగింది. దీంతో ముగ్గురు మునిగి మృతి చెందారు. కెనాల్‌లో మతదేహాలను చూసిన స్థానికులు బయటకు తీసి పోలీసులకు సమాచారం అందించారు. వెంటనే ఎస్ఐ రామాంజనేయరెడ్డి సంఘటన స్థలాన్ని పరిశీలించి పంచనామా నిమిత్తం మృత దేహాలను తాడిపత్రి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ముగ్గురు మృతితో గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి.



### అగ్ని ప్రమాదంలో మొక్కజొన్న పంట దగ్ధం

చిట్యాల మే 7 (జనంసాక్షి) : అగ్ని ప్రమాదంలో మొక్కజొన్న పంట దగ్ధమైన సంఘటన మండలంలోని కైలాపూర్ శివారు శాంతినగర్ గ్రామంలో చోటు చేసుకుంది. గ్రామానికి చెందిన కత్తుల ఓదెలు తనకున్న రెండు ఎకరాలలో మొక్కజొన్న పంట వేశారు. ఈ క్రమంలో మధ్యాహ్నం వీచిన గాలులలో పంట చేనులో అగ్ని ప్రమాదం సంభవించి మొక్కజొన్న పూర్తిగా దగ్ధమైంది. తీవ్రంగా నష్టపోయిన తమను ప్రభుత్వం ఆదుకోవాలని బాధిత రైతు కత్తుల ఓదెలు కోరారు.

## వంశీ రిమాండ్ మరోమారు పొడగింపు

- 21 వరకు పొడిగిస్తూ ఉత్తర్వులు



విజయవాడ, మే 7 (జనంసాక్షి) : మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీని కష్టాలు వెంటాడుతూనే ఉన్నాయి. వంశీ రిమాండ్‌ను మరోసారి పొడిగిస్తూ న్యాయస్థానం ఉత్తర్వులు ఇచ్చింది. పలు కేసుల్లో రిమాండ్ ఖైదీగా ఉన్న వంశీ.. ప్రస్తుతం విజయవాడ జిల్లా జైలులో ఉన్నారు. గన్నవరం టీడీపీ కార్యాలయంపై దాడి కేసులో వంశీ రిమాండ్ నేటితో ముగిసింది. దీంతో ఈరోజు ఆయనను పోలీసులు జిల్లా జైలు నుంచి తీసుకుని సీఐడీ కోర్టులో హాజరుపరిచారు. వంశీకి ఈనెల 21 వరకు రిమాండ్ పొడిగించింది కోర్టు. ఆ వెంటనే ఆయనను తిరిగి జిల్లా జైలుకు తరలించారు. మంగళవారం సత్యవర్ధన్ కిడ్నాప్ కేసులో వంశీకి ఎదురుదెబ్బే తగిలింది. ఈ కేసులో రిమాండ్ ముగియడంతో వంశీని విజయవాడ కోర్టులో హాజరుపర్చగా.. ఈనెల 13 వరకు రిమాండ్‌ను పొడిగించింది న్యాయస్థానం. ఈ కేసులో వంశీతో పాటు– వెలినేని శివరామకృష్ణ ప్రసాద్, గంటా వీర్రాజు, నిమ్మ చలపతి, వేల్పూరు వంశీబాబు అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించిన విషయం తెలిసిందే. నిన్న వీరందరి రిమాండ్ ముగియడంతో కోర్టులో హాజరుపర్చగా.. రిమాండ్‌ను పొడిగిస్తూ కోర్టు ఉత్తర్వులు జారీ చేసింది. ఈ కేసులో పరారీలో ఉన్న పలువురిని పట్టుకునేందుకు పోలీసులు యత్నిస్తున్నారు. కాగా.. వంశీని కుటు–ంబసభ్యులతో గంట పాటు మాట్లాడేందుకు కోర్టు అనుమతి ఇచ్చింది.

Printed, Published and Owned by M.M.RAHMAN Printed at M/s. Manair Enterprises, Plot No. 16E/4, IDA, Kattedan, Ranga Reddy Dist, Telangana - 500077, Published at #119&120, 1st Floor, Down Town Mall, Lakdikapul, Hyderabad, Telangana-500004. Editor : M.M.RAHMAN RNINo. APTEL/2013/50370